29-5Pg1exHMNWJQE.qxd:29-5Pg1exHMNWJQE.qxd 1/1/02 7:00 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
29-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 119 పేజీలు: 12 వెల: 6.50

ప్రైవేటు రాకెట్ 'అగ్నిబాణ్'
ప్రయోగం మళ్లీ వాయిదా
5లో

రిజర్వేషన్లపై 50%
పరిమితులు ఎత్తేస్తాం: రాహుల్

## జూన్ 6 దాకా పిన్నెల్లిపై చర్యలు చేపట్టొద్దు



### ముందస్తు బెయిలుపై హైకోర్టు తీర్పువెల్లడి

### కౌంటింగ్ కేంద్రానికి ఆయన వెళ్లొచ్చు

**విజయవాడ, మే28,ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్ల ఎమ్మెల్యే వైకాంగ్రెస్‌పార్టీ అభ్యర్ది పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి దాఖలు చేసిన హత్యాయత్నం కేసుతో సహా మరో కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌లపై ఏపీ హైకోర్టు మంగళవారం తీర్పు వెల్లడించింది. జూన్ 6వ తేది వరకు పిన్నెల్లిపై ఎలాంటి చర్యలు చేపట్టొద్దని ఉన్నత న్యాయస్దానం ఆదేశించింది. అంతేకాకుండా ఆయన కౌంటింగ్‌కు వెళ్ళేందుకు అనుమతించింది .ఈవీఎం ధ్వంసం కేసులో జూన్ 6వరకు పిన్నెల్లిని అరెస్ట్ చేయొద్దంటూ ఇప్పటికే హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మాచర్ల హింసలో పోలీసులు నమోదు చేసిన ఇతర కేసుల్లో ఆ తేది వరకు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది తదుపరి విచారణను జూన్ 6వరకు వాయిదా వేసింది. ఈ కేసులో నిన్న తీర్పురిజర్వు చేసింది. మంగళవారం తీర్పును వెలువరించింది. ఈ కేసుపై నిన్న హైకోర్టులో కీలకంగానే వాదనలు >>2

# పల్నాడు కౌంటింగ్ కీలకం!

### ఏర్పాట్లు పరిశీలించిన సిఇఒ మీనా, డిజిపి హరీష్ గుప్తా

### ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తిస్థాయి బందోబస్తు

### మూడంచెల భద్రత, భారీగా సిసి కెమెరాలు

### శాంతి భద్రతలను సమీక్షించిన సిఇఒ, డిజిపి


మంగళవారం నరసరావుపేటలో కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న సిఇఓ మీనా, డిపిజి గుప్తా తదితరులు

**నరసరావుపేట, మే 28 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాకు సంబంధించి జరగనున్న ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లును రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా, డిజిపి హరిష్ కుమార్ గుప్తా మంగళవారం పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి వారు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తొలుత స్దానిక కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వారు మాట్లాడుతూ పల్నాడు వంటి సమస్యాత్మక జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి స్దాయిలో బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈసీ ఐ నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపునకు చేసిన ఏర్పాట్ల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేసారు. లెకి 0ంపు అధికారులు, సిబ్బందికి నాణ్యమైన శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లత్కర్ వివరించారు. అదే విధంగా భద్రతా ఏర్పాట్లును ఎస్‌పి మల్లిక గార్గ్ సమావేశంలో వివరించారు. ఎంపీ స్దానంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జూన్4న చేపట్టనున్న కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు వారు పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో అంతర్గత మూవ్‌మెంట్‌ను నియంత్రించాలని, సిసి కెమెరాలకు సంబంధించి కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా సూచించారు. డిజిపి హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ జూన్ 3,4,5 తేదిలలో మద్యం అమ్మకాలు నిషేదించటం జరిగిందన్నారు. రాష్ట్రానికి 20 కంపెనీల కేంద్ర బలగాలు కేటాయించారని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి 18 టేబుల్స్ ఏర్పాటు చేసామన్నారు. >>2



## కన్యాకుమారిలో ప్రధాని ధ్యానం

### 3రోజులు పూర్తిగా ఆధ్యాత్మికం

**న్యూఢిల్లీ, మే 28 :** లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసిన వెంటనే ప్రధాని మోడీ తమిళనాడులోని కన్యాకుమారి వెళ్లనున్నారు. జూన్ 1న జరగనున్న ఏడవ, తుది విడత ఎన్నికల ప్రచారానికి మే 30వ తేదీ సాయంత్రంతో గడువు ముగుస్తుంది. ప్రచా రం ముగించుకుని 30న ప్రధాని కన్యా కుమారి చేరుకుంటారు. జూన్ 1 వరకు 3 రోజుల పాటు ఆయన కన్యాకుమారిలోనే ఉంటారు. ఈ పర్యటనలో భాగంగా సము ద్రం ఒడ్డున ఉన్న వివేకానంద రాక్ మోమోరియల్ వద్ద ప్రధాని ధ్యానం చేయనున్నారు. ఇదే స్థలంలో స్వామి వివేకానంద ఒకప్పుడు మూడు రోజులపాటు ధ్యానంచేశారు. ఈ పర్యటనలో ప్రధాని కేవలం అధ్యాత్మిక కార్యక్ర మాలకే సమయం కేటాయించనున్నారు. ఎలాటి రాజకీయ కార్యక్రమాల్లో ఆయన పాల్గొనరు. 2019 లోనూ ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత కేదార్‌నాథ్‌కు ధ్యానం చేసేందుకు వెళ్లారు.

# అవి ఆస్పత్రులేనా?

### ఆపరేషన్ల పేరిట నయవంచన!

### పెరిగిన బలవంతపు సిజేరియన్లు

### కార్పొరేట్ మెటర్నిటీ ఆస్పత్రులపై వైద్య ఆరోగ్యశాఖ అసహనం

### 112 ఆస్పత్రులకు నోటీసులు

### పలు హాస్పిటల్స్‌లో తనిఖీలు


**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** నిండు గర్భిణీ స్త్రీలకు సుఖఃప్రసవానికి అవకాశం ఉన్నా బెదిరించి సీజెరియన్ ఆపరేషన్లు చేస్తున్న ప్రైవేటు, కార్పోరేట్, ప్రసూతి ఆస్పత్రులపై ఏపీ వైద్య ఆరోగ్యశాఖ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. అవసరం లేకున్నా ఎందుకు సీజెరియన్లు నిర్వహించారంటూ 104 కార్పోరేట్ ఆస్పత్రులకు, 8 మెటర్నిటీ హాస్పిటళ్ళకు నోటీసులు జారీ చేసింది. ఆయా ఆస్పత్రులకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్వయంగా నోటీసులు ఇవ్వడమే కాకుండా ఆకస్మిక తనిఖీలను మంగళవారం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా కీలకంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడనగరం, గుంటూరు, కృష్ణా జిల్లా, ఏలూరు, కర్నూలు, కడప జిల్లాల్లోను రాజమండ్రి, భీమివరం తదితర ప్రాంతాల్లోని ఆస్పత్రులలో వైద్యఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేసారు. అవసరం లేకున్నా ఈ ఆస్పత్రుల్లో శస్త్ర చికిత్సల ద్వారా ప్రసవాలు చేసినట్లు గుర్తించారు, నెలలు నిండిన గర్భిణులకు ఆస్పత్రుల్లో శస్త్ర చికిత్స లేకుండా కాన్పు సునాయాసంగా జరగడానికి అనేక విధానాలు అందుబాటులో ఉన్నాయి. కీలకంగా ప్రభుత్వాస్పత్రుల్లో అయితే పలు ఆధునీక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. అయితే ఎక్కువ మంది గర్భిణీలను కార్పోరేట్ ఆస్పత్రులకు, ప్రత్యేకంగా ఉండే ప్రైవేటు ఆస్పత్రులకు తీసుకుని వెళ్తుంటారు. నిజానికి బిడ్డకు జన్మను ఇవ్వడం అంటే తల్లికి పునర్జన్మతో సమానం, అందుకే నోప్పులు సమయంలో వారు చాలా ఇబ్బంది పడుతుంటారు. కాన్పు విషయంలో వారికి అనేక ఇబ్బందులుంటాయి. ఈ పరిస్ది తులను ఆసరాగా తీసుకుని కార్పోరేట్ ఆస్పత్రులు భారీగా ఫీజులు కోసం శస్త్రచికిత్స (సిజెరియన్) చేస్తున్నారు. గ్రిప్ పెట్టడం, అవసరమైతే పోర్సిప్ చేయడం ద్వారా నార్మల్ డెలివరి చేసే అవకాశం ఉన్నా డాక్టర్లు వారిని శస్త్రచికిత్సకు మొగ్గు చూపాలని భయపెడుతుంటారు. డాక్టర్లు ఇలా ఉండే కొందరు బిడ్డ పుట్టిన నక్షత్రం, గ్రహాలు తదితరంశాల ఆధారంగా సాధారణ కాన్పుకు అవకాశం ఉన్నా సిజెరియన్ చేయమని తమకు తాము వైద్యులను కోరుతుంటారు. ఈ సందర్భంలో ఆస్పత్రి స్దాయిని బట్టి సిజెరియన్‌కు రూ. 1,50లక్షల నుంచి రూ. 2.50 లక్షల వరకు వసూలు చేస్తున్న పరిస్దితులు న్నాయి. ఈ విషయాలన్నింటిపైన దృష్టిపెట్టిన వైద్యఆరోగ్యశాఖ ఎందుకు అవపరం లేకున్నా శస్త్ర చికిత్సల ద్వారా కాన్పులు చేస్తున్నారో తెలపాలంటూ నోటీసులు జారీ చేసింది. దీంతో పలు ఆస్పత్రుల యాజమాన్యాలు ఆందోళనకు గురవుతున్నాయి.



# ఇసి విధానాలు అనుమానాస్పదం

### కొన్ని ఇవిఎంల ధ్వంసంపై నోరుమెదపని ఇసి

### సిఇఒ సైతం బాధ్యతారహితంగా జవాబులు: సజ్జల ఆరోపణ



**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్ల నియోజకవర్గంలో ఈవీఎంల వివాదానికి సంబంధించి ఇసి అనుసరిస్తున్న విధానాలు పలు అనుమానాలు కలిగిస్తున్నాయని ఏపీ ప్రభుత్వ సలహాదారులు, వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి సంచలన ఆరోపణలు చేసారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో ఈవీఎంల ధ్వంసం వీడియోపై ఎందుకు ఇసి బదులు చెప్పడం లేదన్నారు, వెబ్ కాస్టింగ్ ద్వారా ఇక్కడి ఘటనలను పరిశీలిం చాలంటూనే ఆ వివరాల విషయంలో ఇసి మాట్లాడుతున్న తీరు సందేహాస్పదంగా ఉంద న్నారు. వీడియో తాము విచారణ చేస్తుండగా బయటకు వెళ్ళి ఉండవచ్చునని ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ వ్యాఖ్యానించారన్నారు. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం కాదా? అని ప్రశ్నించారు. ఇక్కడ ఈవీఎంను బయట పెట్టిన ఇసి తొమ్మిది చోట్ల ఈవీఎంలు ధ్వంసం చేసారని తెలిపారు, మరి అవి ఎందుకు బయట పెట్టలేదన్నారు. ఇసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సూచనలతో నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తోందన్నారు. ఆ క్రమంలోనే అన్యాయం జరిగి ఉండవచ్చు కాబట్టి రీపోలింగ్ అడిగా మన్నారు. టీడీపీ ఎందుకు రీపోలింగ్ అడగలే దన్నారు. మా కార్యకర్తలపై జరిగిన దాడులపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల కమీషన్ బాబు వైరస్‌తో ఇన్ఫెక్ట్ అయింది. బాధితులకు పార్టీ తరపున అండగా నిలుస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత కచ్చితంగా ఆదుకుంటామన్నారు. వ్యవస్దలను మేనేజ్ చేసేందుకే కేంద్రంలో ఉన్నపార్టీతో చంద్రబాబు >>2

### విజయనగరం జిల్లాలో విషాదం

## గోస్తని నదిలో స్నానానికి వెళ్లి ముగ్గురు యువకులు మృతి

**విజయనగరం, మే 28, ప్రభాతవార్త ప్రతినిధి :** విజయనగరం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. జిల్లాలోని జామి మండలం జాగరం సమీపంలోని గోస్తనీనది వాటర్ ఫాల్ ్స లో స్నానానికి దిగిన ముగ్గురు యువకులు నీటిలో మునిగి మృతి చెందారు. ఈ సంఘటన మంగళవారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం కంటోన్మెంట్ ప్రాంతానికి చెందిన ముస్లింయువకులు మొత్తం ఆరుగురు మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు వాటర్ ఫాల్స్‌లో స్నానానికి దిగారు. నది ప్రవాహం ఎక్కువగా ఉండడంతో వారిలో మహ్మద్ రజాక్ (14), మహ్మద్ షాహిద్‌ఖాన్(17), మహ్మద్ ఆశ్రీఫ (17)తొలుత గల్లంతయారు. పోలీసులు హుటాహుటిన ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను రప్పించి వారితో గాలించడంతో చివరకు ముగ్గురు మృతదేహాలు లభ్యమయ్యాయి. ఒకే సంఘటనలో ముగ్గురు యువకులు మృతి >>2

# విజయవాడలో కలుషిత నీటి కల్లోలం!

### ముగ్గురు మృతి, పలువురికి తీవ్ర అస్వస్థత

### ఆస్పత్రుల్లో 30 మందికి చికిత్స

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మొగల్రాజపురంలో కలుషిత నీటిని తాగి పలువురు అస్వస్దతకు గురయ్యారు. దాదాపు 30మంది ఆస్పత్రి పాలయ్యారు. వాంతులు, విరోచనాలు, తీవ్ర జ్వరాలతో వారు ఇబ్బంది పడుతున్నారు. ముగ్గురు మృత్యువాత పడ్డారు. మెగల్రాజపురంలోని సీఆర్‌నగర్, పటమట వారి వీధి, శివగిరి, సున్నపు బట్టీలు, సమాధుల దగ్గర నివాశితుల్లో ఈ సమస్య అధికంగా ఉంది. కొద్ది రోజులుగా ఈ ప్రాంతానికి వస్తున్న మంచినీరు రంగుమారి ఉంటుంది. ఈ విషయాన్ని గమనించి నగర పాలక సంస్ద ప్రజారోగ్యశాఖాధికారులు ఫిర్యాదు చేసారు. అయితే వారు స్పందించకపోవడం నీటి సరఫరా యధావిధిగా కొనసాగింది. ఈ క్రమంలో సీఆర్‌నగర్‌కు చెందిన ఇందిర అనే మహిళ ఉన్నల్లుండి వాంతులు, విరోచనాల సమస్య గురైంది. ఆమె ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఆమె మరణంతో జనం ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. ప్రతి వీధిలో ఈ సమస్య మంచినీటి కుళాయిపై ఆధారపడిన వారి ఇళ్ళలో చోటు చేసుకుంది. దాదాపు 30మంది ఆస్పత్రి పాలయ్యారు. ఈ తెల్లవారు జామున దుర్గారావు అనే వ్యక్తి మరణించాడు. ఇందిర అనే పేరుతో ఉన్న మరో మహిళా తీవ్ర జ్వరానికి గురై మరణించింది. ఈ క్రమంలో వామపక్షాలకు చెందిన నాయకులు నగర ప్రజారోగ్యశాఖ కార్యాలయం ఎదుట ఆందోళనకు ఉపక్రమించారు. దాంతో ఆ శాఖ సిబ్బంది మొగల్రాజపురం చేరుకుని నీటి శాంపిల్స్ తీసింది. నగర పాలక సంస్ద చీఫ్ మెడికల్ ఆఫీసర్ రత్నావళి ఆధ్వర్యంలో ఏడవ డివిజన్‌లోని ఆయుర్వేద డిస్పెనరీ కేంద్రంగా చికిత్సలు ప్రారంభించారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ వైద్యుల బృందం ప్రత్యేక మొబైల్ వాహనంలో అక్కడి వచ్చి వైద్యసేవలు అందిస్తున్నారు. మొగల్రాజపురంలో మంచినీటి శాంపిల్స్ తీయించామని జిల్లా వైద్య శాఖాధికారి సుహాసిని తెలిపారు. కలుషిత నీరు తాగి ముగ్గురు మరణించినట్లు చెప్పడం నిజం కాదన్నారు. ఇదే ప్రాంతానికి చెందిన ఇందిర అనే ఆవిడ వేరే అనారోగ్యకారణాలతో 10రోజుల కితం మరణించారని వివరించారు. దుర్గారావుకు ఇతర ఆరోగ్యసమస్యలున్నాయని, వాటితో దీర్ఘకాలి కంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మరొకరు మరణించినట్లు నివాశితులు చెబుతు న్నారని ఆమె వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

### సిఎం జగన్‌పై దాడి కేసు

## నిందితునికి బెయిలు

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్‌పై 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర సందర్భంలో రాయితో దాడి చేసిన ఘటనలో కీలక నిందితుడు వేముల సతీష్ అలియాస్ సత్తికి విజయవాడ 8వ అదనపు జిల్లా న్యాయస్దానంలో షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. నిందితుడు ప్రతి శని, ఆదివారాల్లో నిందితునిపై కేసు నమోదు చేసిన పోలీసు స్టేషన్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. సీఎంపై రాయిదాడి కేసులో నిందితుడు వేముల సతీష్‌దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విజయవాడ 8వ అదనపు జిల్లా న్యాయస్దానంలో నిన్న విచారణ జరిగింది. సతీష్ తరపున న్యాయవాది కోర్టులో వాదనలు విన్పించారు. సతీష్‌ను పోలీసులు అక్రమంగా కేసులో ఇరికించారని కోర్టు దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ కేసులో కోర్టు తీర్పును రిజర్వు చేసినట్లు ప్రకటించింది. నిందితుడు సతీష్ మరి కొందరి ప్రోత్సాహంతో గతనెలలో సీఎం జగన్‌పై రాయి విసిరాడని, ఈ దెబ్బకు ఆయనకు కంటికిపైన నుదిటికి నెత్తుటిగాయం తగిలిందని పోలీసులు న్యాయస్దానానికి తమ న్యాయవాది ద్వారా వివరించారు, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కూడా ఈ దాడిలో గాయపడ్డారని వివరించారు. ఈ కేసు విషయంలో అన్ని సాక్ష్యాధారాలతో నిందితునిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఇరు పక్షాల వాదనలను విన్న అనంతరం తీర్పు రిజర్వుచేసి, నేడు బెయిల్ మంజూరు చేసింది. నింది తునిపై హత్యాయత్నం కేసు నమోదైంది పరి ధిలోనే కోర్టు నిందితునికి పడే శిక్ష, తదితరంశాలను పరిగణనలోకి తీసుకుని బెయిల్ మంజూరు చేసింది.

# అందరి చూపు.. కుప్పం వైపు!



### భారీ మెజార్టీ తథ్యమని తెలుగుదేశం శ్రేణుల అంచనా

### ఓటమి ఖాయమని వైఎస్సార్సీ విస్తృతంగా ప్రచారం

### ఎక్కడ చూసినా ఇదే చర్చ



**చిత్తూరు, మే28 ప్రభాతవార్త:** జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం ప్రస్తుతం అందరి దృష్టి ఆకర్షిస్తోంది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో మొదటి రెండు రౌండ్ల ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు వెనుకంజలో వుండటం, 2024 ఎన్నికల్లో ఏకంగా ఇక్కడి నుండి పోటీ చేస్తున్న తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడును ఓడించి తీరుతామని కళాశాల రాజకీయం నుండి ఆయనకు ప్రత్యర్థిగా వుంటున్న జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొనడంతో ఇప్పుడు రాష్ట్ర రాజకీయ నాయకుల మొత్తం చూపు కుప్పం నియోజకవర్గంలో జరిగే ఓట్ల లెక్కింపుపై పడింది. 2024ఎన్నికల్లో కుప్పం నుండిపోటీ చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విజయం సాధించడంతో పాటు రాష్ట్రంలో తెలుగుదేశం మెజార్టీ స్థానాలు కైవసం చేసుకొని ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని జూన్ 9వ తేదీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రమాణ స్వీకారం చేపట్టనున్నారని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు నిక్కచ్చిగా పేర్కొంటున్నారు. మరోవైపు కుప్పంలో చంద్రబాబు నాయుడు పనైపోయిందని ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడించామని, ప్రస్తుతం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం చంద్రబాబునాయుడును ఓడించి తీరుతామని వైకాపానేతలు స్పష్టం చేస్తున్నారు. 1989 ఎన్నికల నుండి కుప్పంలో పాగా వేసిన తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును అక్కడ ఓడించడానికి గతంలో కాంగ్రెస్‌పార్టీ పలుమార్లు ప్రయత్నించి విఫలం అయ్యింది. 1989నుండి ఇప్పటి వరకు ఏడు సార్లు ఎన్నికలు జరిగితే ఏడు సార్లు ఇక్కడి నుండి నారా చంద్రబాబునాయుడు భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వచ్చారు. 2019 ఎన్నికల్లో కుప్పం నుండి పోటీ చేసిన నారా చంద్రబాబు నాయుడు ఓట్ల లెక్కింపులో మొదటి రెండు రౌండ్లు వెనుకబడటంతో కుప్పంపై పక్కాగా దృష్టి సారిస్తే చంద్రబాబునాయుడును ఓడించడం పెద్ద విషయంకాదని అప్పుడే చంద్రబాబునాయుడు కళాశాల రాజకీయాలనుండి ప్రత్యర్థిగా వున్న ప్రస్తుత జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒక అంచనాకు వచ్చారు. ప్రస్తుతం >>2

29-5pg2exHMNWJQE.qxd:29-5pg2exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1





మంగళవారం రెమాల్ తుఫాను ప్రభావం తీవ్రం కావడంతో బ్రహ్మపుత్రనదిలో నిలిచిపోయిన పడవలు

# ఎసిబి వలలో 'ఆర్టీఏ'

### తెలంగాణ ఉమ్మడి పదిజిల్లాల్లోని చెక్‌పోస్టుల్లో తనిఖీలు

### పెద్దమొత్తంలో నగదు సీజ్

### లారీ డ్రైవర్లుగా మారువేషంతో ఆపరేషన్

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త :** తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీఏ కార్యాలయాల్లో ఏసీబీ డెకాయ్ ఆపరేషన్ చేపట్టింది. మంగళవారం ఏసీబీ అధికారులు మారువేషాల్లో వెళ్లి తనిఖీలు నిర్వహించారు. లారీ డ్రైవర్లుగా వేషం మార్చుకుని చెక్‌పోస్టుల దగ్గర తనిఖీలు చేపట్టారు. వాహనదారుల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఏక కాలంలో ఉమ్మడి పది జిల్లాల పరిధిలోని చెక్ పోస్టుల్లో తనిఖీలు నిర్వహించారు. నకిలీ ఇన్సూరెన్స్‌లు, ప్రైవేట్ వ్యక్తుల వసూళ్లపై ఫిర్యాదులు అందుతున్న క్రమంలో ఏసీబీ డీఎస్పీ ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్‌లోని మలక్‌పేట, పాతబస్తీ బండ్లగూడ, టోలిచౌకి, నాగోల్, అత్తాపూర్, సిద్దిపేట, నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్టీఏ కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో పోలీసులు దరఖాస్తుదారులను నిలిపివేశారు. మహబూబ్‌నగర్‌లోని ఆర్టీఏ ఆఫీసులో తనిఖీలు నిర్వహించిన అధికారులు ఐదుగురు ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. ఖమ్మం జిల్లా అశ్వారావుపేట చెక్ పోస్టు దగ్గర ఏసీబీ అధికారులు సీక్రెట్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో లారీ డ్రైవర్ల వేషంలో వెళ్లిన ఏసీబీ అధికారులను ఆర్టీసీ చెక్‌పోస్ట్ సిబ్బంది లంచం డిమాండ్ చేశారు. ఒక్కో వాహనం నుంచి అనధికారికంగా వందల రూపాయలు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. ఆర్టీఏ కార్యాలయంలో సిబ్బంది వద్ద అక్రమంగా ఉన్న రూ.35 వేలు స్వాధీనం చేసుకున్నారు. చెక్ పోస్టులో అనధికారికంగా విధుల్లో ఉన్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ ఏపీ సరిహద్దు ప్రధాన చెక్ పోస్ట్ కావడంతో అశ్వరావుపేట చెక్ పోస్ట్ ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. వచ్చిన ప్రతీ వాహనం నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా ఏసీబీ అధికారులు గుర్తించారు. అలాగే, ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం బోరాజ్ చెక్ పోస్ట్ దగ్గర భారీ మొత్తంలో లెక్కల్లో లేని నగదును ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం బోరాజ్ చెక్ పోస్ట్ దగ్గర భారీ మొత్తంలో లెక్కల్లో లేని నగదు సీజ్ చేశారు. అలాగే, మహబూబాబాద్‌లోని ఆర్టీఏ కార్యాలయంలో ఆర్టీవో గౌసెపాషా డ్రైవర్ సుబ్బారావు వద్ద రూ.16,500 నగదు, ఫిటినెస్ పత్రాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే, ఆరుగురు ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ.4,500, నూతన లైసెన్సులు, ఫిటినెస్ యంత్రాలు గుర్తించారు. కొండాపూర్‌లోని ఉద్యోగుల వద్ద కూడా లెక్కలు చూపని నగదు లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు. అలాగే, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పలు ఆర్టీఏ కార్యాలయాలపై ఆకస్మిక దాడులు నిర్వహించిన ఏసీబీ అధికారులు ఆర్టీఏ ఏజెంట్లను, ఆధికారులను విచారించారు.

# జూన్ 6 దాకా పిన్నెల్లిపై చర్యలు చేపట్టొద్దు

>> సాగాయి. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై నమోదైనవి తీవ్ర కేసులని, అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని ఫిర్యాదుదారులు నంబూరి శేషగిరిరావు,.చెరుకూరి నాగార్జుమణి తరఫున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు ఇంప్లీడ్ పిటిషన్ వేసి హైకోర్టులో వాదనలు వినిపించారు.పిన్నెల్లి పూర్వచరిత్రను పరిగణలోకి తీసుకోవాలన్నారు.పోలింగ్ రోజున అరాచకాలకు పాల్పడ్డారని, అలాంటి వ్యక్తిని లెక్కింపు రోజు కౌంటింగ్ కేంద్రానికి వెళ్ళేలా అనుమతించడం శ్రేయస్కరం కాదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈవీఎంను ధ్వంసం చేసిన కేసుకు,ప్రస్తుత కేసులు పూర్తిగా భిన్నమైనవి వివరించారు. వెలుబెట్టు ఆయన సాక్షులను బెదిరించడం, సాక్ష్యాధారాలను తారుమారు చేయడం, నేరపు ఘటనలను పునరావృతం చేస్తారని చెప్పారు. పోలీసుల తరఫున పీపీ వై.నాగిరెడ్డి వాదనలు వినిపిస్తూ.ఓట్ల లెక్కింపు రోజున పిన్నెల్లి నేర ఘటనలను పునరావృతం చేసే అవకాశం ఉందన్నారు.ఎన్నికల రోజు ఈవీఎంను ధ్వంసం చేయడమే కాకుండా మరుసటి రోజు అనుచరులతో ర్యాలీ తీసి, ప్రతిపక్ష నేతలను బెదిరించారని గుర్తు చేశారు.పోలీసులను గాయపరిచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్నారు.,ఇప్పటి వరకు 9 కేసుల్లో పిన్నెల్లి నిందితుడిగా ఉన్నారని వివరించారు. పోలీసుల నిఘాకు అందుబాటులో ఉండకుండా కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని చెప్పారు. ఇరువైపుల న్యాయవాదుల వాదనలు ముగిసిన దశలో హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.ఈ రోజు పిన్నెల్లిపై ఈ నెల 6వ తేదీ వరకు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.

# పోస్టల్ బ్యాలట్ లెక్కింపులో సవరణలు నిబంధనలకు విరుద్ధం

### మంత్రి మెరుగు నాగార్జున, మాజీ మంత్రి పేర్నినాని ఇసిని కలిసిన వైఎస్సార్సీ నాయకులు



**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విధానంలో ఏపీ సీఈవో జారీ చేసిన మార్గదర్శకాలు ఆశ్చర్యం కలిగించే రీతిలో ఉన్నాయని మంత్రి మేరుగ నాగార్జున, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు.ఎన్నికల సంఘం అధికారులను మంగళవారం మంత్రి నాగార్జున,నాని ఇతర వైకాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు మంగళవారం కలుసుకున్నారు.పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విషయంలో సీఈవో గైడ్ లైన్స్‌పై పునరాలోచన చేయాలన్నారు.ఆ మేరకు అదనపు సీఈవోకు వినతి పత్రం అందజేసారు.అనంతరం నాగార్జున, నాని మీడియాతో మాట్లాడుతూ అన్ని రాష్ట్రాలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై గతంలో నిబంధనలు పంపారన్నారు.ఈ నిబంధనలకు విరుద్దంగా ఏపీ ఇసి విధానాలు ఉన్నాయన్నారు.బ్యాలెట్‌పై గెజిటెడ్ అధికారి అటెస్ట్ చేసిన తరువాత కచ్చితంగా స్టాంప్/ సీల్ వేయాలని గతంలో చెప్పారన్నారు.స్టాంప్ లేకపోయినా,చేతితో రాసినా ఆమోదంచాలని గతంలో ఆదేశించారని తెలిపారన్నారు. ఇప్పుడేమో కొత్తగా స్టాంప్ వేయకపోయినా, చేత్తో రాయకపోయినా సర్వే ఆమోదించబోమని అన్నారని చెప్పారు. ఏ రాష్ట్రంలోను లేని నిబంధన ఇక్కడ ఎందుకు తీసుకుని వచ్చారని ప్రశ్నించారు. ఏ రాష్ట్రంలోను లేని నిబంధన ఇక్కడ ఎందుకు తీసుకొచ్చారని పేర్ని నాని అడగారు.ఇసి నిబంధనలు వలన ఓటు రహస్యత ఉండదని చెప్పారు.ఒక వేళ కౌంటింగ్ ఎజెంట్లు అభ్యంతరం తెలిపితే ఘర్షణలకు దారి తీస్తుందని తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఎన్నికల వేళ అలజడులు సృష్టించారని చెప్పారు.పేదలపై టీడీపీ నేతలు దాడులు చేస్తే ఎన్నికల కమీషన్,టీడీపీ నేతలు చర్యలు తీసుకోలేదన్నారు.పోస్టల్ బ్యాలెటు లెక్కింపు విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్దంగా సీఈవో ఆదేశాలు ఇవ్వడం ఏంటని నిలదీసారు.వెంటనే ఆ నిబంధనలను ఉపసంహరించుకోవాలన్నారు.



మంగళవారం నరసరావుపేట కలెక్టరేట్‌లో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న సిఇఒ మీనా, డిజిపి హరిష్ కుమార్ గుప్తా

# పల్నాడు కౌంటింగ్ కీలకం!

>> కౌంటింగ్ కేంద్రం వద్ద 155 సిసి కెమెరాలు ఉన్నాయని డిజిపి హరిష్ కుమార్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా 1196 మందిపై బైండ్‌ఓవర్ కేసులు నమోదు చేసామని ఎస్పి మల్లిక్ గార్గ్ తెలిపారు. జిల్లాలో 7ఈవిఎం కేసులలో 59 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. పోలింగ్ తర్వాత 24 కేసులలో203 అరెస్ట్ చేసామని పేర్కొన్నారు. అవాంఛనీయ సంఘటనల నిరోధించేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు ఎస్పి మల్లికా గార్గ్ వివరించారు.

కార్యక్రమంలో డిఐజి గోపినాథ్, ఐజిలు సర్వశ్రేష్ఠి త్రిపాఠి, శ్రీకాంత్, జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లు పాల్గొన్నారు.

# ఇసి విధానాలు అనుమానాస్పదం

>> పొత్తు పెట్టుకున్నట్లున్నాడు,సీఎస్‌ను తప్పించాలని టార్గెట్‌తో రెండు నెలలుగా ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఉగ్రవాదిగా మాదిరిగా సీఎస్‌పై దాడి చేస్తున్నారు. ఉగ్రవాది లాలా సీఎస్‌పై దాడి చేస్తున్నారు. భయపెట్టి కాళ్ళ బేరానికి తెచ్చుకోవాలన ప్రయత్నిస్తున్నారు.పది రోజుల్లో వందల ఎకరాలు తీసుకోవడం సాధ్యమా?. కారణాలు లేకుండా సీఎస్‌ను తప్పించాలని ఫిర్యాదు చేస్తున్నారు. వారం తరువాత రాష్ట్రాని టీడీపీ పీడ విరగడ అవుతుంది.ఎన్నికల ఫలితాలు వచ్చే ముందు తాత్కాలిక ఆనందాలకు మేము వెళ్ళడం లేదన్నారు.బెట్టింగ్ కోసం,సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కోసం మేము ప్రయత్నాలు చేయడం లేదన్నారు.నార్త్‌లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు దక్షిణాదిన ఎక్కువ సీట్లు వస్తాయని బిజెపినేతలు ప్రచారం చేస్తున్నారన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలు కుడా ఇదే ఉద్దేశంతో మాట్లాడి ఉండవచ్చునన్నారు. ఉద్యోగులంతా తమ వెనకనే ఉన్నారన్నారు.టీడీపీ పోస్టల్ బ్యాలెట్‌కు లేనిపోని నిబంధనలు అడుగుతున్నారన్నారు. సీఈవో నిబంధనలకు విరుద్దంగా పోస్టల్ బ్యాలెట్ నిబంధనలు చేసారన్నారు.బిజెపితో చంద్రబాబు పొత్తు తరువాత బాబుకు అనుకూలరీతిలో ఇసి వ్యవహారిస్తోందన్నారు.

# కంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను తీసుకొచ్చేలా చర్యలు

### సిఎస్‌ను కోరుతూ చంద్రబాబు లేఖ

**అమరావతి, మే 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపికి చెందిన వందలాది మంది యువకులు కంబోడియాలో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మంగళవారం లేఖ రాశారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని,నకిలీ ఏజెన్సీలు యువతను మోసం చేశాయని,, ఈ వ్యవహారం ఎన్ఐఎ విచారణలో బయటపడిందని పేర్కొన్నారు. బాధిత యువతను రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం శోచనీయమని పేర్కొన్నారు. కాంబోడియా, లావోస్, ఇతర ప్రాంతాల నుంచి అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటూ బాధిత యువత గమ్య స్థానాలకు చేరుకుంటోందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వీలైనంత త్వరగా బాధి తులను తిరిగి రాష్ట్రానికి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని చంద్రబాబు సిఎస్‌కు రాసిన లేఖలో కోరారు.

### విదేశాల నుంచి నేడు చంద్రబాబు రాక



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే28:** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో కూ టమి అభ్యర్థుల గెలుపుకోసం అలుపు ఎరగకుండా పనిచేసిన టిడిపి అధినేత,మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పోలింగ్ తర్వాత ఇటీవల ఆమెరికా తదితర దేశాల పర్యటనకు వెళ్లారు. ఇదే సమయంలో ఆయన తన కంటికి చికిత్స కూడా చేయించుకున్నారని సమాచారం.కాగా, తన విదేశీ యాత్రను ముగిం చుకుని బుధవారం ఉదయం 8-30 గంటలకు శంషాబాద్‌లోని విమానాశ్రాయానికి చేరుకుంటు న్నారు.రెండు, మూడురోజులపాటు హైదరాబాద్‌లోని తన నివాసంలో ఉండి జూన్ 1వ తేదీలోగా మళ్లీ ఏపికి వెడుతారని సమాచారం. కూటమి గెలుస్తుందని ధీమాతో ఉన్న ఆయన ప్రభుత్వం ఏర్పాట్లపై సమీక్షించనున్నట్లు తెలుస్తోంది.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:28/05/24

| DAY - SINGAM SERIES Dr No:241 | DAY - KUIL SERIES Dr No:241 |
|---|---|
| 1st Prize Rs.100000/- 277804 | 1st Prize Rs.100000/- 598497 |
| 2nd Prize Rs.7000/- 93705 | 2nd Prize Rs.7000/- 47244 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10669 25160 26712 43050 58369 | 44918 46019 46503 47416 55920 |
| 60129 76455 78282 84461 96707 | 62748 71493 72698 78839 98753 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0147 0922 1409 2060 3511 4704 5579 | 1582 1761 1849 2614 2886 3866 4360 |
| 7102 8861 9162 | 7411 7827 8405 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2232 2630 3959 4040 6070 6986 7739 | 0205 0206 0298 1909 2004 4237 5369 |
| 8507 8586 8973 | 6347 6718 9512 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0145 1238 2949 4365 6516 7624 9018 | 0028 1831 3437 4301 6130 7502 8985 |
| 0269 1263 2980 4375 6585 7686 9049 | 0406 2082 3453 4511 6185 7563 9017 |
| 0285 1337 2995 4377 6714 7721 9370 | 0608 2119 3467 4757 6273 7661 9202 |
| 0399 1416 3315 4466 6715 7741 9516 | 0678 2241 3604 4935 6371 7966 9224 |
| 0465 1475 3368 4477 6815 7808 9544 | 0912 2271 3624 4980 6391 8018 9563 |
| 0565 1583 3406 4505 6859 7877 9649 | 1024 2542 3651 5063 6420 8067 9572 |
| 0582 1594 3500 4724 6928 7980 9697 | 1025 2670 3683 5125 6508 8224 9789 |
| 0709 1819 3656 4776 6950 8084 9865 | 1028 2686 3691 5177 6598 8272 9811 |
| 0731 1934 3678 5322 7186 8146 9869 | 1132 2713 3806 5306 6709 8279 9823 |
| 0866 2190 3735 5739 7270 8206 9882 | 1229 3060 3821 5333 6856 8302 9883 |
| 0937 2234 3755 5801 7331 8417 | 1288 3084 3972 5774 7003 8404 |
| 0941 2463 3868 6040 7403 8731 | 1430 3210 3981 5801 7017 8528 |
| 1226 2640 4068 6075 7451 8811 | 1548 3289 4093 5855 7125 8663 |
| 1228 2699 4113 6085 7555 8821 | 1724 3306 4101 5912 7315 8899 |
| 1232 2852 4281 6312 7576 8892 | 1780 3416 4251 5985 7334 8930 |

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:28/05/24

| DAY - ROSA SERIES Dr No:241 | DAY - DEAR SERIES Dr No:241 |
|---|---|
| 1st Prize Rs.100000/- 145146 | 1st Prize Rs.100000/- 679612 |
| 2nd Prize Rs.7000/- 54590 | 2nd Prize Rs.7000/- 19404 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01448 09133 17643 20936 21173 | 04274 22283 23641 30620 35360 |
| 22782 29436 50022 63660 86800 | 39284 48242 62800 74326 78553 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0318 2828 3003 3512 4791 5194 5266 | 0130 2784 3883 3975 4028 4313 4977 |
| 7563 8144 8781 | 5103 6971 8699 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1674 4919 4966 5371 6606 7013 8837 | 0917 1239 1621 2381 5598 6796 7451 |
| 9211 9552 9683 | 7487 9112 9836 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 0720 1810 3344 5361 7063 9314 | 0377 2003 2735 4148 5428 6389 8374 |
| 0088 0791 1900 3354 5602 7162 9423 | 0445 2005 2753 4174 5505 6404 8377 |
| 0141 0811 1904 3420 5707 7406 9428 | 0539 2080 2804 4382 5565 6440 8883 |
| 0226 0861 1932 3530 5931 7585 9472 | 0836 2188 2923 4441 5569 6530 8930 |
| 0301 0896 2093 3570 6232 7593 9481 | 1038 2221 3214 4448 5643 6531 9010 |
| 0383 1121 2317 3607 6357 7960 9572 | 1087 2409 3262 4643 5712 6631 9281 |
| 0399 1139 2356 3999 6419 8059 9694 | 1135 2437 3397 4871 5752 6736 9313 |
| 0409 1180 2521 4141 6585 8229 9699 | 1172 2459 3402 4909 5788 6766 9564 |
| 0421 1336 2543 4194 6636 8260 9762 | 1189 2475 3412 5001 5867 7055 9565 |
| 0454 1436 2648 4376 6746 8459 9977 | 1332 2499 3628 5029 5908 7106 9820 |
| 0522 1555 2690 4790 6759 8650 | 1592 2511 3773 5217 6113 7145 |
| 0548 1563 2691 4802 6782 9065 | 1659 2588 3832 5223 6284 7257 |
| 0635 1668 2826 4804 6925 9168 | 1720 2628 3849 5291 6290 7288 |
| 0692 1706 2986 5067 6936 9205 | 1751 2661 3985 5347 6315 7657 |
| 0702 1776 3225 5232 7040 9300 | 1872 2670 4095 5384 6356 7691 |

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:28/05/24

| DAY - THANGAM SERIES Dr No:241 | DAY - VAIRAM SERIES Dr No:100 |
|---|---|
| 1st Prize Rs.100000/- 556710 | 1st Prize Rs.50000/- 859277 |
| 2nd Prize Rs.7000/- 96736 | 2nd Prize Rs.7000/- 03193 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04435 06595 09844 48788 61731 | 01071 08297 23933 30125 44801 |
| 69168 74872 77183 77550 96291 | 48579 49350 62541 80564 98400 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0028 0422 1081 1990 3378 4553 4821 | 0053 0136 0539 0982 2741 3194 4335 |
| 5620 6874 8116 | 4601 7218 8008 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0367 0391 1101 3056 3301 5268 7844 | 2817 2898 3919 4036 4847 6389 8900 |
| 8983 9365 9740 | 9374 9498 9507 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0085 2106 3204 4711 6383 8022 8995 | 0134 2041 2807 3653 6112 7802 9017 |
| 0123 2152 3310 4882 6451 8037 9192 | 0140 2122 2827 3735 6171 7841 9128 |
| 0326 2213 3452 4896 6470 8060 9446 | 0212 2164 2854 4265 6343 7877 9245 |
| 0478 2318 3576 5005 6581 8072 9469 | 0401 2199 2867 4301 6360 7886 9575 |
| 0633 2431 3600 5083 6645 8241 9516 | 0489 2243 3040 4360 6518 7903 9585 |
| 0806 2523 3670 5090 6867 8257 9557 | 0702 2247 3131 4466 6559 7940 9670 |
| 0900 2602 3822 5274 6941 8401 9691 | 0760 2430 3209 4469 6754 7983 9682 |
| 1070 2627 3861 5783 7131 8479 9787 | 0782 2478 3268 4519 6834 8295 9743 |
| 1144 2634 3900 5911 7287 8541 9807 | 0788 2485 3303 4720 7049 8307 9900 |
| 1161 2769 3993 5974 7405 8651 9839 | 0900 2535 3352 5049 7264 8403 9912 |
| 1283 2836 4453 6074 7410 8695 | 1073 2557 3463 5647 7294 8541 |
| 1360 2867 4612 6109 7586 8841 | 1503 2628 3478 5769 7417 8637 |
| 1590 2912 4635 6119 7737 8874 | 1753 2682 3481 5789 7508 8712 |
| 1879 3062 4645 6147 7807 8891 | 1914 2712 3519 5797 7524 8783 |
| 2069 3185 4677 6282 7893 8973 | 1986 2739 3573 6045 7587 8930 |

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:28/05/24

| DAY - NALLANERAM SERIES Dr No:241 | DAY - MANI SERIES Dr No:100 |
|---|---|
| 1st Prize Rs.50000/- 219254 | 1st Prize Rs.50000/- 672429 |
| 2nd Prize Rs.7000/- 24889 | 2nd Prize Rs.7000/- 28924 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15405 26975 27469 39034 39175 | 00804 00986 37974 47210 59656 |
| 59263 62557 67938 74425 87144 | 67297 81245 87409 88312 92967 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1064 1779 2592 4213 4256 6276 7081 | 1756 1939 5234 5262 5301 5561 5936 |
| 7741 8005 9900 | 5986 8820 9425 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0650 0691 1090 4871 4985 6039 6443 | 2511 4745 4951 5041 5289 6378 6582 |
| 7291 8092 9088 | 6726 8799 9606 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0089 1420 3116 4569 5859 7306 9007 | 0299 1624 2944 4783 5528 6898 8501 |
| 0363 1430 3199 4583 5869 7397 9408 | 0303 1635 2955 4846 5544 7035 8529 |
| 0402 1575 3217 4858 5911 7509 9465 | 0394 1643 2958 4923 5623 7086 8600 |
| 0410 1683 3327 4879 6025 7510 9467 | 0421 2013 2968 4957 5655 7197 8797 |
| 0723 1797 3354 5140 6195 7706 9489 | 0443 2018 3015 5054 5662 7229 9087 |
| 0782 1823 3748 5284 6227 7801 9497 | 0502 2051 3129 5086 5731 7550 9226 |
| 0902 1852 3859 5332 6250 7912 9537 | 0739 2066 3401 5110 5957 7592 9413 |
| 0916 1913 4020 5395 6327 7922 9708 | 0838 2150 3405 5172 6058 7748 9517 |
| 1010 2063 4028 5397 6361 7978 9724 | 0859 2191 3721 5315 6302 7835 9677 |
| 1030 2154 4086 5505 6590 8061 9962 | 0899 2283 3731 5372 6343 7877 9950 |
| 1044 2174 4177 5521 6701 8079 | 0946 2377 4015 5381 6449 8011 |
| 1268 2502 4302 5604 6866 8109 | 1122 2388 4233 5390 6655 8025 |
| 1354 2556 4414 5708 6899 8202 | 1174 2528 4292 5401 6806 8356 |
| 1379 2962 4503 5723 6914 8547 | 1434 2774 4479 5412 6840 8373 |
| 1401 3047 4535 5856 7087 8957 | 1503 2809 4767 5502 6870 8408 |

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:28/05/24

| DAY - KUMARAN SERIES Dr No:241 | DAY - VISHNU SERIES Dr No:241 |
|---|---|
| 1st Prize Rs.50000/- 622362 | 1st Prize Rs.50000/- 358815 |
| 2nd Prize Rs.7000/- 36899 | 2nd Prize Rs.7000/- 47601 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14575 21154 28132 50591 55864 | 01342 03893 05924 06350 29035 |
| 67212 82924 92712 93531 99158 | 42518 45392 73716 78185 95535 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1008 1062 1460 4345 4419 5011 5869 | 2442 2709 3021 3182 3520 4569 4812 |
| 5881 6144 9058 | 5156 6702 9346 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0592 1831 4484 5325 5412 6224 7283 | 0519 1256 2504 3365 5182 5914 7605 |
| 8005 8063 9127 | 7942 8777 8991 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0074 2191 3439 5180 6426 8328 9248 | 0047 1226 3388 4398 5728 7405 8623 |
| 0098 2308 3500 5224 6442 8337 9297 | 0096 1244 3623 4461 5734 7413 8766 |
| 0502 2406 3568 5225 6532 8433 9435 | 0206 1268 3625 4601 5739 7416 9082 |
| 0758 2457 3632 5233 6587 8565 9453 | 0448 1334 3659 4702 5896 7496 9121 |
| 0833 2489 3658 5373 6628 8634 9508 | 0483 1363 3703 4958 5941 7563 9209 |
| 0837 2564 3691 5374 6634 8675 9610 | 0607 1432 3722 5044 6075 7730 9278 |
| 1424 2618 3908 5786 6676 8700 9621 | 0634 1807 3750 5181 6077 7748 9362 |
| 1507 2700 3934 5913 7028 8822 9647 | 0722 1880 3780 5242 6178 7799 9642 |
| 1543 2749 4229 6007 7186 8877 9698 | 0815 1997 3792 5277 6278 7959 9659 |
| 1717 2886 4319 6022 7285 8949 9999 | 0867 2148 4152 5296 6829 7973 9839 |
| 1870 2888 4495 6082 7381 9046 | 0885 2175 4197 5329 6845 8045 |
| 1908 3033 4676 6114 7382 9068 | 1050 2263 4244 5397 7093 8199 |
| 2025 3109 4883 6170 7494 9084 | 1095 2393 4302 5436 7248 8241 |
| 2080 3151 4917 6198 7949 9150 | 1171 2733 4333 5475 7325 8395 |
| 2082 3403 5131 6203 8167 9191 | 1214 2754 4390 5698 7392 8443 |

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:28/05/24

| SWARNALAXMI SERIES Dr No:241 | DAY - LION SERIES Dr No:100 |
|---|---|
| 1st Prize Rs.50000/- 262141 | 1st Prize Rs.50000/- 859899 |
| 2nd Prize Rs.7000/- 73825 | 2nd Prize Rs.7000/- 94971 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16307 27401 27831 49301 51463 | 15337 15519 26896 37638 48954 |
| 62783 73230 84310 95123 95807 | 59153 61757 72732 83715 94382 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1692 2905 3378 3459 4062 4171 7194 | 0494 0858 2365 2531 3075 4444 4974 |
| 7825 8569 9302 | 6283 8173 9070 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0105 2089 2918 3163 3945 4067 5133 | 1740 3184 3652 4133 4982 6002 7014 |
| 5939 6971 9582 | 8677 8990 9435 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0002 1444 3135 5118 6975 8302 9157 | 0157 1123 2960 4223 5412 7546 9388 |
| 0480 1673 3161 5131 7007 8358 9185 | 0386 1130 3109 4254 5413 7569 9406 |
| 0579 1733 3216 5215 7264 8445 9229 | 0533 1135 3128 4264 5532 7641 9626 |
| 0636 1741 3332 5290 7275 8507 9310 | 0588 1143 3168 4292 5737 7705 9642 |
| 0662 1831 3433 5503 7307 8519 9469 | 0613 1165 3283 4453 5895 7720 9813 |
| 0810 1839 3575 5515 7341 8582 9519 | 0625 1751 3402 4477 6148 7725 9821 |
| 0891 2098 3629 5595 7391 8655 9539 | 0628 1814 3434 4811 6273 7851 9832 |
| 0929 2225 3658 6041 7414 8737 9661 | 0633 1883 3603 4857 6334 8036 9906 |
| 0969 2275 3725 6164 7494 8790 9854 | 0699 1936 3721 4871 6350 8129 9921 |
| 1111 2281 3809 6313 7875 8791 9952 | 0846 2183 3801 4888 6551 8207 9986 |
| 1147 2307 4242 6455 7888 8818 | 0851 2618 3851 5004 6576 8251 |
| 1197 2333 4257 6472 8177 8830 | 0900 2780 4018 5006 6621 8310 |
| 1211 2659 4680 6678 8180 8860 | 0935 2790 4078 5054 6780 8714 |
| 1228 2930 4721 6743 8225 8904 | 0981 2821 4108 5133 6879 8773 |
| 1314 3000 5080 6915 8266 9081 | 1094 2919 4165 5400 7469 8784 |

# ముగ్గురు యువకులు మృతి

>> చెందడంతో ఆ ప్రాంతం అంతా బంధువుల రోదనలతో మునిగిపోయింది. విజయనగరంలో వారి స్వస్థలంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇప్పుడే వస్తామని ఇంటి వద్ద చెప్పి తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారంటూ వారి తల్లిదండ్రులు, బంధువులు రోదిస్తున్నారు. సంఘటనా స్థలానికి శృంగవరపు కోట రూరల్ సిఐ హెచ్.ఉపేంద్రరావు, జామి ఎస్ఐ వీరబాబు చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అందరి చూపు.. కుప్పం వైపు!

>> రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వుండటంతో ఈ సారి ఎలాగైనా కుప్పం నుండి చంద్రబాబు నాయుడును ఓడించాలని గట్టిగా భావించిన మంత్రి పెద్దిరెడ్డి 2020 సంవత్సరం నుండి కుప్పం నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. కుప్పం నియోజకవర్గంలో జరిగిన ప్రతి ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులను పోటీకి పెట్టడం, అదే సమయంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను బరిలో నిలపక పోవడంతో ఇక్కడ అధికార వైకాపాకు ప్లస్ అయ్యింది.కుప్పం నియోజకవర్గ పరిధిలో జరిగిన ఎంపిటిసీ, జడ్పీటిసీ ఎన్నికల్లో అధికార వైకాపా విజయం సాధించగా, పంచాయతీ ఎన్నికల్లో సైతం మెజార్టీ పంచాయతీలు వైకాపా తన గుప్పిట్లో పెట్టుకొంది. ఆపై సిఎం వైఎస్ జగన్ కుప్పంను మున్సిపాల్టీ చేయడం, మున్సిపాల్టీని సైతం వైకాపా చేజిక్కించుకోవడంతో ఇక్కడ వైకాపా మరింత పట్టు బిగిసింది. తన నియో జకవర్గం కుప్పంలో వైకాపా పట్టుబిగించడం చూసిన తెలుగుదేశంపార్టీ అధినేత నియోజకవర్గంలో పార్టీని చికిత్స చేయడానికి సిద్ధమయ్యారు. ఈ పాతిక, ముప్పై సంవత్సరాలుగా చంద్రబాబునాయుడు కుప్పంలో తనకు కుడి, ఎడమ భుజాలుగా వున్న నాయకులను పక్కన పెట్టి ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్‌ను కుప్పం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఇది వరకు జరిగిన ఎన్నికల్లో నిమనేషన్ వేయడానికి సైతం కుప్పంకు రాలేని చంద్రబాబునాయుడు కుప్పంలో వైకాపా తిష్ట వేయడం చూసి దారి మార్చుకున్నారు. ఈ ఐదేళ్ళలో ప్రతి మూడు నెలలకు ఒకసారి కుప్పంకు రావడం, ప్రజలను కలుసుకోవడం చేయడం ప్రారంభించారు. జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సైతం తండ్రి నియోజకవర్గం కుప్పంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. నారా లోకేష్ యువగళం యాత్రను కుప్పం నుండి ప్రారంభించి కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. మరోవైపు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరీ సైతం కుప్పం నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆమె సైతం ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారి కుప్పంకు వచ్చి నాయకులు, కార్యకర్తలను కలిసి వెళ్ళే పరిస్థితిని వైకాపా నాయకులు తీసుకువచ్చారు. వైకాపా నాయకులు కుప్పంలో ఇల్లు సైతం నిర్మించుకోని వ్యక్తి ఇక్కడి ప్రజల సమస్యలను ఏమి పరిష్కరిస్తారనే అంశంపై తెరపైకి తీసుకురావడంతో నారా చంద్రబాబునాయుడు కుప్పంలో ఇంటి నిర్మాణం చేపట్టడానికి సైతం సిద్ధం అయ్యారు. ఇదంతా నడుస్తున్న క్రమంలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ఖరారు అయ్యింది. అప్పటికే కుప్పంలో చంద్రబాబునాయుడు ఓడిపోతారని వైకాపా విస్తృతంగా ప్రచారం చేయడంతో తెలుగుదేశం అధినేత కుప్పం నియోజకవర్గంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరీ సైతం కొద్ది రోజులపాటు కుప్పంలో మకాం వేసి చంద్రబాబునాయుడుకు మద్దతుగా ప్రచారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఎన్నడు లేని విధంగా నారా చంద్రబాబునాయుడు సైతం ఇంటింటి ప్రచారం చేసుకొనే పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం ఎన్నికల పోలింగ్ పూర్తయి ఫలితాలు ఇవిఎం బాక్సుల్లో నిక్షిప్తం అయి వుండటంతో కుప్పం నియోజకవర్గం నుండి ఈ సారి ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారనే విషయంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ విస్తృతంగా జరుగుతుంది. సోషల్ మీడియాలో అయితే కుప్పంలో చంద్రబాబునాయుడు ఓటమి గ్యారంటీ అనే విధంగా కథనాలు వచ్చేస్తున్నాయి. మరోవైపు వైకాపా సైతం కుప్పంలో చంద్రబాబు నాయుడును ఈ సారి ఎన్నికల్లో సమర్థవంతంగా ఢీకొందని ప్రచారం జోరుగా జరుగుతుంది. ఇక్కడి నుండి వైకాపా అభ్యర్థిగా పోటీ చేసిన భరత్ మొదటి దశలోనే దేశ రాజకీయాల్లోనే సీనియర్‌గా వున్న చంద్రబాబునాయుడును ఓడిస్తే రికార్డు అవుతుందని ఈ ఎన్నికల్లో గెలవడానికి సిన్సియర్‌గా కష్టపడినట్లు చెప్పున్నారు. ఈ పరిస్థితుల్లో కళాశాల రాజకీయల నుండి ప్రత్యర్థులుగా వున్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఈ ఎన్నికల్లో విజయం సాధించి తనను ఎవ్వరేం చేయలేరని చాటి చెప్తారా! కుప్పంలో చంద్ర బాబు నాయుడును ఓడించడం కష్టం కాదని ఆయన ప్రత్యర్థి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రుజువు చేస్తారా! ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసిన అనంతరం తేలనుంది.

## వారం - వర్జ్యం

తేది : 29-05-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
షష్ఠి, మ.1.40
శ్రవణం, ఉ.8.38,
వర్జ్యం మ.12.26-1.58,
దు.ఉ.11.47-12.39
శుభసమయం ఉ.9.00-9.20
సా.5.30-5.55
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** పనుల్లో విజయంసాధిస్తారు. ఇంటాబయటా సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**వృషభం :** మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మిథునం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. భూలాభాలు పొందుతారు.

**కర్కాటకం :** శ్రమపెరిగినా ఫలితం నిదానంగా దక్కుతుంది. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**సింహం :** సోదరుల నుండి ధనవస్తు, లాభాలు పొందుతారు. పనులలో మిత్రుల సహాయంతో పూర్తి చేస్తారు.

**కన్య :** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

**తుల :** పనులలో విజయం సాధిస్తారు. ఉద్యోగాలలో ఏదైనా ఆటంకాలు తొలగుతాయి.

**వృశ్చికం:** నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తికరంగా వుంటాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. నూతన పెట్టుబడులకు అనుకూలమైనకాలం.

**మకరం:** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ముఖ్యమైన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.

**కుంభం :** విద్య, ఉద్యోగావకాశాలు లాభిస్తాయి. పనులు చకచకా సాగుతాయి. నూతన విద్యలపై ఆసక్తిచూపుతారు.

**మీనం :** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ఉద్యోగాలు, వివాహయత్నాలు సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

29-5Pg3exHMNWJQE-f.qxd:29-5Pg3exHMNWJQE-f.qxd 1/1/02 5:59 AM Page 1





## ఎన్టీఆర్ దార్శనికతగల నాయకుడు

### - ఎక్స్‌వేదికగా ప్రధాని నరేంద్రమోడీ నివాళి

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఎంతో దార్శనికత గల నాయకుడని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. మంగళవారం ఎక్స్(ట్వీటరు) వేడుకగా ఎన్టీఆర్ 101 జయంతి సందర్భంగా ప్రధాన మంత్రి మోడీ ఆయనను స్మరించుకున్నారు.ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహానీయున్ని స్మరించుకుంటున్నాం. తెలుగు చలన చిత్ర రంగంలో విశిష్ట నటుడైన ఆయన ఎంతో ముందు చూపు గల నాయకుడు. చలనచిత్ర, రాజకీయ రంగాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తునే ఉంటాయన్నారు. తెరపై ధరించిన పాత్రలను, ఆయన నాయకత్వ పటిమను ప్రజలు ఇప్పటికి తలచుకుంటారు. నిష్కళ్మషంగా ఆయన పేదల ప్రయోజనాలకు ప్రాధాన్యతను ఇచ్చారన్నారు.సాధారణ జీవవిధానంలో మంచి మార్పులు తీసుకుని రావడంలో ఆయన మంచి పాత్రను పోషించారన్నారు. జాతీయ స్థాయిలో మంచి గుర్తింపును పొందిందన్నారు.తమ ప్రభుత్వం ఆయన జ్ఞాపకార్థం రూ.100ల నాణెం ముద్రించామన్నారు. ఆయన తెలుగు ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేసామన్నారు.ఎన్టీఆర్ కలలుగన్న సమాజం కోసం మేము నిరంతరం పని చేస్తాం అని మోడీ పేర్కొన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా సామాజిక మాధ్యమం ద్వారా ఆయనకు నివాళిని అర్పించారు.ఎన్టీఆర్ నిరంతరం పేద ప్రజల సంక్షేమం గురించి ఆలోచించారన్నారు. దేశరాజకీయాల్లోను క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు.

# టిడిపి కేంద్ర కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి

**అమరావతి, మే 28:** టిడిపి ప్రధాన కార్యాలయంలో ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలను ప్రారంభించారు.. ఈసందర్భంగా పలువురు నేతలు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం భారీ కేక్‌ను కట్ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు మాట్లాడుతూ, తెలుగుకు వెలుగుతెచ్చింది ఎన్టీఆర్ అని కొనియాడారు.. 1983లో టిడిపి ప్రభంజనంతో ఢిల్లీకికి వణుకుపుట్టించి ఢిల్లీలో తెలుగు ఖ్యాతి చాటారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు. వేదికపై పార్థసారధి, దేవినేని, కన్నా తదితరులు

ఆడవారికి ఆస్తిహక్కు, పేదలకు కూడు, గూడు, గుడ్డ ఇచ్చింది ఎన్టీఆరే అని అన్నారు. ఆయన వేసిన తెలుగుదేశం అనే చెట్టు నేడు మహావృక్షమైందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేయనుందని, కాబోయే సిఎం చంద్రబాబునాయుడే అని అన్నారు.. మాజీ మంత్రి దేవినేని ఉమ మాట్లాడుతూ, ప్రపంచంలోని ప్రతి తెలుగువారు ఎన్టీఆర్‌ను గుర్తుతెచ్చుకుంటున్నారని, క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల, నీతి, నిజాయితీ, నిర్భీతికి ఎన్టీఆర్ మారుపేరని పేర్కొన్నారు. సినీ రంగానికి ఆయనే రాజు, రారాజు అని తెలిపారు. మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ, పార్టీ స్థాపించి 42 ఏళ్ల అయ్యిందని, ప్రజలకు సేవచేయటానికే పార్టీ పెట్టిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబునాయుడు పార్టీని నడిపించారన్నారు. రాబోయే రోజుల్లో లోకేష్ పార్టీని ముందుకు తీసుకెళతారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, కొలుసు పార్థసారధి, శాసన మండలి సభ్యుడు దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, తెలుగు రైతు అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఆనంద సూర్య, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, గుంటూరు మిర్చియార్డు మాజీ చైర్మన్ మాట్లాడారు.

# 'సిట్' నివేదిక పై సర్వత్రా సంశయం!

## - తిరుపతిలో విధ్వంసం ఘటనలో లోపాలు

**తిరుపతి,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసిన తరువాత తిరుపతి జిల్లాలో తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో చోటుచేసుకున్న పరిణామాలు, శాంతిభద్రతల పరిరక్షణలో విఫలం అంశాలపై సిట్ బృందంలోని పోలీసు అధికారుల దర్యాప్తులో ఏం తేలనుందనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పోలింగ్ జరిగిన ఈనెల 13తేదీ సోమవారం రోజు తిరుపతి జిల్లాలోని రామచంద్రాపురం, చంద్రగిరి, పాకాల మండలాల్లోని గ్రామాల్లో వైసిపి, టిడిపి నేతల గొడవలు, దాడులు పర్యవసానంగా మరుసటిరోజు 14వతేదీ తిరుపతి పద్మావతి మహిళ విశ్వ విద్యాలయం ప్రాంగణంలో టిడిపి అభ్యర్థి పులివర్తి నానిపై దాడి ఘటన, వాహనాలు ధ్వంసం పై సమగ్ర దర్యాప్తుకు ఏసిబి డిఎస్పీ రవిమనోహరాచారి, సిఐ ప్రభాకర్ సిట్ బృందం గత ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు రంగంలో దిగింది. ఈ ఘటనలపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు, పోలీసు కేసులను నిశితంగా పరిశీలించారు. ఇప్పటికే ఘటనల తరువాత నిందితుల అరెస్టులో అనుసరించిన తీరు, పోలీసు అధికారుల వ్యవహారంపై కూడా అనుమానాలు వ్యక్తమవడంతో సిట్ క్షుణ్ణంగా గ్రామస్థులను, ప్రత్యక్షసాక్షులను, పోలీసు అధికారులను కలసి విచారణ చేసింది. తిరుపతిలో ఘటనపై ఎస్వీయూ పోలీసుస్టేషన్‌లో కేసులు నమోదు,ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా స్వయంగా పద్మావతి వర్సిటీలో ఘటన జరిగిన ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. ఇక్కడ భద్రతలో ఉన్న పోలీసు అధికారులనుండి పులివర్తినానిపై దాడి జరిగిన తీరు, ఆ తరువాత మారణాయుదాలతో విధ్వంసం చేయడం కొన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ రెండు రోజుల ఘటనలు, దాడులు అనంతరం పోలీసుశాఖ పరంగా తిరుపతి జిల్లాలో ఇద్దరు డిఎస్పీలు సురేంద్రరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఇద్దరు సిఐలు రాజశేఖర్, రామచంద్రారెడ్డి వ్యవహారంపై కూడా విచారణ చేసి నివేదిక సమర్పించారు. పోలీసులు నమోదు చేసిన కేసుల సిడిఫైల్, ఎఫ్ఐఆర్ రికార్డులను పరిశీలించి ఎంతవరకు దాడులను నియంత్రించలేకపోయారనేది సమాచారం సేకరించారు. పలు గ్రామాల్లో గ్రామస్థులను విచారణ చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సేకరించిన వివరాలు, తిరుపతిలో పోలీసు అధికారుల విధి నిర్వహణలో, ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదులో లోపాలు నివేదిక రూపంలో ఎన్నికల సంఘానికి అందజేశారు. ఈసికి సమర్పించిన ఈ నివేదిక ఆధారంగా ఏమి జరగనుందనేది పోలీసు వర్గాల్లో గుప్పుమంటోంది. అయితే ఓట్ల లెక్కింపు తరువాత చర్యలు తీసుకునే అవకాశం లేకపోలేదని చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే మరోపదిమంది నిందితులను పోలీసులు అరెస్టుచేశారు.


## సినీ,రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ శైలి అజరామరం: పవన్‌కళ్యాణ్



**అమరావతి, మే 28:** తెలుగు నుడికారానికి, తెలుగు నేలకు, తెలుగు జాతికి మరింత సొబగులు అద్దినవారిలో మనం ఎన్టీఆర్‌కు పిలుచుకునే నందమూరి తారకరామారావు ఒకరని తెలుగువారు ఒకింత గర్వంగా చెప్పకోవచ్చని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ వంటి గొప్ప వ్యక్తి జయంతి సందర్భంగా అంజలి ఘటిస్తున్నానని తెలిపారు.. సినీ రంగంలోనూ, రాజకీయ రంగంలోనూ ఆయనదైన శైలి అజరామరం అని తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలో ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు, రూ.2లకే కిలో బియ్యం వంటి పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని తన పక్షాన, జనసేనపార్టీ పక్షాన ఆయనకు నివాళులర్పిస్తున్నానని పవన్ పేర్కొన్నారు.

# తెలుగు ప్రజల ఆత్మబంధువు ఎన్టీఆర్: చంద్రబాబు

**అమరావతి, మే 28:** తెలుగు ప్రజల ఆత్మబంధువు ఎన్టీఆర్ అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకుని మంగళవారం చంద్రబాబు నివాళులర్పించారు. తెలుగు వెలుగు, తెలుగుజాతికి స్ఫూర్తి, కీర్తి ఎన్టీఆర్ అని తెలిపారు.. ఆ మహనీయుడి 101వ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందామని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతుబిడ్డ అయిన తారక రాముడిని మహానాయకునిగా తీర్చిదిద్దాయన్నారు. సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన ఎన్టీఆర్.. తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారన్నారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వటమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారని చంద్రబాబు పేర్కొన్నారు. సంక్షేమంతో పాటే అభివృద్ధికి, పాలనా సంస్కరణలకు కూడ



బాటలు వేశారన్నారు., ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని చాటి చెప్పారని అన్నారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసిన ఎన్టీఆర్ అన్నివర్గాల ప్రజల ఆత్మ బంధువు అయ్యా రన్నారు. పేద రికం లేని రాష్ట్రం కోసం , తెలుగు జాతి వైభవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం .. ఆయన జయంతి సందర్భంగా ప్రతి అడుగూ ప్రజల కోసం.. అనే సంకల్పం తీసుకుందామని పేర్కొంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా చత్తీస్‌గఢ్‌కు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 28 ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల మీదుగా ఛత్తీష్‌ఘడ్‌లోని బిలాస్‌పూర్ నుంచి యశ్వంత్‌పూర్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బిలాస్‌పూర్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 08291 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ జూన్ 01 ను ంచి 15 వరకు ప్రతి శని, మంగళశారాల్లో బిలాస్‌పూర్ నుంచి రాత్రి 8:00 గంటలకు బయల్దేరి సోమ, బుధవారాల్లో తెల్లవారుజామున 12:30 గంటలకు యశ ్వంత్‌పూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంత్‌పూర్ నుంచి బిలాస్‌పూర్ వెళ్లే నెంబర్ 08292 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ జూన్ 03 నుంచి 15 వరకు ప్రతి సోమ, గురువారాల్లో యశ్వంతపూర్ నుంచి తెల్లవారుజామున 4:30 గంటలకు బయల్దేరి బిలాస్‌పూర్‌కు బుధ, శుక్రవారాల్లో ఉదయం 9:00 గంటలకు బిలాస్‌పూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో భట్టపుత్ర, రాయ్‌పూర్, దుర్గ్, రాజ్ నందగావ్, డోంగర్ ఘర్, గొండియ, బల్హార్షా, సిర్పూర్‌కాగజ్‌నగర్, మంచిర్యాల, పెద్దపల్లి, ఖాజీపేట, సికింద్రాబాద్, లింగంపల్లి, వికారాబాద్, రాయచూరు, ఆధోని, గుంతకల్లు, ధర్మవరం, యలహంక స్టేషన్‌లో నిలుస్తాయి.

# ఎన్టీఆరే నాకు నిత్యస్ఫూర్తి: నారా లోకేష్

**అమరావతి, మే 28:** తెలుగుజాతి కీర్తి కిరీటం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారకరామారావు అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నివాళులర్పించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరిస్తూ ఘననివాళులర్పిస్తున్నానని పేర్కొన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి విశేష కృషి చేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని తెలిపారు. తెలుగు ప్రేక్షకుల ఆరాధ్య కథానాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయ



సాధనే తెలుగుదేశం పార్టీ అజెండా అని తెలిపారు. ఎన్టీఆరే తనకు నిత్యస్ఫూర్తి అని లోకేష్ తెలిపారు.

## పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు



మంగళవారం పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపి కనకమేడల తదితరులు

**అమరావతి, మే 28:** టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ సిఎం ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా మంగళవారం పార్లమెంట్ భవనంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు ఘనంగా నివాళులర్పించారు. పార్టీ ఎన్నికల సమన్వయకర్త, రాజ్యసభ మాజీ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ పార్లమెంట్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ కార్యాలయ కార్యదర్శి నౌపడ సత్యనారాయణ తదితరులున్నారు.

# చెంగల్వరాయ స్వామికి ప్రత్యేకాభిషేకాలు

## సుబ్రమణ్యం స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ

**శ్రీకాళహస్తి,మే 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాల్లో మంగళవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు.పట్టణంలోని పలు ప్రాంతాలతో పాటు ఆలయంలో సుబ్రమణ్యం స్వామి ఆలయాలు వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వళ్ళి దేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఆలయం ఉంది. ఇక్కడ మంగళవారం స్వామి అమ్మవార్లకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరుని మూల విరాట్టు దర్శనానికి వెళ్ళటానికి కంచుగడప నుంచి ప్రవేశించిన తరువాత మొదట ఆకాశ వినాయకుని దర్శించుకుంటాము.తరువాత మూక తీర్థం ఎదురుగా వెలసిన వల్లి దేవ సేన సమేత 'చెంగల్వరాయ స్వామి' నిలువెత్తు విగ్రహాలు భక్తులకు దర్శనమిస్తుంది. సాధారణ క్యూలో వెళ్ళె భక్తులు తప్పని సరిగా దర్శించుకుంటారు.ఇక్కడ మంగళవారం ప్రత్యేక అభిషేకాలు అలంకారాలు నిర్వహించారు. బిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశించిన వెంటనే రంగుల గోపురం వద్ద వళ్ళి దేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి ఆలయం ఉంది. అలాగే ప్రత్యేకంగా కుమారస్వామి తిప్పపై సుబ్రమణ్యం స్వామి వెలసి ఉన్నారు.ఈ ఆలయానికి సంబంధించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కుంభాభిషేకం జరిపించారు. ఇక్కడ ధ్వజస్థంభం ఏర్పాటు చేసారు.ఆలయాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని పలు చోట్ల సుబ్రమణ్యం స్వామి ఆలయాలు ఉన్నాయి. ఈనేపథ్యంలో తేరువీధిలో షణ్ముఖ స్వామి ఆలయం వెలసి ఉంది.ఇక్కడ ప్రతి మంగళవారం స్వామికి విశేష అభిషేకాలు నిర్వహిస్తారు. షోడశాభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో వందలాది లీటర్ల పాలతో అభిషేకం జరపటం జరుగుతుంది. పట్టణంలోని నలుమూలల నుంచి భక్తులు మంగళవారం వేకువ జాము నుంచి భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకుంటున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం స్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు.కొందరు భక్తులు ఆలయానికి వచ్చే భక్తులకు ఉచిత ప్రసాదాలను అందించారు. సాయంత్రం స్వామికి కన్నులు మిరుమిట్లు కొల్పునట్లు అలంకారాలు నిర్వహించారు. ఉదయం నిర్వహించిన చందనాలంకారం భక్తులకు ఇట్టే ఆకట్టుకుంది.

# మాణిక్యరావుపై ఎస్ఐ వివక్ష

### - చర్యలు తీసుకోవాలని డిజిపికి వర్ల రామయ్య లేఖ



**అమరావతి, మే 28:** దళితుడైన నోముల మాణిక్యరావును, ఆయన కుటుంబంపై జరిగిన దాడిపై ఫిర్యాదు చేసినా ఎస్ఐ వివక్షపూరితంగా వ్యవహరించారని ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర డిజిపికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ రాశారు.. మాణిక్యరావు మంగళగిరి రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎఫ్ఐఆర్ నమోదు చేయటానికి తొలుత నిరాకరించారని పేర్కొన్నారు. కేవలం టిడిపి తరఫున ఎన్నికల ఏజెంట్‌గా మాణిక్యరావు కూర్చున్నందుకే నిందితుడు అతన్ని హత్య చేసేందుకు దాడిచేశారని తెలిపారు. మాణిక్యరావుపై దాడి ఘటన, పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుకు నిరాక రించటం, ఎఫ్ఐఆర్‌లో సెక్షన్ 307ను చేర్చకపోవటం, ఎస్ఐకు వైఎస్సార్సీ వారితోఉన్న సంబంధాలను స్పష్టంగా తెలియజేస్తున్నాయని వర్ల రామయ్య పేర్కొన్నారు. మంగళగిరి రూరల్ పోలీసులు ఎఫ్ఐఆర్‌లో ఐపిసి-307 సెక్షన్ చేర్చేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దళితుడైన మాణిక్యరావుపై వివక్షపూరితంగా వ్యవహరిస్తున్న ఎస్ఐపై తగుచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# తిరుమల సమాచారం

## జూన్ 2న ధర్మగిరిలో సుందరకాండ అఖండపారాయణం



**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖ మాసంలో జూన్ 1వతేదీ నుండి 5వతేదీ వరకు ఐదురోజులపాటు కలియుగవైకుంఠం తిరుమలలోని ఆకాశగంగ అంజనాద్రిపై హనుమజ్జయంతి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా జూన్ 2వతేదీ ఆదివారం ఉదయం 6గంటలనుండి 18 గంటలపాటు సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం నిర్వహిస్తున్నారు. హను మంతుడు సీతాన్వేషణ కోసం లంకకు వెళ్లి సీతమ్మజాడ తెలుసుకుని శ్రీరామచంద్రునికి తెలియజేసి పూర్తి ఘట్టంలోని 2,872 శ్లోకాలను పండితులు పారాయణం చేస్తారు. హనుమంతుడు విశ్రాంతి లేకుండా రామకార్యం కోసం వెళ్ళిన విధంగా పండితులు నిరంత రాయంగా సంపూర్ణ సుందరకాండపారాయణం చేస్తారు.

## హనుజ్జయంతికి అంజనాద్రి ఏర్పాట్లు!

### - జూన్ 1నుండి హనుమజ్జయంతి ఉత్సవాలు



**తిరుమల,మే 28ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమల ఆకాశగంగ ప్రాంతంలో మరో దివ్యపుణ్య క్షేత్రం బాలాంజనేయస్వామికి జూన్ 1వతేదీ నుండి 5వరకు ఐదురోజులపాటు హనుమజ్జయంతి ఉత్సవాలు జరగనున్నాయి. బాల ఆంజనేయ స్వామి పుట్టుక ఆకాశగంగ ప్రాంతంలోనే అని చారిత్రక ఆధారాలతో ,పురాణాల్లో పేర్కొనబడింది. తిరుమల తిరుపతి దేవస్థానం కూడా బాల ఆంజనేయస్వామి జన్మస్థలం గుర్తించి నాలుగు సంవత్సరాలుగా ఇక్కడే జయంతి ఉత్సవాలు నిర్వహిస్తోంది. ఈ ఏడాది జూన్ 1వతేదీ నుండి 5వరకు పలు రకాల విశేష ఉత్సవాలు, ప్రత్యేక అభిషేకాలు జరిపించనున్నారు. అంజనాద్రిలోని ఆకాశగంగ ఆలయం, జపాలి తీర్థంలోని హనుమాన్ జయంతి వేడుకలు జరగనున్నాయి. ఆకాశగంగలోని అంజనాద్రి ఆలయంలో జూన్ 1న హనుమజ్జయంతి సందర్భంగా అంజనాదేవి,బాలాంజనేయస్వామికి ఐదురోజులు ఉదయం 8.30గంటల నుండి 10గంటల వరకు అభిషేకం చేయనున్నారు. మొదటిరోజు జూన్ 1న మల్లెపూలు, 2న తమలపాకులు, 3న ఎర్రగన్నేరు,కనకాంబరాలు, 4న చామంతి పూలు, జూన్ 5వతేదీ బుధవారం సింధూరంతో అభిషేకం చేస్తారు. వేదపండితులు ఆంజనేయసహస్రనామార్చన, మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి, అంజనాదేవికి అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 10గంటలకు ఆకాశగంగ వద్ద ఆంజనేయ జన్మవృత్తాంతంపై ప్రవచన కార్యక్రమం ఉంటుంది. అలాగే జపాలిలో ఐదురోజులు పాటు మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల మధ్య దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం, జూన్ 1న హరికథ, 2న అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనలు, 3న దాస సంకీర్తనలు, 4,5,తేదీల్లో హరికథ గానం ఉంటుంది. నాదనీరాజనం వేదికపై ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందుకుగాను అంజనాద్రిని టిటిడి సర్వాంగసుందరంగా ముస్తాబుచేస్తోంది.

## తిరుమలలో దారుణం

### అత్తామామలను అనాధలను చేసిన కోడలు

**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగానే తిరుమల స్థానికులు అంటేనే ఏదో ఒకవ్యాపారం చేసుకునే రీతిలో సొంతంగా దుకాణాలు కలిగిఉంటారనే పేరుంది. తిరుమలలోనివాసముంటున్న శ్రీనివాసులురెడ్డి, గుర్రమ్మలకు ఒక కుమారుడు. అనారోగ్యంతో కుమారుడు మృతి చెందాడు. ఆ తరువాత అత్త మామలకు ఉన్న దుకాణాన్ని కోడలు తన పేరుమీద రాసుకుని ఇద్దరు వృద్ధులను పట్టించుకోవాల్సింది పోయి అనాధలుగానే వదలి వెళ్ళింది.

ఉన్న ఇల్లు, దుకాణం పోవడంతో వృద్ధాప్యంలో రోడ్డుపైనే కాలం వెళ్ల దీస్తున్నారు. సరైన తిండి లేక శ్రీనివాసరెడ్డి మృతిచెందాడు. తిరుమల స్థానికులు దహనక్రియలు జరిపించారు.

# ఎట్టకేలకు సోమిరెడ్డిపై కేసు నమోదు

**పొదలకూరు, మే 28, ప్రభాతవార్త** ఎన్నికల ప్రచారంలో సర్వేపల్లి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మహిళలకు నేరుగా నగదు పంపిణి చేసిన విషయంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఎన్నికల ప్రచారం సమయంలో పొదలకూరు మండలంలో చెర్లోపల్లి గిరిజన కాలనీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నేరుగా నగదు పంపిణీ చేసిన విషయం అప్పట్లో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. జరిగిన విషయాన్ని మంత్రి గోవర్ధన్ రెడ్డి ఎన్నికల అధికారులకు ఆదారాలతో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని మళ్ళీ మళ్ళీ కాకాణి నిలదీయడంతో ఈ విషయంపై విచారణ చేపడుతున్నామని అధికారులు నాంచుడు ధోరణి అవలంభించారని అప్పట్లో వైసిపి నాయకులు ఎన్నికల సంఘం అధికారుల పని తీరును దుయ్యబట్టారు. ఈ సంఘటనకు సంబంధించి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి మానవతా దృక్పథంతో తాను గిరిజనులకు నగదు సాయం చేసానని ఇది పరిగణలోకి తీసుకునే విషయం కాదని ఆయన పోస్ట్ చేసారు. పక్కాగా నగదు నోట్లు పంపిణీ చేస్తున్నా ఆధారాలు చూపించి చర్యలు చేపట్టాలని కాకాణి అధికారులపై మండిపడ్డారు. జిల్లా అధికారుల నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశాన్ని నిర్వహించి న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని ప్రకటించారు. దీంతో ఎట్టకేలకు ఎన్నికల అధికార యంత్రాంగంలో స్పందన వచ్చింది. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై కేసు నమోదు చేయాల్సిందిగా సర్వేపల్లి రిటర్నింగ్ అధికారి చిన ఓబులేసు పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వెంటనే కేసు నమోదైంది. సోమిరెడ్డిపై ఐపిసి 173 - ఈ, ఆర్‌టి యాక్ట్ 123/-1 సెక్షన్స్ కింద పోలీసులు సోమిరెడ్డిపై కేసును నమోదు చేసారు.

# భక్తుల సౌకర్యాలపై ఇఒ ఆకస్మిక తనిఖీ

**ఇంద్రకీలాద్రి, మే 27, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ దర్శనార్థం వచ్చే భక్తులకందించే సౌకర్యాల కల్పనలో అమలు చేస్తున్న విధానాలను శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. ప్రసాదాల విక్రయం, శానిటేషన్, కేశఖండన శాల, వసతులు, విభాగాలన్నింటిని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా మంగళవారం కదిరికి చెందిన సంజయ్ నాట్య కళాక్షేత్రం టి బాలసుబ్రమ్మణ్యం నేతృత ్వంలో శిష్యబృందం మూషిక వాహన, ముద్దుగారే యశోద, మహేశ్వరి, మహాకాళి, అష్టలక్ష్మి, మహాగణపతి, బాల గోపాల, స్వాగతం కృష్ణా వంటి గీతాలకు మనోహరంగా నృత్యాభినయం ప్రదర్శించి దుర్గమ్మకు నృత్య నీరాజనం సమర్పించారు.



తనిఖీల్లో సిబ్బంది వద్ద వివరాలు తెలుసుకుంటున్న ఇఒ

వార్త

ఏదో ఒక పనిలో నిరంతరం నిమగ్నమయిన వారికి కన్నీళ్లకు చోటు లేదు.

-బైరన్

# అవయవాల వ్యాపారం!

ఆశయం జీవితానికి విలువ నేర్పుతుంది. ఆశ ఆటపట్టిస్తుంది. అదే ఆశ మరో అడుగు ముందుకు వేసి అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై తీవ్రప్రభావం పడుతుంది. కష్టపడకుండా తెల్లవారేసరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశతో కొందరు చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. ఈ డబ్బు సంపాదనలో మంచి, చెడు ఆలోచించడం లేదు. ఏమిచేసి అయినా డబ్బు సంపాదించాలనే ఆరాటం పెరిగిపోతున్నది. ఇది అది అనికాదు ఎక్కడబడితే అక్కడ డబ్బుసంపాదనే ధ్యేయంగా కొందరు చేయరాని, చేయకూడని పనులు చేయడానికి వెనుకాడడం లేదు. మానవ అవయవాలు, జీవితాలతో వ్యాపారం చేసే దుస్సంప్రదాయానికి తెగపడుతున్నారు. ఈ డబ్బు సంపాదన ఆరాటంలో రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారు. ఏకంగా ఇన్సూరెన్స్ చేయించి ఆ తర్వాత వ్యక్తులను హతమార్చి డబ్బు కాజేసే కార్యక్రమం గూర్చి వింటుంటే ఆశ్చర్యం కలగక తప్పదు. ఇలాంటి కేసుల్లో పోలీసులకు పట్టుబడుతున్నారు, కేసులు నమోదవుతున్నా ఇవేమీ వాటిని ఆపలేకపోతున్నాయి. ఆ మధ్య నిజామాబాద్ జిల్లాలో జరిగిన సంఘటన ఆశ్చర్యమేకాదు ఆవేదన కలిగించింది. రోజువారీ నిరుపేద అయిన వ్యక్తికి ఏకంగా నలభైఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చేయించారు. ఆ తర్వాత ప్రమాదంలో చనిపోయినట్లు రికార్డులు సృష్టించి ఇన్సూరెన్స్ డబ్బులను భోంచేసేందుకు రంగం సిద్ధంచేశారు. స్థానిక పోలీసులకు సందేహాలు తలెత్తడంతో మొత్తం కథ బయటపడింది. అక్కడే కాదు సొంత మనుషులను కూడా డబ్బుకోసం హత్యలు చేసిన సంఘటనలు తరచూగా చోటు చేసుకుంటున్నాయి. మనుషుల ప్రాణాలు అత్యంత కిరాతకంగా తీసి దాన్ని డబ్బుగా మార్చుకోవడం కంటే మరో దుర్మార్గం మరొకటి ఉండదేమో. ఇక మానవ అవయవాల వ్యాపారం కూడా తెలంగాణలోనూ అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ జరగనే జరుగుతున్నాయి. అప్పుడప్పుడు ఈ వ్యవహారం పోలీసుల దృష్టికి వచ్చినా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని చరమగీతం పాడలేకపోతున్నారు. గుర్తుతెలియని మృతదేహాల నుండి అవయవాలను సేకరించి అమ్ముకునే ముఠా సంగతి గతంలో పోలీసు దృష్టికి వచ్చింది. కొందరు మెడికల్ కాలేజీల్లో విద్యార్థుల ప్రాక్టికల్స్ కోసం సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఎందరో అమాయకులు ముఖ్యంగా యువకులు బలైపోతున్నారు. శ్రీలంక రాజధాని కొలంబో కేంద్రంగా ఈ రాకెట్ కొనసాగుతున్న విషయం గతంలో బయటపడింది. విజయవాడ ప్రాంతంలో కూడా మరొక ముఠా పోలీసులు పట్టుకున్నారు. రోగికి అవసరమైన కిడ్నీఇచ్చే దాతలను రోగికి దగ్గర బంధువులు అంటూ నకిలీపత్రాలు సృష్టించి సంబంధిత అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి కిడ్నీలు అమ్మే ఇద్దరు వ్యక్తులను గతంలో పోలీసులు పట్టుకున్నారు. మారిన ఆహార అలవాట్లతో కిడ్నీ వ్యాధి దేశవ్యాప్తంగా తెలుగురాష్ట్రాల్లో బాగా పెరిగిపోయింది. కొన్ని సందర్భాల్లో కిడ్నీకి నలభై నుండియాభై లక్షలు చెల్లించేవారు ఉన్నారు. వ్యవసాయ రంగంలో పెరుగుతున్న క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులు, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీనికితోడు వాతావరణకాలుష్యం, జీవన విధానంలో మార్పులు కారణంగా మూత్రపిండాలు, కాలేయ వ్యాధులు విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోటి మందికిపైగా మూత్రపిండాలకు సంబంధించిన దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యలతో కొట్టుమిట్లాడుతున్నారు. దాదాపు పదిలక్షల వరకు మూత్రపిండాల మార్పిడి చికిత్స చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. అవసరం మేరకు మూత్రపిండాలు ఇచ్చే దాతలు ముందుకు రావడంలేదు. ఒక్క తెలుగురాష్ట్రాల్లోనే దాదాపు లక్షన్నర మందికిపైగా మూత్రపిండాలు పనిచేయక డయాల్సిస్‌తో జీవనం సాగిస్తున్నారు. వీరికి మార్పిడి చికిత్స ఒక్కటే పరిష్కారం. అయితే ఇందుకు నలభై, యాభై లక్షల రూపాయల వరకు వ్యయం చేయాల్సి ఉంటుంది. నిరుపేదలు అంతటి ఖర్చును పెట్టుకునే పరిస్థితుల్లోలేరు. మరొకపక్క ప్రభుత్వం నుండి ఈ విషయంలో పెద్దగా శ్రద్ధ కన్పించడం లేదు. ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయి కోమాలో ఉన్న వ్యక్తుల నుంచి అవయవాలు సేకరించి 'జీవన్‌ధార్' పథకం కింద ముందుగా నమోదు చేయించుకున్నవారికి సీనియార్టీ బట్టి మార్పిడి చికిత్స చేస్తున్నారు. అయితే దాత నుండి అవయవాలు వేరు చేసిన తర్వాత వీలైనంత త్వరగా రోగికి అమర్చాల్సి ఉంటుంది. హైదరాబాద్ వంటి నగరాల్లో తప్ప మిగిలిన ప్రాంతాల్లో ఈ మార్పిడి చికిత్స సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన డాక్టర్లు కానీ, పరికరాలు కానీ వసతులు కానీ లేవనే విషయం మొన్న కరోనా రక్కసి విజృంభణ సమయంలో బయటపడింది. సమయానికి ప్రాణవాయువు అందించలేకపోవడంతో ఎందరో కరోనా రోగుల ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. ఇప్పటికీ పరిస్థితుల్లో మార్పు వచ్చినట్టు కన్పించడంలేదు. తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో డయాలసిస్ చేయించుకునే ఆర్థిక స్తోమత లేక మంచానికే పరిమితమై రోజురోజుకూ కృంగికృశించి అసువులు బాస్తున్న వేలాది కుటుంబాల వేదన వర్ణనాతీతంగా ఉంది. నరకయాతను అనుభవిస్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. తెలంగాణలో గత ప్రభుత్వం ఈ డయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్స అందించే ఏర్పాటుచేశారు. అది అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ సరిపడే స్థాయిలో, అందుబాటులో లేవని చెప్పొచ్చు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడమేకాక ఇటుప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్ససామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సిన అవసరం ఉంది.

ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమైన నిబంధన.



మహాత్మాగాంధీ

జీవితంలో ప్రతి నిముషాన్ని వ్యర్థం చేయక ఉపయోగించుకో. లేకుంటే నీవు వృధా చేసినట్టి కాలం భవిష్యత్తులో నీ అదృష్టాన్ని తారుమారు చేయగలదు.



నెపోలియన్

# ప్రజావాక్కు



## నకిలీలను అరికట్టాలి

**ఖరీఫ్ సీజన్** ప్రారంభం కానున్న నేపథ్యంలో రుతుపవనాలుఅనుకూలించడంతో రైతన్నలు గంపెడాశలతో ఉన్నారు. అయితే నకిలీ విత్తనాలు, ఎరువుల బెడద కంటిమీద కునుకులేకుండా చేస్తుంది. నారుమళ్లకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ మరింత ఆందోళన చెందుతున్నారు. నకిలీలను అరికట్టడంలో ప్రభుత్వాధికారులు మీనమేషాలు లెక్కించడం బాధాకరం. రైతు భరోసా కేంద్రాలు ఉత్సవ విగ్రహాలను తలపిస్తున్నాయి. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియని అయోమయంలో రైతన్నలు కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని నకిలీల బెడద నుండి రైతన్నలను ఆదుకోవాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

## జీవ ఇంధనాన్ని పెంచాలి

**భారత్ జి20** సాక్షిగా మరో గొప్పముందు అడుగు వేసింది. అదే జీవ ఇంధన కూటమి. ప్రపంచంలో 85 శాతం జీవ ఇంధనం అమెరికా, బ్రెజిల్, భారత్ లాంటి దేశాల నుండి వస్తుంది. మామూలుగా జీవఇంధనం అనేది పంటల వ్యర్థలానుండి మొక్కలవ్యర్థాల నుండి జంతువులవ్యర్థాల నుండి వస్తుంది. దీనివల్ల రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ఇథనాల్ ఉత్పత్తి ఊపందుకునే అవకాశంఉంది. అంత మాత్రమే కాదు. విదేశీ నిల్వలు కూడా ఆదా అయ్యే అవకాశం ఉంది. ఇటీవలకాలంలో ఇథనాల్ఉత్పత్తి 38మెట్రిక్ టన్నుల నుండి 438 మెట్రిక్ టన్నులకు పెరగడం గమనార్హం. ఇంటర్‌నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ కూడా జీవ ఇంధన ఉత్పత్తి 2030 నాటికి మూడు రెట్లు పెరగాలి.

-భారత అవినాష్, జనగామ

## పొదుపు పథకాలపై అవగాహన అవసరం

**భారత తపాలా** శాఖకు సుమారు రెండు శతాబ్దాల చరిత్ర ఉంది. అప్పడి నుండే ప్రజలకు పొదుపు అవశ్యకతను, విధానాన్ని మొదలుపెట్టింది. సామాన్య ప్రజలకు అందుబాటులో గ్రామాలలో కూడా అన్ని సదుపాయాలు ఉన్నాయి. పొదుపుకు రక్షణ, భరోసా, జవాబుదారీ గల అతిపెద్ద బ్యాంకు. వాటివిధానాలు చాలా పగడ్బందీగా ఉంటాయి. వడ్డీ మీద అతి ఆశతో చదువుకున్నవారు సైతం బినామీ రకరకాల పేర్లతో నడుస్తున్న స్కీమ్స్, చిట్స్, ప్లాన్స్ పూర్తి భద్రత విధానాల్ని చూడకుండా మోసపోతున్నారు.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## అక్రమ కట్టడాలను నిర్మూలించాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని మండల కేంద్రాలలో ఉన్న వివిధ రకాలైనకాలనీలలో ప్రభుత్వంపంచిన ఇండ్లస్థలాలలో కొంత మంది కొన్ని గజాలస్థలాలు దౌర్జన్యంగాఆక్రమించుకొని మరుగుదొడ్లు, స్నానం గదులను నిర్మించడం జరిగింది. ఇట్టి విషయమై పోలీసు స్టేషన్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా న్యాయంజరగడంలేదు. మధ్యదళారీలు, భూకబ్జాదారులు వారికున్న ఇంటి స్థలం కొలతలతో కన్నా పక్క ఇంటి వారి స్థలాన్ని ఆక్రమించడం జరుగుతుంది. దాదాపుగా 15 గజాల స్థలం ఆక్రమించడం జరుగుతుంది. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాలనీలలో ఉన్నఇంటి స్థలాలలో కొనుగోలుదారులు, అమ్మకందారుల ద్వారా తిరిగి ఫిర్యాదులు స్వీకరించాలి. ఇంటి స్థలాల సమస్యలను అక్రమకట్టడాలను నివారించాలి. కాలనీలలో ప్రభుత్వ రికార్డులప్రకారం ఎవరిస్థలంఎంత ఎవరు ఆక్రమిస్తున్నారు, అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారో చూసికూల్చివేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

## జనరల్ బోగీలను పెంచాలి

**నిత్యం** దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రయాణీకులు రైళ్ల ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. జనరల్‌బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగాఉంది. సీట్లు తక్కువగా ఉండటం, స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లో ఊపిరాడక చిన్నారుల ప్రాణాలుపోయిన సందర్భాలున్నాయి. రెండో అతిపెద్ద రవాణా వ్యవస్థగా ఉన్న రైల్వేలు ప్రజలకు అందిస్తున్న సేవలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. అదే సమయంలో, దూరప్రాంత ప్రయాణాలకు అనువుగా ఉండే అనేకరైళ్లలో స్లీపర్‌క్లాస్ బోగీల కుదింపు వేగంగా జరుగుతోంది. స్లీపర్ బోగీలను క్రమంగా తగ్గిస్తూ వస్తున్నారు. ఫలితంగా సీటు లేదా బెర్త్ దొరక్క ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## పెరుగుతున్న ఆహార ద్రవ్యోల్బణం

**సామాన్య** ప్రజానీకం జీవన పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపే ఆహార ద్రవ్యోల్బణం నానాటికీ పైపైకే ఎగబాకుతుండడం తీవ్ర ఆందోళనకరం. కేంద్రప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఆహారద్రవ్యోల్బణం ఏప్రిల్ నెలలో 8.70 శాతానికి చేరుకుంది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే పెరుగుదల నమోదైంది. గడిచిన నాలుగు నెలల కాలంలో ఈ స్థాయిలో ఆహార ద్రవ్యోల్బణం నమోదుకావడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# ప్రైవేటు బడులలో ఫీజుల మోత!

*విద్య, వైద్యం పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే ప్రపంచంలోని అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో ఉన్నాయి. అందరికీ ఉచితనాణ్యమైన విద్య అందేలాచూడాలి. తద్వారా ఎదగడానికి సమాన అవకాశాలు కల్పించబడాలి. విద్య వ్యక్తికి వ్యక్తిత్వాన్ని, జీవనోపాధిని కల్పించాలి. సంస్కారవంతంగా తీర్చిదిద్దబడాలి. ప్రభుత్వం ఉదాసీనత వీడనంత కాలం ఇది సాధ్యపడదు. పేదరికం దూరం చేయనంతవరకు విద్యారంగం ఆశించినంత అభివృద్ధిసాధించలేదు. ఈవిషయంలో నూతనంగా ఏర్పడినప్రభుత్వమైనా కఠినచర్యలతో విద్యను ఒకేగొడుకు కిందికి తెచ్చి 'కామన్ స్కూల్'విధానాన్ని ప్రవేశపెట్టాలి. ప్రైవేట్ విద్యను పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకోవాలి. అప్పుడే పేద, మధ్యతరగతి వాళ్లకు న్యాయం జరుగుతుంది. సమాన అవకాశాలు దొరుకుతాయి.*



మేకిరి దామోదర్

ప్రాథమిక విద్య బలంగా ఉంటే ఎంతటి ఉన్నత విద్యనైనా అలవోకగా అభ్యసించవచ్చు. ఇష్టపడి నేర్చుకున్న విషయం ఏనాటికి మరుపురాదు. విద్య బాల బాలికందరి హక్కు. విద్యతోనే బాలబాలికలకు విజ్ఞానం దక్కుతుంది. విశ్వ సౌభాగ్యానికి విద్యార్థి పట్టుకొమ్మ. మన దేశంలో విద్య ఉమ్మడి జాబితాలో ఉంది. నిధుల కేటాయింపు కూడా ఆ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెచ్చిస్తాయి. అలాగే విద్య ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ రంగాలచే అందించబడుతుంది. ప్రభుత్వ అజమాయిషీ కొరవడి రెంటికి చెడ్డ రేవడిలా రెండు రంగాల్లోనూ కునారిల్లిపోతుంది. రాజ్యాంగంలో పొందుపరిచిన ఉచిత నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు అందని ద్రాక్షగా మారుతోంది. ప్రభుత్వ విద్యారంగంలో పాఠశాలల్లో ఉచిత విద్యతోపాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, వర్కుబుక్కులు, తదితర సౌకర్యాలు అందింబడుతున్నాయి. అయినా ఏ యేడాదికి ఆయేడాది ప్రభుత్వరంగంలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య పడిపోతున్నది. దీనిలో అనేక మేనేజ్మెంట్లలో కుల, మత, లింగ, బేధాలతో గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు ప్రభుత్వరంగంలోనే ఒక దానికి మరో సంస్థ పోటీగా ఏర్పడినవి. మౌలిక వసతులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కొరతతో ప్రభుత్వ విద్య కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక ప్రధానంగా కేజి టు పీజీ వరకు ఉచిత నాణ్యమైన విద్య అందిస్తామని, అటెండర్ పిల్లలనుంచి కలెక్టర్ పిల్లలవరకు సర్పంచ్ పిల్లల నుండి సిఎం పిల్లల వరకు అంతా ఒకే బెంచీ (తరగతి గది)లో చదివేలా 'కామన్ స్కూల్' తీసుకొస్తామన్న మాటలు దశాబ్దకాలం గడిచినా అమలుకు నోచుకోలేదు. అంగన్‌వాడీలను సర్కారు బడుల్లో విలీనం చేయకపోగా, ఆరు సంవత్సరాలు నిండిన వారినే చేర్చుకోవాలన్న నిబంధనలు శాపంగా మారినాయి. ప్రభుత్వ విద్యను పరిరక్షించడంలో పాలకుల ఉదాసీనతతో ప్రైవేటు విద్యాసంస్థలకు వరంగా మారింది. తల్లిదండ్రులకు స్తోమత లేకపోయినా భారీగా ఫీజులు పెంచినా భరిస్తూ పంపుతున్నారు. ఇలా ప్రభుత్వాలు విద్యాపరిరక్షణకు నిధులు పెంచడంలో, ప్రజల్లో నమ్మకం కల్పించడంలో విఫలమయ్యారని విద్యావేత్తలు భావిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ బడుల్లో ఫీజుల మోత ఆకాశాన్ని అంటుతున్నది. ప్లేస్కూల్, ఎల్‌కెజి, యూకెజి మొదటి తరగతి నుంచి పదోతరగతి వరకు డొనేషన్లు, అభివృద్ధి ఛార్జీలతోపాటు పాఠ్యపుస్తకాలు, దుస్తులు, బూట్లు, బెల్టులు పేరిట తల్లిదండ్రుల జేబులకు భారీగా చిల్లులు పడుతున్నాయి. పాఠశాలకు ఉన్న డిమాండ్‌ను బట్టి ఫీజులను ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. ప్రభుత్వం రుసుములు పెంచడంపై నియంత్రణ పాటించకపోవడం వాటికి అనుకూలంగా మారింది. 2024-25 విద్యా సంవత్సరం నుంచి కొన్ని పాఠశాలలు ఏకంగా 25 శాతం వరకు ఫీజులను పెంచేశాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలతోపాటు నగరాల్లో ఇదే పరిస్థితి ఉంది. నగరాల్లో పలు కార్పొరేట్ పాఠశాలలు 45 నుంచి 50 శాతం పెంచేస్తున్నాయి. ఇలా యేటా పాఠశాలల్లో రుసుములు పెంచడం ఆనవాయితీగా మారిపోయింది. దీనికంటూ నిర్ణీత ప్రాతిపదిక ఏమీ లేదు. మరోవైపు యూనిఫాంలు, పుస్తకాలు బ్యాగుల ధరలను పెంచేస్తున్నాయి. రూ. 200లకు లభించే చిన్నారుల బూట్లకు రూ. 500 నుంచి రూ.1000 వరకు, మూడు జతల యూనీఫామ్‌లకు రూ.3000,టై, బెల్టు రూ.300చొప్పున ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. తల్లిదండ్రులు వేడుకుంటున్నా వినడం లేదు. ప్రత్యేకంగా తయారు చేయించామని పాఠశాల చిహ్నం ఉన్నందున ఇక్కడే కొనుగోలు చేయాలని ఖరాఖండిగా చెప్తున్నారు. పుస్తకాలు సైతం బయటి మార్కెట్లో కొనడానికి ఒప్పుకోవడం లేదు. తాము చెప్పిన ముద్రణ సంస్థ పుస్తకాలనే కొనాలని అంటున్నాయి. ఇలా పెంచిన రుసుములు అదనపు బాదుడుతో సామాన్య, మధ్యతరగతుల ప్రజలపై పెను భారం పడుతుంది. కొందరు అప్పులు చేసి మరీ పిల్లల ఫీజు చెల్లిస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల పెంపుదలపై ఎలాంటి నియంత్రణ లేకపోవడం యాజమాన్యాలకు వరంగా మారింది. తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటున్నారు. పాఠశాలల ఫీజులు వసూలు నియంత్రణ చట్టాన్ని తేవాలని 2022 జనవరి 17వ తేదీన జరిగిన మంత్రి మండలి సమావేశంలో అప్పటి మంత్రులు 11 మందితో ఉపసంఘం ఏర్పరిచింది. ఆ సిఫారసులు అమలు కావడం లేదు. కొన్నిపాఠశాలల్లో ప్లేస్కూల్‌కు రూ. ఒక లక్ష, తరగతికి రూ. 2.5 లక్షలుగా ఆపై తరగతుల వారీగా పెంచుకుంటూపోతున్నారు. అందరికీ ఉచితంగా అందించవలసిన విద్యను వ్యాపారంగా మార్చారు. మరో వైపు ప్రైవేట్, కార్పొరేట్ బడులు గుర్తింపు, అనుమతి లేని పాఠశాలలు పుట్టగొడుగుల్లా పట్టుకొస్తున్నాయి. విద్యాసంవత్సరం ప్రారంభంలోనే వ్యాపారం మొదలు పెట్టినారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఏ ఒకటో రెండో బ్రాంచ్లకు అనుమతులు తీసుకొని వేరు వేరు చోట్ల అనేక బ్రాంచ్లను నిర్వహిస్తున్నారు. కనీస రక్షణ లేని బహుళ అంతస్తుల భవనాలలో తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఎస్టాబ్లిష్‌మెంట్ రికగ్నైజేషన్ అడ్మిషన్ అండ్ కంట్రోల్ ఆఫ్ స్కూల్ అండర్ ప్రైవేట్ మేనేజ్‌మెంట్ స్కూల్స్ యాక్ట్ 1993 ప్రకారం నివాసభవనాల్లో తరగుతులు నిర్వహించకూడదు. తరగతుల నిర్వహణకు అనుమతులు ఇవ్వకూడదు. ఈ నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ఫైర్ సేఫ్టీ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేవు. ఆటస్థలం లేకపోవడంతో శారీరక వ్యాయామం, మానసిక వికాసం లేక మెజారిటీ పిల్లలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా సైన్స్ ప్రయోగశాలలు మచ్చుకైనా కనిపించవు. తాగునీరు సైతం విద్యార్థులే సమకూర్చుకోవాల్సి వస్తుంది. ఇక మరుగుదొడ్లు, మూత్రశాలలు కంపు కొడుతున్నాయి. ఇలాగుర్తింపు, సౌకర్యాలు లేని పాఠశాలను వెంటనే రద్దుచేయాలి. విద్యాసంవత్సరం ప్రారంభంలో విద్యాశాఖ అధికారులు హడావుడి చేసి మళ్లీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిపోతుంది. కావున ఈ ఫీజుల దోపిడీని ఆపేలా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను వెంటనే కట్టడిచేయాల్సి ఉంది. ఇటు ప్రభుత్వ, అటు ప్రైవేట్, కార్పొరేట్ విద్య కూడా అరకొర సౌకర్యాలతోనే నడుస్తున్నది. కానీ ఫీజులు రాబట్టడంలో మాత్రం జలగల్లా పీక్కు తింటున్నారు. ప్రభుత్వం వెంటనే కట్టడి చేయాల్సిఉంది. విద్య, వైద్యం పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే ప్రపంచంలోని అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో ఉన్నాయి. అందరికీ ఉచితనాణ్యమైన విద్య అందేలాచూడాలి. తద్వారా ఎదగడానికి సమాన అవకాశాలు కల్పించబడాలి. విద్య వ్యక్తికి వ్యక్తిత్వాన్ని, జీవనోపాధిని కల్పించాలి. సంస్కారవంతంగా తీర్చిదిద్దబడాలి. ప్రభుత్వం ఉదాసీనత వీడనంత కాలం ఇది సాధ్యపడదు. పేదరికం దూరం చేయనంత వరకు విద్యారంగం ఆశించినంత అభివృద్ధిసాధించలేదు. ఈ విషయంలో నూతనంగా ఏర్పడినప్రభుత్వమైనా కఠిన చర్యలతో విద్యను ఒకేగొడుకు కిందికి తెచ్చి'కామన్‌స్కూల్' విధానాన్ని ప్రవేశపెట్టాలి. ప్రైవేట్ విద్యను పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకోవాలి. అప్పుడే పేద, మధ్యతరగతి వాళ్లకు న్యాయం జరుగుతుంది. సమాన అవకాశాలు దొరుకుతాయి. ●



# ఇసుక లారీలతో ప్రజల ప్రాణాలకు ముప్పు!

కామిడి సతీష్‌రెడ్డి

ఇసుక లారీలు ప్రజల పాలిట మృత్యు కుహరాలుగా మారుతూ ఉన్నాయి. పది రోజుల క్రితం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇసుకలారీ అదుపుతప్పి రోడ్డు పక్కన నిల్చున్నవారి మీదికి రావడం వల్ల ముగ్గురు లారీకింద పడి మరణించారు. మరికొంత మంది క్షతగాత్రులు కావడం జరిగింది. కోట్లాది రూపాయలతో వేయించిన రోడ్లు లారీల ప్రయాణం వల్ల ధ్వంసం అవుతూ రోడ్డు ప్రమాదాలకు కేంద్ర బిందువుగా నిలుస్తూ ఉన్నాయి. నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న లారీల డ్రైవర్లు మద్యం సేవించి లారీలు నడిపి అమాయకుల చావుకు కారణంగా నిలుస్తూ ఉన్నాయి. రోడ్ల మీద ప్రయాణించే వారు ప్రాణాలుఅరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తూ ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ నేపథ్యంతోపాటు కొంత పారిశ్రామికంగా అభివృద్ధిలో ముందంజలో ఉన్న కొన్ని జిల్లాల్లో ఇసుక క్వారీలు ఉన్నాయి. ఇక్కడ నుండి వేలాది లారీలు, టిప్పర్‌ల ద్వారా ఇసుక నిత్యం వివిధ ప్రాంతాలతోపాటు మహారాష్ట్ర సరిహద్దురహదారులు అధికంగా ఉన్నాయి. ఇవన్నీ పలు ప్రాంతాలకు అనుసంధానమైన రహదారులు కావున నిత్యం రోడ్లు రద్దీగా ఉంటున్నాయి. జిల్లా కేంద్రానికి అతి సమీపంలో థర్మల్ విద్యుత్ కేంద్రం, సింగరేణి అదే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టుల పనులనిమిత్తం వినియోగించబడే వివిధ వాహనాలతోపాటు ప్రజారవాణాకు సంబంధమైన వాహనాలు కూడా ఎక్కువగాఉండటంతో ప్రధాన రహదారులపై రద్దీ ప్రభావం ఎక్కువగా ఉంది. ముఖ్యంగా థర్మల్ విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించే బొగ్గు లారీలు జిల్లారోడ్లపై విపరీతంగా నడుస్తున్నాయి. ఇవే కాకుండా వివిధ పట్టణాలకి ఇసుక రవాణాకై కూడా భారీ నుండి అతి భారీ లారీలను, వివిధ రకాల వాహనాలను వినియోగిస్తున్నారు. అధిక లోడ్‌తో కూడిన లారీలు, ఇతర భారీవాహనాలు ఇష్టానుసారంగా అడ్డూఅదుపు లేకుండా వేగంగా వెళ్లడం ద్వారా ప్రమాదాలు తరచుగా జరిగి నెలకు సుమారు ఇరవైకిపైగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్లపై మూగజీవులు సైతం వాహనాలు ఢీకొని మరణిస్తున్నాయి. పూర్తిస్థాయిలో అవగాహన లేకుండా ఎలాంటి పర్యవేక్షణ లేక నిర్లక్ష్యపు భావనతో సంబంధిత లారీడ్రైవర్లు హద్దుమీరిన పోకడలతో లారీలను నడుపుతుండడం వల్ల ఇలాంటి సంఘటనలు పదేపదే పునారావృతం అవుతున్నాయి. జిల్లాప్రజలు పలుమార్లు రోడ్డు, రవాణా సంబంధితశాఖ అధికారులకు ప్రజా ప్రతినిధులకు లారీప్రమాదాల సమస్యల గురించి విన్నపాలు చేసినా నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారేతప్ప పూర్తి స్థాయిలో పటిష్టమైన చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. రహదారుల ఇరుపక్కలకు క్రాసింగ్‌లవద్ద హెచ్చరికల బోర్డులు, రోడ్డుభద్రతా నియమాలు, ట్రాఫిక్ విధానాలకు సంబంధించిన సూచికలను ఏర్పాటు చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో స్పీడ్‌బ్రేకర్‌లను ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్, రోడ్డు రహదారుల శాఖ అధికారులు, పోలీసు యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తూ లారీలపర్మిట్‌ను, డ్రైవర్‌ధృవీకరణ పత్రాలను పరీక్షించాలి. భారీ వాహనాల కండిషన్‌ను విధిగా తెలుసుకోవాలి. లారీలు, మిగతా భారీ వాహనాలను ప్రధాన రహదారులపై వెళ్లుటకు కొన్ని ట్రాఫిక్ ఆంక్షలతోపాటు సమయానుకూలంగా నిబంధనలు విధించాలి. నిత్యం పోలీసుశాఖ లారీ డ్రైవర్‌లకు మద్యం తాగి లారీలు నడపకుండా ఉండేలా అవగాహన కల్పించి, మద్యం సేవించి పట్టుబడిన వారి లారీలను సీజ్ చేయాలి. ●

# రాజ్యాంగ సూత్రాలను విస్మరిస్తున్న పాలకులు




డా॥ కత్తి పద్మారావు

భారత ప్రధాని నరేంద్రమోడీ 20-05-2024న భువనేశ్వర్‌లో మాట్లాడుతూ కాషాయ జెండా దక్షిణాదిన కూడా విస్తరిస్తూ ఉంది అని అన్నారు. దానికి ఈ అంశం దక్షిణాది సామాజిక, సాంస్కృతిక, తాత్విక, భాషా చైతన్యాలకు భిన్నంగా ఉంది. కారణం కాషాయీకరణ అంటే హిందూమతోన్మాద భావజాల రాజకీయ వ్యాప్తి అని అర్థం. దీనికి దక్షిణ భారత చరిత్ర పూర్తి భిన్నం. రాజకీయ ఎత్తుగడలతో కాషాయ జెండా అక్కడక్కడా ఎగరొచ్చేమోకానీ మతోన్మాద భావజాలాన్ని దక్షిణ భారతం అంగీకరించదు. ముఖ్యంగా మొత్తం భారతదేశంలోనే దళిత రాజకీయశక్తి, స్త్రీల రాజకీయ చైతన్యం, ఓబిసి రాజకీయ ప్రస్థానం విస్తృతమవుతుంది. కొన్ని సందర్భాల్లో బిజెపికి కొన్ని సీట్లు దక్షిణాదిలో రావచ్చు. అంతమాత్రాన వింధ్య పర్వతాలు దాటి హిందూ మతోన్మాద రాజకీయాలు విస్తరిస్తాయి అనుకోవడమే భ్రమే అవుతుంది. నిజానికి 2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం దక్షిణాది 131 లోక్‌సభ స్థానాలకు గాను 29 సీట్లు బిజెపికి వచ్చాయి. ఈసారి అన్ని కూడా రావనేది కనిపిస్తున్న వాస్తవం. ఎందుకంటే అప్పుడు కర్ణాటకలో ఎక్కువ సీట్లు వచ్చాయి. ఇప్పుడు కర్ణాటకలో అన్ని సీట్లు వచ్చే పరిస్థితి లేదు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ రాష్ట్రాన్ని కైవసం చేసుకుంది. ఇదే సందర్భంలో ఇదే రోజు న్యూఢిల్లీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ దేశంలో మార్పుగాలి బలంగా వీస్తుందని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు ప్రజలు సన్నద్ధులయ్యారని చెబుతున్నారు. ఈ ప్రకటనలో తప్పకుండా కొంత వాస్తవం ఉంది. ఎందుకంటే 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీ సంపాదించిన దగ్గర నుండి రాజ్యానికి తూట్లుపొడవాలని పెద్ద ప్రయత్నం జరుగుతూ వచ్చింది. ఈ మొత్తం భారతదేశంలోని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ముఖ్యంగా పూలే, అంబేద్కర్, లోహియా, పెరియార్ లౌకికవాదులు గమనిస్తున్నారనేది సత్యం. నిజానికి దక్షిణ భారతదేశంలో అంతర్గర్భంగా బౌద్ధసంస్కృతి వికాసంఉంది. అందుకే దక్షిణ భారతంలో మత ఘర్షణలు ఎక్కువగా జరగలేదు. నరేంద్రమోడీ, రాహుల్ గాంధీ బౌద్ధం పేరుఎత్తకపోవడం, మహాత్మాపూలే, అంబేద్కర్ పేర్లు ఎత్తకపోవడంవలన ఈ పరిణామాలకు మేమేకర్తలం అనే భావన వారిలోఉంది. నిజానికి భారతదేశంలో వచ్చిన లౌకిక భావజాలం వెనుక పెద్ద కథేఉంది. ప్రధాని దళిత ఒబిసి గిరిజనుల ఎంపిలకు ఎక్కువసీట్లు ఇచ్చామని చెప్తున్నారు. అయితే భారతదేశవ్యాప్తంగా దళితులమీద ఆదివాసీల మీద ఒబిసిల మీద గతదశాబ్దంలో జరిగినన్ని దాడులు, హింస, అణచివేత, హక్కుల నిరాకరణ ఏస్థాయిలో ఉన్నాయో ప్రపంచ దేశాలే విస్తుపోయే క్రమంలో దళిత హక్కులను కాలరాసిన ఘటనలు భారతదేశం గుండెల మీద నెత్తుటి మరకలు మిగల్చలేదా? అందుకు పునరాలోచించగలరా? నిజానికి బీహార్‌లో ఈరోజు వస్తున్నఓబిసి చైతన్యం హిందు మతానికి అతీతమైనది కాదా? ఓబిసిలుగా చెప్పబడుతున్న బహుజనులు గొప్ప వృత్తికారులు. సమాజ భవితవ్యానికి మతం కంటె, ఆర్థికాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన ముఖ్యం. కాని ఎన్డీయే ప్రభుత్వంలో కార్పొరేట్ శక్తులు విజృంభించి ఆర్థిక స్వావలంబనంపై ఉక్కుపాదంమోపాయి. నిజానికి అంబేద్కర్ భారతదేశాన్ని పునర్నిర్మించేసూత్రాలను రాజ్యాంగంలో పూర్తిగా పొందుపరిచారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 38ని ఆదేశిక సూత్రాలలో చేర్చడాన్ని ఆర్థిక ప్రజాస్వామ్య సాధనా కృషిలో భాగంగానే చూడాలి. 38వ ఆర్టికల్ క్లాజు-2లో పేర్కొన్నట్టు ప్రజల ఆదాయాలలో ఉన్న అంతరాలను నిర్మూలించడానికి, హోదాలు, సౌకర్యాలు, అవకాశాలలో ఉన్నఅంతరాలను నిర్మూలించడానికి రాజ్యంకృషిచేయాలనేది అంబేద్కర్ లక్ష్యం. మన లక్ష్యమైన ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని స్ఫూర్తిగా కలిగిన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు చాలా విలువైనవి. ఆర్థిక రంగంలో సమానత్వం కోసమే రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచాం అన్నమాటలు అంబేద్కర్ ఆర్థిక విధానానికి అద్దంపడతాయి. స్టేట్ సోషలిజం భారతదేశపు సత్వరపారిశ్రామిక అభివృద్ధికి అత్యవసరం. ప్రైవేట్ వ్యాపార వర్గానికి అంతటి సామర్థ్యంలేదు. అసమానతలు పెరిగిపోతున్నాయి. అంబేద్కర్ చెప్పిన పారిశ్రామిక విధానాన్ని, భూపంపక విధానాన్ని, స్త్రీ పునర్జీవన సూత్రా లను విస్మరించిన ఎన్డీయే ప్రభుత్వం భారతదేశాన్ని కార్పొరేంట్ కబంధ హస్తాలలో ఇరికించింది. భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చాక దళిత బహుజనులలో ఆర్థిక స్వావలంబనం తగ్గుతూవచ్చింది. మానవ వనరులను, ప్రకృతి వనరులను ఉపయుక్తం చేసుకోవడంలో పూర్తిగా విఫలమైంది. ప్రధానంగా రాజ్యాంగంలోని 31వ ఆర్టికల్‌ను దశాబ్ద భావ రాజకీ యాలు పూర్తిగా విస్మరించాయి. పౌరులు, స్త్రీ పురుషులు సమానంగా తమకు కావలసినంతగా జీవనాధార సాధనాలపట్ల హక్కు కలిగి ఉంటారు. కమ్యూనిటీకి చెందిన భౌతిక వనరుల యాజమాన్యం, కంట్రోలు ఉమ్మడి శ్రేయస్సుకు తోడ్పడేలా ఉంటాయి. ఆర్థికవ్యవస్థ పనితీరు సామాన్యులకు హానికలిగించే విధంగా సంపద, ఉత్పత్తి సాధనాల కేంద్రీకరణకు దారి తీయదు. స్త్రీ పురుషులిద్దరికి సమాన పనికి సమాన వేతనం చెల్లించబడుతుంది. అంబేద్కర్ తత్వశాస్త్రంలో తొమ్మిది అంశాలు మూడుఅంచెలుగా వచ్చాయి. స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం మొదటిఅంచనా. విద్య సమీకరణలు పోరాటం రెండవ అంచనా, బుద్ధం, ధర్మం, సంఘం మూడవ అంచనా. మొత్తం తొమ్మిది అంశాలుగా ముందుకువచ్చాయి. అంబేద్కర్ సామాజిక మానవ వాదానికి ఇవి తొమ్మిది మెట్లుగా పేర్కొనబడ్డాయి. అణగదొక్కబడిన ప్రజల అభ్యున్నతికి సంబంధించిన అంశాలు ముందుకువచ్చినప్పుడల్లా వారి అణచివేతనుండి వారిని లేవనెత్త పూనుకొన్నప్పుడల్లా ఈ సూత్రాలను అన్వయించారాయన. ఈ సూత్రాలను భారత సమాజం మొత్తంగా అభివృద్ధి చెందడానికి కూడా ఉపయుక్తంచేశారు. ఇకపోతే అంబేద్కర్ తన సిద్ధాంత సారాన్నంతా కులనిర్మూలన మీద కేంద్రీకృతం చేశారు. హిందూ మతసారాన్ని ఆయన కులవాదంగా అర్థం చేసుకున్నారు. భారతదేశానికి రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినా సాంఘిక బానిసత్వం పోనిదే భారతదేశానికి విముక్తి లేదని ఆయన సిద్ధాంతీకరించారు. నిజానికి రాజ్యాంగకర్త ఆలోచనలు భారత సమాజానికి పునాదులు. పునాదులు మరిచి రాజకీయప్రచార ఆర్భాటంతో విధ్వంసాన్ని నిర్మాణాత్మకంగా ప్రచారం చేసుకున్నంత మాత్రాన ప్రజలునమ్మరు. విద్య పెరిగే కొద్దీరాజ్యాంగ సూత్రాలు అర్థమయ్యేకొద్దీ, స్త్రీలలో చైతన్యం పెరిగే కొలదీ, వాగ్దానాలని, నినాదాలను ప్రజలు నమ్మరు. మతాధిపత్యం ఎంత ప్రమాదమో కులాధిపత్యం అంతేప్రమాదం. మతాధి పత్యం, కులాధిపత్యం కంటే ఇప్పుడు కార్పొరేట్ ఆధిపత్యం భారతదేశాన్ని కుదిపివేస్తుంది. కార్పొరేట్‌ల మూలసూత్రం రిజర్వేషన్‌లను రద్దుచేయడం. భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులలో ప్రధానమైనవి విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ పొందడం. ముఖ్యంగా సంక్షేమం అనేది ప్రభుత్వానికి కట్టే పన్ను నుండి పేదల అభ్యున్నతికి ఉపయోగపడేది. నల్లడబ్బు, భూస్వాములు, బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులు భారతదేశంలో పన్నుకట్టడం లేదు. పన్ను కడుతున్నది మధ్యతరగతిప్రజలు, ఉద్యోగస్తులు. ఉద్యోగ వ్యవస్థనే రద్దు చేశాక ప్రభుత్వానికి ఆదాయం ఎక్కడ నుండి వస్తుంది అని అంబేద్కర్ ప్రశ్నించారు. నిజానికి కార్పొరేట్ వ్యవస్థకు బానిసత్వం, ఎవరు గెలుస్తారన్నది ముఖ్యంకాదు. పేదరిక నిర్మూలన, అస్పృశ్యతా నిర్మూలన, ఉత్పత్తి పెంపుదలకు రాబోయే ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తూనే భారత రాజ్యాంగ పరిరక్షణకు నిజాయితీగా కట్టుబడి ఉన్నప్పుడే దేశం ప్రపంచదేశాల పంక్తిలో తలఎత్తుకొని నిలబడగలుగుతుంది. ●

# ప్రైవేటు రాకెట్ 'అగ్నిబాణ్' ప్రయోగం మళ్లీ వాయిదా

### శ్రీహరికోటలో అసలేం జరుగుతోంది? అగ్నికుల్ కాస్మోస్ ప్రయోగానికి అడుగడుగునా అడ్డంకులు

#### ఇస్రో వరమిచ్చినా ఎగరని రాకెట్


శ్రీహరికోటలోని సముద్రతీరం వద్ద లాంచ్‌ప్యాడ్‌పై అగ్నిబాణ్ రాకెట్, ఇస్రో శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), మే 28 ప్రభాతవార్త:** అంతరిక్షంలోకి అలవోకగా అతిపెద్ద రాకెట్లను సైతం చేరవేస్తున్న సమయాన ఒక చిన్న రాకెట్ శాస్త్రవేత్తలను ముప్పుతిప్పలు పెడుతోంది. అయితే ఇది భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తయారు చేసినది కాదు. అయినప్పటికీ మన అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలోనే జరపాల్సి ఉంది.ఇందుకోసం షార్‌లో చెన్నైకి చెందిన అగ్నికుల్ కాస్మోస్ స్టార్టప్ వారు ఒక మినీ ప్రయోగ వేదికను నిర్మించుకున్నారు. అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగాలలో ఇటీవల ప్రైవేటు భాగస్వామ్యం పెరిగింది. హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్‌వారు మన శ్రీహరికోట నుంచి విక్రమ్-ఎస్ పేరుతో మినీ రాకెట్‌ను విజయ వంతంగా ప్రయోగించగలిగారు. ఆ స్ఫూర్తితో తమిళనాడుకు చెందిన అగ్నికుల్ కాస్మోస్ స్టార్టప్ సంస్థ 2022నవంబర్‌లో తాము రూపొందించే అగ్నికుల్ ప్రయోగం కోసం ఇస్రోతో ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్నడూ లేనివిధంగా శ్రీహరికోటలోని ఒక ప్రైవేటుసంస్థకు ఇస్రో స్థలం కేటాయించింది. బంగాళాఖాతం తీరంలో అగ్నికుల్ కాస్మోస్ వారు సొంతంగా మినీ ప్రయోగ వేదికను నిర్మించుకున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ స్వయంగా దీన్ని ప్రారంభించారు. అయితే దాదాపు 20 నెలలుగా ఇక్కడి నుంచి రాకెట్ ప్రయోగం జరగలేదు. పలుమార్లు ఏర్పాట్లు చేయడం, ఇస్రో పెద్దలు సైతం షార్‌కు చేరుకొని ప్రైవేటు సంస్థకు సహకరించడం వంటి సంఘటనలు జరిగాయి. చివరి నిమిషాల్లో చివరి క్షణాల్లో ఈ రాకెట్ ప్రయోగం నిలిచిపోవడం ఇప్పటికి నాలుగుసార్లు జరిగింది. తాజాగా మంగళవారం ఉదయం 5.45 గంటలకు రాకెట్ ప్రయోగం జరపడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, పలువురు సీనియర్ శాస్త్రవేత్తలు, కాస్మోస్ సంస్థ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ త్రీడీ ప్రింటెడ్ సింగిల్ పీస్ సెమీ క్రయోజెనిక్ రాకెట్ నింగికి ఎగిరితే భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో ఘట్టానికి చేరువవుతుందని అంతా ఆశిస్తున్న సమయాన ప్రయోగం వాయిదా పడింది. అప్పటిదాకా లైవ్‌లో ప్రసారం చేస్తున్న దూరదర్శన్ కూడా ఈ కార్యక్రమం నిలిపి వేసింది. ప్రస్తుతానికి ప్రయోగం వాయిదా పడిందని, మళ్లీ ఎప్పుడు జరుపుతామన్నది త్వరలోనే చెబుతామని అనంతరం ప్రకటించారు. ఈ అగ్నిబాణ్ రాకెట్ చెప్పుకోవడానికి చిన్నదే అయినప్పటికీ అంతరిక్షంలోని 700 కిలోమీటర్ల దాకా ప్రయాణించి అక్కడి వాతావరణ పరిస్థితులను శాస్త్రవేత్తలకు సమాచారం అందించే సామర్థ్యం కలిగి ఉంది. లో ఎర్త్ ఆర్బిట్‌లో 300 కిలోల బరువు కలిగిన ఉపగ్రహాలను ప్రవేశపెట్టగలిగిన సామర్థ్యాన్ని ఇటువంటి మినీ రాకెట్ల ద్వారా ఇస్రో కూడా ప్రయోగించ తలపెట్టింది. అంతకు ముందు ఈ పరిశోధనలు, ప్రైవేటు ప్రయోగాలు విజయవం తమైతే భవిష్యత్తులో ఎంతో మేలవుతుందని ఇస్రో పెద్దలు గుర్తించి అగ్నిబాణ్‌కు అన్నివిధాలా సహకరించారు. అయితే కారణం ఏదో కాని ఈ ప్రయోగం ఎప్పటికప్పుడు వాయిదా పడటం, శాస్త్రవేత్తలను కూడా నిరుత్సాహపరుస్తోంది. 18 మీటర్ల పొడవు, 1.3 మీటర్ల వెడల్పుతో నిర్మిం చిన ఈ రాకెట్ పదేపదే వాయిదా పడటంతో ఖచ్చితమైన కారణాలపై పలు విధాలుగా విశ్లేషి స్తున్నారు. ప్రైవేటు పెట్టుబడుల కోసం భారత దేశం తన అంతరిక్ష రంగాన్ని ఎప్పటికప్పుడు అభివృద్ధి చేస్తున్న సమయాన మళ్లీ మిలియన్ డాలర్ల మార్కెట్‌కు దారులు తెరిచే ఇటువంటి ప్రయోగాలు పదేపదే జరగాల్సిన అవసరాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు.

# చొరబాట్లతో తగ్గిపోతున్న గిరిజన జనాభా

### జార్ఖండ్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ



**రాంచీ, మే 28:** చొరబాట్లకారణంగానే జార్ఖండ్‌లో గిరిజన జనాభా తగ్గిపోతోందని, సంథాల్ పరగణాల్లో మరింత ఎక్కువ తగ్గుతోందని ప్రధాని మోడీ ఆందోళన వ్యక్తంచేసారు. జార్ఖండ్‌లోని జెఎంఎం ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చొరబాటుదారులకు మద్దతిస్తోందని వారంతా భూఆక్రమణలు చేస్తూ మహిళలను సమస్యల్లోకి నెట్టివేస్తున్నారన్నారు. దుంకాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న మోడీ మాట్లాడుతూ జెఎంఎం కాంగ్రెస్ రెండూ కూడా రాష్ట్రాన్ని లూటీచేస్తున్నాయని, అవినీతికి వ్యతిరేకంగా మరింత కట్టుదిట్టంగా పనిచేస్తామన్నారు. జూన్4వ తేదీ తర్వాత అవినీతి నేతల భరతం పట్టేస్తామని మోడీ ప్రకటించారు. జార్ఖండ్‌లో చొరబాటు దారులనుంచి సంక్షోభం పెరుగుతోందని, సంథాల్ పరగణాల్లో ఈ సవాల్ మరింతగా ఉందన్నారు. అనేక ప్రాంతాల్లో గిరిజన జనాభా వేగంగా తగ్గిపోతోందని, చొరబాటుదారులు పెరిగిపోతున్నారన్నారు. గిరిజన భూములను వీరు లాక్కుంటున్నారని, గిరిజన తల్లులే చొర బాటు దారుల టార్గెట్ అన్నారు. వారిభద్రత, రక్షణ ఇపుడు సమస్యాత్మకంగా మారిందన్నారు. వారి జీవితాలను కూడా పణంగా పెడుతున్నారని ఆందోళనవ్యక్తంచేసారు. 2022లో జరిగిన సంఘటనలను మోడీప్రస్తావిస్తూ గిరిజన పుత్రికలను 50 ముక్కలుగాచేసి చంపేసారని, అంతటితో ఆగకుండా వారిని సజీవదహనం చేసారని ఒకరి నాలుకను కోసేసారని వీరంతా ఎవరని, జెఎంఎం ప్రభుత్వం ఎందుకు వీరికి మద్దతిస్తోందనిప్రధాని ప్రశ్నించారు. జార్ఖండ నుంచే లవ్‌జీహాద్ ప్రారంభం అయిందన్నారు. మతపరమైన రాజకీయాలకు జెఎంఎం ప్రాధాన్యం ఇస్తోందని, బ్రిటిష్ హయాం నుంచి ఆదివారం శెలవుదినంగా వస్తోందని, ఒక్క జార్ఖండ్‌లో మాత్రమే శెలవును శుక్రవారానికి మార్చారని ఆశ్చర్యం వ్యక్తంచేసారు. ఆదివారం హిందువులకు కేటాయించింది కాదని, క్రైస్తవ మతం కోసమని రెండుమూడొందల ఏళ్లనుంచి ఆదివారం శెలవుకొనసాగుతోందని, ఇపుడు జెఎంఎం క్రైస్తవులకు వ్యతిరేకంగా కూడా పోరాడుతోందని ఆయన గుర్తుచేసారు. 2014కు ముందు కుంభకోణాలు మామూలయి పోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వం 24 గంటలు దోపిడీలోనే పాలుపంచుకుందని, మోడీ అధికారంలోకి రావడంతోనే మొత్తం నిలిచిందని ప్రధాని పేర్కొన్నారు. గిరిజన పుత్రిక అయిన ద్రౌపది ముర్మును ఓడించేందుకు ఇండియా కూటమి శతవిధాలా ప్రయత్నించిందన్నారు. గడచిన పదేళ్లలో సాధించిన అభివృద్ధికంటే రానున్న ఐదేళ్లలో మరింతగా అభివృద్ధి జరుగుతుందని మోడీ హామీ ఇచ్చారు.

# త్వరలో యుఎస్ వాయుసేనలోకి బి-21 రైడర్ స్టెల్త్ బాంబర్

### అగ్రరాజ్య రక్షణకు 'వెన్నెముక'!



**వాషింగ్టన్, మే 28:** ఓవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరోవైపు పశ్చిమాసియాలో ఇజ్రాయెల్- హమాస్ పోరు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఈ ఘర్షణల్లో అణుబాంబు బెదరింపులు తరచూ వినిపిస్తున్నాయి. తమ ఉనికికి ప్రమాదం తలెత్తితే అణ్వస్త్రాల ప్రయోగానికి ఏమాత్రం వెనకాబోమని అటు రష్యా.. ఇటు ఇరాన్ హెచ్చరిస్తున్నాయి. మరోవైపు ఈ రెండు యుద్ధాల్లో అమెరికా తమ మిత్రపక్షాలవైపు గట్టిగా నిలబడుతోంది. ఈ తరుణంలో అగ్రరాజ్యం ఇటీవల ఓ అత్యాధునిక యుద్ధ విమానానికి సంబంధించిన ఫొటోలను విడుదల చేసింది. అణ్వస్త్ర సామర్థ్యం ఉన్న బి-21 రైడర్ యుద్ధ విమానాన్ని ప్రయోగాత్మకంగా నవంబర్ 2023లో తొలిసారి పరీక్షించారు. తాజాగా దాని ఫొటోలు బయటకు వచ్చాయి. కాలిఫోర్నియాలో ఎడ్వర్డ్స్ వైమానిక స్థావరంలో పరీక్షిస్తున్నప్పుడు తీసిన చిత్రాలవి. రాడార్ సహా శత్రుదేశాల అత్యాధునిక సాంకేతికతకు సైతం చిక్కకుండా ఎగరగలిగే 'స్టెల్త్ బాంబర్' కావడం విశేషం. అమెరికా వాయుసేనకు వెన్నెముకగా, ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన యుద్ధ విమానంగా దీన్ని అభివర్ణిస్తుండడం గమనార్హం. వచ్చే యేడాది ఇది విధుల్లోకి చేరుతుందని అంచనా వేస్తున్నారు. డిజైన్ చేసేటప్పుడు నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగానే బి-21 రైడర్ పని చేస్తోందని ఇటీవల సెనేట్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ కమిటీ ముందు అమెరికా రక్షణ శాఖ ఉన్నతాధికారి ఆండ్రూ హంటర్ వెల్లడించారు. ప్రస్తుతానికి ప్రయోగాత్మకపరీక్షలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు విమానం ఎన్నిసార్లు, ఎంత సమయం గాల్లో ఎగిరింది? ఇంకా ఎన్నిసార్లు పరీక్షిస్తారనే విషయాలను మాత్రం గోప్యంగా ఉంచారు. ఇది సాధారణ పేలుడు పదార్థాలతోపాటు అణ్వస్త్రా లను సైతం మోసుకెళ్లేలా రూపొందించారు. దక్షిణ డకోటాలోని ఎల్స్‌వర్త్ వైమానిక స్థావరంలో వీటిని ఉంచనున్నారు.మిస్సౌరీలోని వైట్‌మైన్, టెక్సాస్‌లోని డైస్ వైమానిక స్థావరాలు బ్యాకప్ కేంద్రాలుగా ఉండనున్నాయి. మొత్తం 100 విమానాలను ఉత్పత్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అమెరికా వాయుసేన అధికారులు వెల్లడించారు.

ప్రస్తుతానికి ఆరు తయారీదశలో ఉన్నాయన్నారు. వీటిని అమెరికా సహా మిత్రదేశాల రక్షణలోనూ ఉపయోగిస్తామని తెలిపారు. వీటి తయారీని నార్త్‌రాప్ అనేసంస్థకు అప్పగిం చారు. తొలి ఐదువిమానాలనుఎలాంటి లాభాపేక్షలేకుండా అందించనున్నట్లు ఈ కంపెనీ వెల్లడించింది.


# కేజ్రీవాల్ పిటిషన్ అత్యవసర విచారణకు సుప్రీంనో..



**న్యూఢిల్లీ,మే 28:** ఎన్నికల ప్రచారం నేపథ్యంలో మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ పిటిషన్‌పై అత్యవసర విచారణకు వెకేషన్ బెంచ్ తిరస్కరించింది. ఈకేసుపై ఇప్పటికే చర్చలుజరిగాయని, ప్రస్తుతం తీర్పు రిజర్వులో ఉందని బెంచ్ స్పష్టం చేసింది. కేసు లిస్టింగ్‌కు సంబంధించినతదుపరి చర్యలపై చీఫ్‌జస్టిస్ నిర్ణయం తీసుకుంటారని వివరించింది. కేజ్రీవాల్ తరపు న్యాయవాది వేసిన పిటిషన్‌ను వెకేషన్ బెంచ్ విచారించింది. గత వారం మధ్యంతర బెయిల్ మంజూరుచేసిన బెంచ్ అత్యవసర విచారణగురించి ఎందుకు ప్రస్తావించలేదని కేజ్రీవాల్ తరపు న్యాయవాది సంఘ్వీని ప్రశ్నించింది. కేజ్రీవాల్ తన పిటిషన్‌లో బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించిన ముఖ్యమైన పరీక్షలుచేయించుకోడానికి మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజులపాటు పొడిగించాలని కోరారు. మద్యం కుంభకోణం కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసారు. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం నిర్వహించుకునేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు. దీనితో సర్వోన్నత న్యాయస్థానం మే 10న మధ్యంతర బెయిల్ ఇచ్చింది. జూన్2వ తేదీ ఆయన లొంగిపోయి జైలుకు వెళ్లాలని ఆదేశించింది.

# కేదార్‌నాథ్ ఆలయంలో కొనసాగుతోన్న భక్తుల రద్దీ

## 18 రోజుల్లో 5 లక్షల మందికిపైగా దర్శనం



**డెహ్రాడూన్, మే 28:** ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్ ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. చార్‌ధామ్ యాత్రలో భాగంగా ఆలయ ద్వారాలు తెరిచిన నాటి నుంచి ఇప్పటి వరకు 5 లక్షల మందికిపైగా భక్తులు బాబా కేదార్‌నాథ్‌ను దర్శించుకున్నారు. చార్‌ధామ్ యాత్రలో భాగంగా ఈ నెల 10న కేదార్‌నాథ్ ఆలయ తలుపులు తెరిచిన విషయం తెలిసిందే. ఆలయం తెరిచిన 18 రోజుల వ్యవధిలో 5,09,688 మంది భక్తులు బాబా కేదార్‌ను దర్శించుకున్నారు. మరోవైపు భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. యాత్ర ఏర్పాట్లను రుద్రప్రయాగ్ జిల్లా మేజిస్ట్రేట్ సౌరభ్ గహర్వార్ నిరంతరం సమీక్షిస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయాలని సంబంధిత అధికారులందరినీ ఆదేశించారు. పంచకేదార్‌లోని ప్రధాన క్షేత్రమైన కేదార్‌నాథ్ ధామ్ ద్వారాలకు అక్షయ తృతీయ సందర్భంగా ఈ నెల 10న తెరిచిన విషయం తెలిసిందే. ఆలయ ప్రారంభోత్సవం రోజునే రికార్డు స్థాయిలో 29,030 మంది భక్తులు బాబా కేదార్ దర్శనం చేసుకున్నారు. అప్పటి నుంచి వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు చార్‌ధామ్ యాత్రకు తరలివెళ్తుండటంతో రవాణా సదుపాయాలకు ఇబ్బందులు తలెత్తున్నాయి. దీంతో ఉత్తరాఖండ్ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. చార్‌ధామ్ యాత్రకు వెళ్లాలనుకునే భక్తులు తప్పనిసరిగా ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని స్పష్టం చేసింది. రిజిస్ట్రేషన్ తేదీ కన్నా ముందుగా ప్రయాణం పెట్టుకోవద్దని కోరింది. రిజిస్ట్రేషన్ లేని భక్తులకు యాత్రకు అనుమతించబోమని స్పష్టం చేసింది.

# ఎవరెస్ట్ పర్వతారోహకుడు బన్సీలాల్ మృతి

**ఖాట్మండు, మే 28:** ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించేందుకువెళ్లిన బన్సీలాల్ అనే భారతీయుడు ఖాట్మండులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. లాల్‌మృతికి గల అసలు కారణాలు వెల్లడి కావాల్సి ఉంది. మౌంట్ ఎవరెస్ట్‌నుంచి లాల్‌ను విమానం ద్వారా ఖాట్మండుకు తెచ్చినట్లు పర్వతారోహణవిభాగం,



రాకేష్ గురుంగ్ తెలిపారు. పర్వతారోహణలో బన్సీలాల్‌కు తీవ్రస్థాయి అనారోగ్యసమస్యలు తలెత్తడంతో ఆయన్ను ఎయిర్‌లిఫ్ట్‌చేసామని పెంబా షెర్పా తెలిపారు. బన్సీలాల్ మృతితో ఈఏడాది ఇప్పటివరకూ ఎవరెస్ట్ పర్వతారోహకుల్లో మొత్తం ఐదుగురు చనిపోయారు. ఇప్పటికీ మరో ముగ్గురు పర్వతారోహకుల ఆచూకీ తెలియరాలేదు. మృతిచెందిన పర్వతారోహకులను గుర్తించారు. నేపాల్‌కు చెందిన బస్తాకోటి బినోద్ బాబు(37), మంగోలియాకు చెందిన ఉసుక్ జర్గాల్ త్సెడెన్దాంబా(53), ప్యూరెతెరేన్ ఎల్‌ఖాగవిజావ్(31) కెన్యా పర్వతారోహకుడు జోషుడా చెర్యూయోత్ కిరుయి కూడా ఉన్నారు. మరో ముగ్గురు పర్వతారోహకులు మృతి చెంది ఉంటారని భావిస్తున్నారు. వారు బ్రిటిష్ జాతీయులు. డేనియల్ పాల్ పాటర్‌సన్(40), పాస్ టెంజీ షెర్పా23, నవాంగ్‌షెర్పా 44 ఏళ్ల వయసు వారని పర్వతారోహణచీఫ్ తెలిపారు. రొమేనియాకు చెందిన గ్యాబ్రియేల్ వియోరెల్ టాబారా(48) మూడో శిబిరంలో చనిపోయారు. ప్రపంచంలోని నాలుగో ఎత్తయిన పర్వతాన్నిఅధిరోహిస్తూ ఆయన చనిపోయాడు. ఈ పర్వతానికి ఎవరెస్ట్ పర్వతానికి వెళ్లే మార్గం కూడా ఒకటేనని ఖాట్మండు పర్వతారోహణ పర్యాటక విభాగంవెల్లడించింది. కాగా గత ఏడాది పర్వతారోహకులు సుమారు 18 మందివరకూ మరణించారు. ఈ మరణాలన్నీ ఎవరెస్ట్ సమీపంలో ఎనిమిదివేల మీటర్ల ఎత్తుపరిధిలోనే ఉన్నాయి. దీన్నే డెత్‌జోన్‌గా భావిస్తారు. ఇక్కడ ఆక్సిజన్‌స్థాయి తక్కువగాను, ప్రతికూల వాతావరణంతో ఉంటుంది. అనారోగ్యం ముప్పు పెరుగుతుంది. ప్రపంచంలో ఎత్తైన తొలి పది పర్వతాల్లో ఎనిమిది నేపాల్ లోనే ఉన్నాయి. ఈ ఏడాది 900 మందికి నేపాల్‌ప్రభుత్వం అనుమతులిచ్చింది. వీరిలో 419 మంది ఎవరెస్ట్‌కోసం దరఖాస్తుచేస్తే ఇప్పటికే అనేకమంది పర్వతారోహకులు షెర్పాలు ఈ శిఖరం అధిరోహించారు. మరోవైపు చైనాకూడా టిబెట్ మార్గం మీదుగా ఈ ఏడాది అనుమతులిస్తోంది.

# 'పోల్' పదనిసలు


మంగళవారం కేంద్రహోంమంత్రి అమిత్‌షాను కలిసిన సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు నరద్‌రాయ్, ఎస్‌బిఎస్‌పి నాయకుడు రాజ్‌బర్‌లు

## బెంగాల్‌లో మెజార్టీ సీట్లు మావే: ప్రధాని మోడీ



**కోల్‌కత్తా, మే 28:** బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ మనుగడకోసం పాకులాడుతోందని, గతఅసెంబ్లీ ఎన్నికల్లో కూడా స్పష్టం అయిందని, తమకు మూడే సీట్లుఉన్నాయని, బెంగాల్‌ప్రజలు మమ్మల్ని మూడునుంచి 80 సీట్లకు పెంచారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లోను, ఈసారి పార్లమెంటు ఎన్నికల్లోకూడా బెంగాల్‌ప్రజలు ఎంతో ఆదరించారని, బిజెపికి దేశంలోనే మంచి పనితీరుచూపించిన రాష్ట్రంగా బెంగాల్ నిలుస్తుందని, ఈరాష్ట్రంలో బిజెపి ఈసారి మెజార్టీసీట్లు సాధిస్తుందని మోడీ ధీమా వ్యక్తం చేసారు. 2019 ఎన్నికల్లో బిజెపి పటిష్టం అయిందని, టిఎంసికి పట్టున్న ప్రాంతాల్లో కూడా బిజెపి జెండా ఎగురవేసామన్నారు. అక్కడ అధికార టిఎంసి 22 స్థానాలు సాధిస్తే మేం రెండోస్థానంలో నిలిచి 18స్థానాలు గెలిచామని మోడీ అన్నారు. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో కూడా పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు వన్‌సైడ్ అవుతాయని ప్రజలు బిజెపిని ప్రజలు ఆశీర్వదిస్తారని చెప్పారు. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం జారీ చేసిన అన్ని ఒబిసి సర్టిఫికేట్లను రద్దుచేయాలని హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులను పరిగణనలోనికి తీసుకుని మోడీ టిఎంసి ప్రభుత్వంపై మండిపడ్డారు. అలాగే కాంగ్రెస్ పార్టీపైనా నిప్పులు చెరిగారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడాన్ని ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. రాజ్యాంగం ఇలాంటి రిజర్వేషన్లను అనుమతించలేదన్నారు. కోర్టు ఉత్తర్వులను పాటించని మమతా బెనర్జీ వ్యాఖ్యలను తప్పుపట్టిన మోడీ న్యాయవ్యవస్థను కూడా వారు తప్పుపడుతున్నారని ఆరోపించారు. మైనార్టీలకు రిజర్వేషన్లు ఇవ్వడం అనేక పాపాన్ని మొదట ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించారని, సుప్రీం కోర్టు, హైకోర్టులు వీటిని తిరస్కరించాయని, రాజ్యాంగం అనుమతించదని కోర్టులు కొట్టివేసాయన్నారు. ఇపుడు తెరవెనుక కసరత్తులు చేస్తూ అన్ని తెగల ముస్లింలను కూడా ఒబిసి కేటగిరీలోకి తీసుకువచ్చే కుతంత్రాలు చేస్తున్నారన్నారు. హైకోర్టు తీర్పు వచ్చినతర్వాత వారు ఎంత కుట్రలు చేస్తున్నారో తెలిసిందన్నారు. ఇది కేవలం ఓటు బ్యాంకు రాజకీయం మాత్రమేనని ఇపుడు విపక్షాలు న్యాయవ్యవస్థను సైతం విమర్శించే స్థాయికి వెళ్లాయని ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనా సరే మేం కోర్టు ఉత్తర్వులు సైతం పట్టించుకోమని విపక్షనేతలు చెపుతున్నారని, ఈపరిస్థితులను పరిణామాలను బిజెపి ఎన్డీయే ఎంతమాత్రం అంగీకరిం చబోదని మోడీ అన్నారు. ఆరువిడతల లోక్ సభ ఎన్నికలు పూర్తి అయ్యాయి. తుదివిడత ఎన్నికలు 57 నియోజకవర్గాలకు ఎనిమిది రాష్ట్రాలు కేంద్ర పాలితప్రాంతాల్లో జరుగనున్నాయి. ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదీ వెల్లడి అవుతాయి.

## రిజర్వేషన్లపై 50% పరిమితులు ఎత్తివేస్తాం

### ఉత్తరప్రదేశ్ ఎన్నికల ర్యాలీల్లో రాహుల్ గాంధీ



**లక్నో,మే 28:** ఇండియా కూటమి అధికారంలోకి రాగానే రిజర్వేషన్లపై ఉన్న 50శాతం పరిమితిని తొలగిస్తామని ఎఐసిసి నేత రాహుల్ గాంధీ ప్రకటించారు. ఏడో విడత ఎన్నికలకోసం ఆయన ఉత్తరప్రదేశ్‌లో విస్తృతప్రచారం నిర్వహించారు.చ ఎన్కిల ర్యాలీల్లో మాట్లాడుతూ ఇండియా కూటమి రాజ్యాంగంవైపు ఉంటే మరోవైపు రాజ్యాంగాన్నే రద్దుచేసేందుకు మరోవైపు కుట్రలు జరుగుతున్నాయన్నారు. తమ కూటమి రాజ్యాంగపరిరక్షణకే కట్టుబడి ఉందన్నారు. సమాజ్‌వాది పార్టీచీఫ్ అఖిలేష్‌యాదవ్ కూడా ఈ ర్యాలీలోపాల్గొన్నారు. తాను భగవంతుడు పంపిస్తే వచ్చానని చెపుతున్న మోడీ కేవలం ఆదానికి సాయం చేసేందుకే పంపించినట్లున్నారని, నిరుపేదలకు సేవచేసేందుకు కాదని అన్నారు. రిజర్వేషన్లపరిమితిని ఎత్తివేసి గిరిజనులు,దళితులకు ఎంతమేరకు అవసరమో అంతమేరకు పొడిగిస్తామని, ఒబిసి,నిరుపేదలకు మరింత మేలు చేకూరేవిధంగా రిజర్వేషన్లు అమలవుతాయన్నారు. బిజెపినేతలు రిజర్వేషన్‌హక్కులు దళితులు, గిరిజనులు, ఒబిసిలనుంచి లాగేసుకోవాలనిచూస్తున్నారని అయితే ఇండియా కూటమి అధికారంలోకి వస్తే 50శాతం రిజర్వేషన్‌పరిమితులను సడలిస్తామని అన్నారు. న్యాయస్థానాలు 50శాతం రిజర్వేషన్ పరిమితులు విధించాయని రాజ్యాంగబద్ధంగా తాము దళితులు, ఒబిసిలు, గిరిజనులు, నిరుపేదలకు ఎంతమేర అవసరమో అంతమేరకు సడలిస్తామని అన్నారు. ఈ ఎన్నికలు రాజ్యాంగపరిరక్షణకు నిర్దేశించినవని, బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లు మార్పు చేయాలని చేస్తున్న కుట్రలను తిప్పికొడతామన్నారు. రాజ్యాంగమే గిరిజనులు, దళితులు, అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాయని, జల్, జంగిల్‌జమీన్ హక్కులు కూడా కల్పించిందన్నారు. 400సీట్లకుపైగా గెలుస్తామని చెపుతున్న ఎన్డీయే కూటమి రాజ్యాంగాన్ని మార్చేయాలనిచూస్తున్నదని అన్నారు. బిజెపికి 150 సీట్లకు మించి రావని ఆయన జోస్యం చెప్పారు. గడచినపదేళ్లలో నిరుద్యోగం ప్రభలిపోయిందని, రెండుకోట్ల ఉద్యోగాలిస్తామని నిరుద్యోగులను వంచిందని రాహుల్ దుయ్యబట్టారు. ఉపాధి లేకనే గిరిజనులు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారని, రైతులకు గిట్టుబాటుధరలు లభించడంలేదన్నారు. రైతులకు రుణమాఫీకి ముందుకరాని ఎన్డీయే సర్కారు 22 మంది సంపన్నులకు మాత్రం 16 లక్షలకోట్లరుణాలు రద్దుచేసిందన్నారు. పెసా చట్టం తెచ్చి మీహక్కులను పరిరక్షించామని, భూసేకరణ, గిరిజన బిల్లులతో మీకు హక్కుల పునరుద్ధరణ చేసామన్నారు. ప్రతి కుటుంబంలోని ఒక మహిళకు సాలీనా లక్షరూపాయలు ఇచ్చి వారిని పేదరికంనుంచి విముక్తికల్పిస్తామన్నారు. యువపట్టభద్రులకోసం పెహ్లీ నౌకరీ పక్కీ పథకం తెస్తున్నామన్నారు. ప్రతి యువకుడికి శిక్షణ ఇచ్చి వారికి లక్ష రూపాయలు సాలీనా భృతి కూడా కల్పిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే 30 లక్షల ప్రభుత్వ ఖాళీలను భర్తీచేస్తామన్నారు. ఆశా, అంగన్‌వాడీ వర్కర్లవేతనాల పెంపుతోపాటు ఎంఎన్‌రేగా వేతనాలు కూడా రోజుకు 400కి పెంచుతామన్నారు. కాంట్రాక్టు వ్యవస్థను ప్రవేశపెట్టి యువతను వెట్టికార్మికులుగా మార్చివేసిందన్నారు. ఈ వ్యవస్థను రద్దుచేసి యువతకు శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తామని రాహుల్ అన్నారు. అంతేకాకుండా రైతుల గిట్టుబాటుధరలకోసం ఎంఎస్‌పికి చట్టభద్దత కల్పిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు.

## ఒడిశాలో అధిక సీట్లు ఖాయం: అమిత్‌షా



**భువనేశ్వర్, మే 28:** ఒడిశాలో ఈసారి బీజేపీ అధిక స్థానాలు గెలుచుకుంటుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. రాష్ట్రంలో 17 లోక్‌సభ, 75 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయం సాధిస్తామని చెప్పారు. మంగళవారం భద్రక్ లోక్‌సభ నియోజక వర్గం పరిధిలోని చాంద్‌బలిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా పాల్గొని మాట్లాడారు. జైన్ 4 తర్వాత నవీన్ బాబు సీఎంగా ఉండరన్నారు. 25 ఏళ్ల తరబడి ఒడిశాకు ఒడియా భాష సంస్కృతి, సంప్రదాయాలు తెలిసిన కొత్త వ్యక్తి సీఎంగా రాబోతున్నారన్నారు. ప్రస్తుతం తమిళ్‌బాబు (రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వీకే పాండియన్) తెర వెనుక ఉండి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన యువత ఉపాధికోసం ఇక్కడే పరిశ్రమలు స్థాపిస్తామని హామీ ఇచ్చారు.

29-5p6exHMNWJQE.qxd:29-5p6exHMNWJQE.qxd 1/1/02 6:53 AM Page 1



# టీ స్టాల్స్‌లో ప్లాస్టిక్ గ్లాసులు వినియోగిస్తే కఠిన చర్యలు



పారిశుధ్య యంత్రాంగానికి సూచనలిస్తున్న శానిటరీ అధికారి దుర్గాప్రసాద్

**జగ్గయ్యపేట, మే 28, ప్రభాతవార్త :** పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల అమ్మకాలు, టీ స్టాల్స్‌లో ప్లాస్టిక్ గ్లాసుల వినియోగించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని శానిటరీ అధికారి కొండూరి దుర్గాప్రసాద్ హెచ్చరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ మల్లేశ్వరరావు ఆదేశాలతో ఏర్పాటుచేసిన శానిటరీ విభాగ సమీక్షా సమావేశంలో సిబ్బందితోపాటు టీ స్టాల్స్ నిర్వాహకులు, టీ అమ్మకం దారులతో చరి ్చంచారు. టీ స్టాల్స్‌లో గాజు గ్లాసులు, పింగాణీ గ్లాసులు మాత్రమే వినియోగించాలన్నారు. టీ గ్లాసులను ఎప్పటికప్పుడు వేడి నీటితో శుభ్రపర్చాలని, పరిశుభ్ర వాతావరణంలోనే టీ స్టాల్స్ నిర్వహించాలని సూచించారు. ప్లాస్టిక్ సంచులు, కవర్లలో టీలు పోయకూడదని, టీ, కాఫీలను కేవలం పాస్కులలోనే అనుమతించాలన్నారు.

జగ్గయ్యపేట పట్టణశివారులోని ఆటోనగర్, మండల పరిధిలోని షేర్‌మహ్మద్‌పేట ఎస్‌సి కాలనీలు అంధకారంలో ఉన్నాయి. మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు కరెంటు సరఫరా లేకపోవటంతో నివాశితులు అల్లాడుతున్నారు. ఫోన్‌చేసినా సిబ్బంది స్పందన లేదని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. అలాగే గ్రామంలోని మోడల్‌కాలనీ వాసులు మంచినీరు లేక అల్లాడుతున్నారని, వాటర్ ట్యాంకర్ ఉన్నప్పటికి నీటిని సక్రమంగా సరఫరా చెయ్యటంలేదని, గ్రామానికి సర్పంచ్ లేకపోవటం వలన, పంచాయితీ అధికారులు జవాబుదారిగా వ్యవహరించకపోవటం వలన సమస్యలు పెరిగిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు.

# లెక్క తేల్చడానికి కట్టుదిట్టంగా ఏర్పాట్లు

## ఏలూరు,భీమవరంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం

## 14 అసెంబ్లీ, 2 ఎంపి స్థానాలకు కౌంటింగ్

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** ఓట్ల లెక్కింపునకు రెండు జిల్లాల్లోను ఏర్పాట్లను ముమ్మరం చేసారు. ఏలూరు కలెక్టర్ ప్రశన్న వెంకటేష్, భీమవరం కలెక్టర్ సుమిత్ కుమార్ ఇందుకోసం అవసరమైన శిక్షణ సిబ్బందికి అందించారు.జూన్ 4వ జరిగే కౌంటింగ్‌లో భీమవరంలో విష్ణుకాలేజ్ నందు ఆచంట, పాలకొల్లు, నరసాపురం, తణుకు నియోజకవర్గాల లెక్కింపు ఎస్ ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో భీమవరం, ఉండి, తాడేపల్లిగుడెం నియోజకవర్గాల ఓట్ల లెక్కింపునకు రంగం సిద్ధమైంది.ఉదయం 5 గంటల నుంచి కౌంటింగ్ సిబ్బందికి టేబుల్స్ కేటాయించడం, ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుంది. 7 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కిస్తారు.14 టేబుల్స్ ఏర్పాటు చేశారు.ఓట్ల లెక్కింపు కేంద్రంలోనికి ఏలాంటి సెల్‌ఫోన్‌లు అనుమతించరు.ఏలూరు జిల్లాలో 1000 మంది సిబ్బందితో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడతారు.సర్.సిఆర్‌రెడ్డి కళాశాలలో ఇందు కోసం ఏర్పాటు చేశారు.దెందులూరు నియోజక వర్గానికి సంబంధించి స్ట్రాంగ్ రూమ్‌లను జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి పరిశీలించారు. ఏలూరు రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఓట్ల లెక్కింపు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.కలెక్టర్,జాయింట్ కలెక్టర్‌తో పాటు ఎం.సూర్యతేజ,డి.పుష్పమణి పాల్గొన్నారు.14 టేబుల్స్ ఏర్పాటుచేసి ఓట్ల సంఖ్యను బట్టి 16నుండి 21 రౌండ్‌లు కౌంటింగ్ ఉంటుందని అభిప్రాయపడ్డారు. కేంద్ర ఎన్నికల అధికారులు జ్ఞానేష్‌కుమార్,సుఖభీర్‌సింగ్,కేంద్ర ప్రధాన ఎన్నికలు అధికారి రాజీవ్‌కుమార్ వీడియో కాన్ఫిరేన్స్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్

ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఖాజావలీ పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపునకు చర్యలు చేపట్టారు. ఏలూరు ఎస్‌పి.డి.మేరీ ప్రశాంతి, పశ్చిమ జిల్లా ఎస్‌పి అజిత పోలీస్ అధికారులతోను సిబ్బందితోను ఎన్నికల లెక్కింపునకు సంబంధించి ముందు నుండి గ్రామాల్లోను పట్టణాల్లోను తీసుకోవల్సిన శాంత భద్రతల విషయమై చర్చించారు.

# ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలి

## రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ డిమాండ్

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిపై పెట్టిన పోలీస్ కేసులను వెంటనే ఎత్తివేయాలని రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే కెసిఆర్ ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులను అమాయక ప్రజలు ఇప్పటికీ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని కొత్త ప్రభుత్వం వెంటనే ఆకేసులను ఎత్తివేయాలనిడిమాండ్ చేశారు. తెలంగాణ లౌకిక ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. దీనికి జస్టిస్ చంద్రకుమార్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగిస్తూ అనుభవజ్ఞునులుగా గత ప్రభుత్వాలకు సలహాలు సూచనలు ఇచ్చాం..అలాగే మీకుకూడా ఇస్తున్నాం ఉపయోపకరం అనుకుంటే వాటిని వినియోగించుకోవచ్చు అని సిఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. తాను చేసిన ఉద్యమంతోనే తెలంగాణ వచ్చిందని కెసిఆర్ అంటున్నాడి తాను నిజమైన ఉద్యమకారుడైతే ఉద్యమకారులపై కేసులు ఎందుకు ఎత్తివేయలేదని ప్రశ్నించారు. అలాగే ఎక్కడో అడవుల్లో ఉండి పోరాటం చేస్తున్నాం అని అంటున్నారు ..అడవులను వదిలి ప్రజాజీవితంలోకి వచ్చి ప్రజల సమస్యలపై పోరాడాలని ఈసందర్భంగా అన్నలకు పిలుపునిచ్చారు. ఉద్యమ కారుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని, అలాగే ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు.

# ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు

## ప్రజాభవన్‌సహా పరిసర ప్రాంతాల్లో బాంబ్, డాగ్‌స్క్వాడ్ తనిఖీలు

## ఫోన్‌చేసిన వ్యక్తి కోసం పోలీసుల అన్వేషణ

**హైదరాబాద్ (బేగంపేట) మే 28, ప్రభాతవార్త :** ప్రజాభవన్‌కు మంగళవారం బాంబు బెదరింపు వచ్చింది. ప్రజాభవన్‌లో బాంబు ఉందంటూ గుర్తుతెలియని అగంతకుడు కంట్రోలురూమ్‌కు ఫోన్‌చేసి చెప్పడంతో పోలీసులు అప్రమత్త మయ్యారు. బాంబ్‌స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లను రంగంలోకి దింపారు. ప్రజాభవన్‌తోపాటు పరిసర ప్రాంతాల్లోనూ తనిఖీలు చేపట్టారు. బాంబు ఆనవాళ్లు ఎక్కడా లభించకపోవడంతో పోలీసులు అగంతకుని కోసం అన్వేషణ సాగిస్తున్నారు. ప్రజాభవన్ ఆవరణలో ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క నివాసం ఉంటున్నారు. ఉపముఖ్యమంత్రి కుటుంబం నివాసం ఉంటున్న ప్రజాభవన్‌లో బాంబు ఉన్నట్లు అజ్ఞాతవ్యక్తి 100కు డయల్‌చేసి చెప్ప డంతో రాష్ట్ర పోలీస్ శాఖ వెంటనే అప్ర మత్తమైంది. ఇంటెలిజెన్స్, సెక్యూరిటీ వింగ్, పోలీసు అధికారులను రంగంలోకి దింపింది. హుటాహుటిన బాంబ్, డాగ్‌స్క్వాడ్ బృందాలు ప్రజాభవన్‌కు చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. పంజాగుట్ట ఎసిసి మనోహర్‌కుమార్ ఘటనాస్థలానికి సిబ్బందితో చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రజాభవన్ ప్రారంభం ప్రధాన ద్వారం నుంచి నివాసం లోపలున్న అన్ని గదు లను, బెడ్రూమ్స్, కిచెన్, డైనింగ్‌హాలు, విజిటర్ హాల్స్, ఉపముఖ్యమంత్రి ఛాంబర్, జిమ్, గార్డెన్, పరిసర ప్రాంతాలను అణువణువునా డాగ్ స్క్వాడ్ బృందం గాలించింది. దీంతోపాటు భట్టి విక్రమార్క కాన్వాయ్, కుటుంబసభ్యులు వాడు తున్న వాహనాలను పోలీసులు నిశితంగా పరిశీ లించారు. ప్రస్తుతం ప్రజాభవన్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు కొన సాగుతున్నయి, బాంబు పెట్టామంటూ ఫోన్ చేసిన వ్యక్తి కోసం పోలీసులు అన్వేషణ సాగిస్తున్నారు. సెల్‌ఫోన్ సిగ్నలింగ్ ఆధారంగా కనిపెట్టే పనిలో నిమ గ్నమయ్యారు. ఫోన్‌చేసిన వ్యక్తి ఆకతాయా, లేక ఉద్దేశ పూర్వ కంగా చేసాడా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రజాభవన్‌లో బాంబు ఉందని ఫోన్ రావడంతో పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ విషయం ప్రసారమాధ్య మాల్లో చక్కర్లు కొట్టడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. అయితే ఫోన్ చేసిన వ్యక్తిని పోలీసులు పట్టుకుంటే అసలు విషయం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# పాట్నాలో యూనివర్సిటీ విద్యార్థి హత్య

## ప్రధాన నిందితుడి అరెస్టు



**పాట్నా, మే 28:** దాండియా నృత్యంలో ఎగిసిన వివాదంతో 22 ఏళ్ల పాట్నా యూనివర్సిటీ విద్యార్థి హత్యకు గురయ్యాడు. అయితే పోలీసులు ఈకేసులో ప్రధాన నిందితుడిని అరెస్టుచేసారు. ముసుగులు ధరించిన వ్యక్తులు కొందరు రాడ్లు, కర్రలతో వచ్చి విద్యార్థిని తీవ్రంగా గాయపరిచారు. బిఎన్‌కళాశాలలో వొకేషనల్ ఇంగ్లీష్ మూడో సంవత్సరం చదువుతున్న హర్షరాజ్ సుల్తాన్‌గంజ్ లా కళాశాలకు పరీక్ష నిమిత్తం వచ్చాడు. అదేసమయంలోముసుగులు ధరించి ఆయుధాలు, కర్రలతో వచ్చిన కొందరు ఆతడిపై దాడిచేసారు. తీవ్రంగా గాయపడిన హర్షరాజ్‌ను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతుండగానే విద్యార్థి మృతిచెందాడు. పాట్నా సిటీ ఈస్ట్ ఎస్‌పి భరత్‌సోని మాట్లాడుతూ నిందితులను పట్టుకు నేందుకు ప్రత్యేకబృందాలు ఏర్పాటుచేసామని, ప్రధాననిందితుడిని అరెస్టుచేసామని, ఆతడి పేరు చందన్‌యాదవ్ అని పాట్నా కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. ఆతడు నేరం అంగీకరించాడని, ఇతర నిందితులను కూడా పట్టుకుంటామన్నారు. గత ఏడాది దసరా సందర్భంగా నిర్వహించిన దాండియా నృత్యంలో ఈ ఘర్షణ జరిగింది. రెండుగ్రూపులమధ్య జరిగిన ఘర్షణతో ఉద్రిక్తతచోటుచేసుకుంది. అప్పటినుంచే హర్షరాజ్‌ను అంతంచేయాలన్న కుట్రలు చేస్తున్నారు. ఐపిసి 302 సెక్షన్‌ప్రకారం హత్యకేసునమోదు చేసామన్నారు. కాగా దాడిలో నిందితులు పదేపదే హతుడిని తీవ్రంగా కొట్టారు.



# వైఎస్సార్సీ దుకాణం బంద్

## 'సజ్జల' పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలి

## ప్రజల మద్దతుతో 'కూటమి' అధికారంలోకి రాబోతోంది

## టిడిపి సీనియర్ నేత దేవినేని ఉమా

**అమరావతి, మే 28:** రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి జూన్ 5న నిర్వహించాల్సిన మీడియా సమావేశాన్ని ఇవాళే పెట్టి బోరున విలపిస్తున్నారని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు.. సిఎస్ భూదందాను సాక్ష్యాధారాలతో సహా బయటపెట్టామని, మేం తప్పుడు ఆరోపణలు చేస్తున్నామని 'సజ్జల' పేర్కొనటం సిగ్గుచేటని అన్నారు. వైఎస్సార్సీ నేతల్లా అబద్ధాలు చెప్పాల్సిన అవసరం తమకు లేదన్నారు. మేం ఉన్న వాస్తవాలే ప్రజల్లో చెబుతున్నామని తెలిపారు. 15 రోజులుగా మాచర్లలో ఏం జరుగుతుందని 'సజ్జల' అంటున్నారని ఐదేళ్లుగా మాచర్లలో ఏం జరిగింది? రెండు లక్షలు కూడ లేని వైఎస్సార్సీ ఎమ్మెల్యే 'పిన్నెల్లి' రెండు వేల కోట్లు ఎలా సంపాదించారని ప్రశ్నించారు.. మాచర్లలో స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి కార్యకర్తల్ని నామినేషన్ కూడా వేయకుండా దాడులు చేసింది ఎవరు? అని ప్రశ్నించారు.. మా పార్టీ నేతలు బుద్దా వెంకన్న, బొండా ఉమా, లాయర్ కిశోర్‌పై మాచర్లలో పట్టపగలే వైఎస్సార్సీ మనుషులు దాడి చేశారన్నారు. ఈవీఎంను ఎందుకు ధ్వంసం చేశావని 'సజ్జల' 'పిన్నెల్లి'ని అడగకుండా ఆ వీడియో ఎలా బయటకు వచ్చింది ఈసీని ప్రశ్నించటం సిగ్గుచేటన్నారు. వైఎస్సార్సీ నేతలు దౌర్జన్యాలు చేసిన చోట నాడే మేం రీపోలింగ్ అడిగామని, కానీ మేం రీపోలింగ్ అడగలేదని 'సజ్జల' మాట్లాడటం దివాలాకోరుతనం అని అన్నారు. అసత్య ప్రచారాలతో సోషల్ మీడియాను భ్రష్టు పట్టించింది 'సజ్జల' కుమారుడు భార్గవ్‌రెడ్డి కాదా? అని ప్రశ్నించారు.. సిఎస్‌గా జవహర్‌రెడ్డి ఉంటే కౌంటింగ్ సజావుగా జరగదని అన్నారు. వెంటనే ఆయన్ని విధుల నుంచి తప్పించాలని కోరారు.. మరోనాలుగు రోజులోన జగన్ ప్రమాణస్వీకారం అంటూ 'సజ్జల' పగటి కలలు కంటున్నారని అనాననరు. వైఎస్సార్సీ ఎన్ని కుట్రలు చేసినా , అన్ని వర్గాల ప్రజల మద్దతుతో 'కూటమి' అధికారంలోకి రాబోతోందని అన్నారు. వైఎస్సార్సీ నేతలు అధికారులు, ఈసీని బెదిరిస్తున్నారని, వారి బెదిరింపులకు భయపడే పరిస్థితి లేదన్నారు. 'పిన్నెల్లి' మంచివ్యక్తి అయితే, గుండ్లపాడులో మా కార్యకర్త తోట చంద్రయ్య పీక కోసింది ఎవరు? అని ప్రశ్నించారు.. స్థానిక ఎన్నికల్లో టిడిపి కార్యకర్తలు నామినేషన్ వేయకుండా దాడులు, దౌర్జన్యాలకు పాల్పడింది ఎవరు? అని నిలదీశారు.. మాచర్లలో ఒక్కో గ్రానైట్ లారీకి రూ.7వేలు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో వ్యవస్థలు ఎలా భ్రష్టు పట్టాయన్న దానికి మాచర్ల ఉదాహరణ అని పేర్కొన్నారు. వైఎస్సార్సీ నేతల అరాచకాలన్నింటికీ సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికే వైఎస్సార్సీ నేతలు విదేశాలకు పారిపోతున్నారని అన్నారు. పెద్దిరెడ్డి యంత్రాలు సైతం విదేశాలకు తరలించేశారన్నారు. మీరు ఏ కలుగులో దాక్కున్నా బయటికి లాక్కొస్తామని, మీరు చేసిన అరాచకాలన్నిటికీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

వైఎస్సార్సీ దుకాణం బంద్ అయ్యిందని, ఐదేళ్ల అరాచకాలు, దౌర్జన్యాలను లెక్కపెట్టి మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రజలు 'కూటమి'కి ఓటు వేసి వైఎస్సార్సీని చెంపదెబ్బ కొట్టారన్నారు. చదువుకున్న యువత 80శాతం మంది 'కూటమి'కి ఓటేశారని తెలిపారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్నివర్గాల ప్రజలు 'కూటమి'కి మద్దతు పలికారని తెలిపారు.. వైఎస్సార్సీ నేతలు ఇకనైనా పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని కోరారు.

వైఎస్సార్సీ అరాచకాలను దేశం మొత్తం చూసిందని, రంగనాయకమ్మపై సోషల్ మీడియాపై పెట్టిన కేసు నుంచి ప్రతి కార్యకర్త , నాయకునిపై పెట్టిన అక్రమ కేసులన్నింటికీ మూల్యం చెల్లించుకోక తప్పదని దేవినేని ఉమా హెచ్చరించారు.

# నరసాపూర్ ఎక్స్‌ప్రెస్ నాలుగు గంటలు ఆలస్యం

## జనరల్ ప్రయాణికుల అగచాట్లు

**ప్రభాతవార్త: నరసాపురం:**నరసాపురం నుండి లింగంపల్లి వెళ్ళే ఎక్స్‌ప్రెస్ ట్రైన్ మంగళవారం 4 గంటల ఆలస్యంగా బయలుదేరింది.రాత్రి 7 గంటలకు వెళ్ళవల్సిన ట్రైన్ 11 గంటలకు వెళుతుందని అధికారులు ప్రకటించారు.ఉదయం 8 గంటలకు రావల్సిన ట్రైన్ మధ్యహ్నాం చేరింది.ఇటీవల కాలంలో నరసాపురం ఎక్స్‌ప్రెస్‌కు కూడా లేట్ జబ్బు మొదలైంది.ఇంతవరకు ఈ ట్రైన్‌కు లేట్ అనేది బహుతక్కువ,నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ మాత్రమే ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఈ ఆలస్యపు రోగం నరసాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు కూడా మొదలైంది.ఇప్పటికే నరసాపురం స్టేషన్ నుండి పలు రైళ్ళు రద్దయ్యాయి. ఉదయం 6.15కు వెళ్ళాల్సిన గుంటూరు ఎక్స్‌ప్రెస్ ఈ ఏడాదిలో దాదాపు సగం రోజులు నడవనేలేదు ఇప్పటికి రద్దు ఖాతా నడుస్తునే ఉంది.

ఇక డెమో రైళ్ళు పరిస్థితి మరీ అధ్వానం వేసవి సీజన్‌లో రైళ్ళ దుస్థితి ఇలా వుండడంతో ప్రయాణికులు అగచాట్లు పడుతున్నారు.

# నేటితో ముగియనున్న టెట్ పేపర్-2 పరీక్షలు

## రేపటి నుంచి పేపర్ -1 జూన్ 2 వరకు కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)- 2024 పరీక్షలను ఈ నెల 20 నుంచి ప్రారంభమై 24 వరకు పేపర్-2 పరీక్షలు కొనసాగాయి. రాష్ట్రంలో సోమవారం(మే 27) నల్గొండ- వరంగల్- ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక నేపథ్యంలో 25, 26, 27 తేదిల్లో టెట్ పరీక్షలకు విశ్రాంతినిచ్చారు. సోమవారం ఉప ఎన్నిక పోలింగ్ జరిగిన నేపథ్యంలో మంగళవారం తిరిగి టెట్ పరీక్షలు ప్రారంభమ య్యాయి. నేటి (బుధవారం)తో పేపర్-2 పరీక్షలు ముగియనున్నాయి. రేపటి(గురువారం మే30) నుంచి జూన్ 2 వరకు పేపర్-1 పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో టెట్ ఆన్‌లైన్ పరీక్షలను నిర్వహిస్తున్నారు. టెట్-2024కి 2,86,386 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో పేపర్-1కి 99,958 దరఖాస్తులు రాగా.. పేపర్-2కి 1,86,428 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు 48,582 మంది దరఖాస్తు చేసుకున్నారు. మంగళవారం జరిగిన పేపర్-2 పరీక్షకి 83.02 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు టెట్-2024 కన్వీనర్ రాధారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్‌ని 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించారు. మంగళవారం జరిగిన రెండు సెషన్‌లలో పేపర్-2 సోషల్ స్టడీస్ పరీక్షను నిర్వహించారు. ఉదయం సెషన్‌కి 55 కేంద్రాల్లో 14,505 మందిని కేటాయించగా వారిలో 11,988 మంది హాజరయ్యారు. మొదటి సెషన్‌కి 82.65 శాతం మంది హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్ 47 కేంద్రాల్లో నిర్వహించగా.. 13,921 మందిని కేటాయిం చగా.. వారిలో 111,615 మంది పరీక్షలకు హాజరయ్యారు. రెండో సెషన్‌కి 83.40 శాతం మంది హాజరయ్యారు. ఓవరాల్‌గా రెండోరోజు 28,426 మందికిగాను వారిలో 23,603 మంది హాజరు కాగా.. మరో 4823 మంది హాజరు కాలేదు.

# ఎన్టీఆర్.. తెలుగుజాతి చిహ్నమంటూ రేవంత్‌రెడ్డి ట్వీట్


## జయంతి సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ట్వీట్

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి: ఎక్స్ వేదికగా మెగాస్టార్-చిరంజీవి పోస్ట్

## గొప్ప సంస్కరణవాది: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు నివాళులు

## పార్టీలకతీతంగా బిజెపి, కాంగ్రెస్ నేతలు, వివిధ ప్రముఖుల నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 28:** ఎన్టీఆర్ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా పలువురు నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ తదితర తెలంగాణ నేతలు కూడా ఆయనను స్మరించుకుంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'ఎన్టీఆర్.. తెలుగుజాతి చిహ్నం. ఆ మహానీయుడి 101 జయంతి సందర్భంగా ఘన నివాళి' అంటూ సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. ప్రముఖ చలనచిత్ర నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి ఎన్టి రామారావు జయంతిని పురస్కరించుకుని వారికి ఘన నివాళులు అ ర్పిస్తున్నాను అంటూ కిషన్‌రెడ్డి ట్వీట్ చేశారు. తన నటనతో దేశ సినీరంగంలో చెరగని ముద్ర వేసిన ధీశాలి.. ఏ పాత్రలోనైనా అవలీలగా పరకాయ ప్రవేశంచేసి ప్రజలను మెప్పించిన బహుముఖ ప్రజ్ఞాశాలి.. తెలుగుతనానికి తేనియలద్దిన తేజోవిరాళి, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నమస్సు మాంజలి అంటూ బండి సంజయ్ ట్వీట్ చేశారు. మెగాస్టార్ చిరంజీవి కూడా ఎన్ఆర్‌ను స్మరించుకుంటూ ఎక్స్ వేదికగా స్పెషల్ పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా చిరు.. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడం సముచితమని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కొందరరి కీర్తి అజరామరం. తరతరాలు శాశ్వతం, భావితరాలకు ఆదర్శం. నందమూరి తారక రామారావును గుర్తు చేసుకుంటూ వారు ప్రజా జీవితంలో చేసిన సేవలకు భారతరత్న పురస్కారం సముచిత గౌరవం అని భావిస్తున్నానని తెలిపారు. తెలుగువారి ఈ చిరకాల కోరికని కేంద్ర ప్రభుత్వం తప్ప మన్నిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. దివంగత ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడు నివాళులు అర్పించారు. గొప్ప సంస్కరణ వాది అని రాజకీయాల్లో నవ శకానికి నాంది పలికారని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ అంటే తెలుగు వారి గుండె చప్పుడు అని, పురాణ పాత్రలలో పరకాయ ప్రవేశం చేసి ప్రజలను మెప్పించిన మహానటుడని కొనియాడారు. దేశ రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చేశారని, నిరంకుశ రాజకీయాలకు ఎదురొడ్డి నిలిచారని పేర్కొన్నారు.





# ఎన్నికల్లో నోటాకు పవర్ తీసుకురావాలి




## పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి వేలం ఆపాలి

## ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఎన్నికల్లో నోటాకు పవర్ తీసకురావడంతోపాటు పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి వేలంను ఆపాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షులు పద్మానాభరెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో "పంచాయతీ ఎన్నికలల్లో నోటా అమలుపై చర్చ "అనేఅంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులపై ఇష్టంలేనివాళ్లు నోటాకు ఓటు వేస్తున్నారని దీంతో ఆఓటు ఎందుకూ పనికిరాకుండా పోతుందన్నారు. అందుకే నోటాకు ఎన్నికల సంఘం పవర్ తీసుకురావాలన్నారు.ఇటీవల కాలంలో హర్యానాలో అక్కడి ప్రభుత్వం నోటాకు ప్రాధాన్యత ఇచ్చిందని తెలంగాణలో కూడా స్థానిక సంస్థల ఎన్నికలల్లో నోటాకు అంతే గుర్తింపు తీసుకురావాలన్నారు. అభ్యర్థుల కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే ఆఎన్నికను రద్దుచేసి కొత్త అభ్యర్థులతో మళ్ళీ ఎన్నిక నిర్వహించాలని ఎన్నికల సంఘానికి ,ప్రభుత్వానికి సూచించారు. అలాగే కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లను వేలం ద్వారా పెత్తందారులు కొటున్నారని, అప్పుడు సామాన్యుడు ఓటుహక్కును వినియోగించునే అవకాశాన్ని కోల్పోతాడని కావున అలాంటి వాటిని ఆపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎన్నికల సంఘం మాజీ కమిషనర్ నాగిరెడ్డి, ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్సీ కార్యదర్శి సోమ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, లోక్‌సత్తా ఉద్యమ సంస్థ తెలంగాణ అధ్యక్షులు బండారు రామ్మోహన్‌రావు ,సంస్థ కోశాధికారి శ్రీదేవి, హన్మంతరావు, అబ్దుల్ కరీం ,విద్య, వివిరావ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో వంశీకృష్ణ శ్రీనివాస్


8లో

## ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలి

టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగజగదీష్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు


8లో

## తూర్పులో అమ్మవార్ల జాతర మహోత్సవాలు

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి హాజరు


8లో

# ఎన్నికల వేళ.. అక్రమాల లీల..!


8లో

విశాఖలో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు
- ఇరుకు రోడ్లలో గాలిలో మేడలు
- టిడిఆర్‌ల ఎగవేతతో జివిఎంసి ఆదాయానికి గండి
- అమ్యామ్యాల మత్తులో జోగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- సమాచారం తెలిసినా... ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోని వైనం
- జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ దృష్టి సారించాల్సిందే

## ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

శాసన మండలి సభ్యుడు వేపాడ చిరంజీవి రావు



విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త

ఎన్టీఆర్ చిరస్మరణీయుడు అని శాసన మండలి సభ్యుడు వేపాడ చిరంజీవిరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతి సందర్భంగా జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి రావు మాట్లాడుతూ ఎన్టీ రామారావు ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నాడు తెలుగు దేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. పార్టీని స్థాపించిన కొద్ది రోజులకే - మిగతా 8లో



## దుర్గమాంబను దర్శించుకున్న కెకె రాజు

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త

గొల్ల కంచరపాలెం దుర్గానగర్‌లోని శ్రీ దుర్గమాంబ పండుగ మహోత్సవంలో భాగంగా ఉత్తర నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు మంగళవారం వెళ్లి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈయనతోపాటు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్‌రావు, రత్నాకర్, గ్రామ అధ్యక్షులు పల్లా సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## గ్రామ దేవతల ఉత్సవాల్లో వంశీకృష్ణ

అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన దక్షిణ నియోజకవర్గ కూటమి అభ్యర్థి


8లో

# ఆధ్యాత్మికతకు మొదటి స్థానం

రాజస్థాన్‌లోని మౌంట్ అబూను సతీ సమేతంగా సందర్శించిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు


8లో





## సింహాద్రినాథుని హుండీ ఆదాయం రూ. 2 కోట్ల 70 లక్షలు

సింహాచలం, మే 28, ప్రభాతవార్త :

ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం సింహాద్రినాథుని హుండీని మంగళవారం లెక్కించారు. ఇందులో రూ. 2,60,71,617,00 ఆదాయం వచ్చింది. భక్తులు స్వామివారిపై ఉన్న భక్తి కొద్దీ ముడుపులు, కానుకలు, మొక్కుబడుల రూపంలో బంగారం 0.116.200 మిల్లి గ్రాముల, వెండి 20 కేజీల 540 గ్రాములు.. 28 రోజులకు యూఎస్ఏ 79 డాలర్లు, బ్యాంక్ ఆఫ్ మలేషియా 123 రిమ్స్, బ్యాంక్ ఆఫ్ ఓమన్ 200 రియల్, ఇంగ్లాండ్ 10 పౌండ్స్, సౌదీ అరేబియన్ 71 రింగెట్స్ వచ్చినట్టు ఈవో శ్రీనివాస మూర్తి తెలిపారు. ఆలయ సిబ్బందితోపాటు శ్రీహరి, శ్రీహరి సేవా సంస్థలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- గాజువాక కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు


8లో

## స్ట్రాంగ్‌రూమ్‌లు తనిఖీ చేసిన కలెక్టర్, సిపి


8లో

## కెజిహెచ్ సూపరింటెండెంట్‌పై లైంగిక వేధింపుల ఫిర్యాదు

- బాధితురాలు నర్సింగ్ సూపరింటెండెంట్... నిజానిజాలపై పోలీసుల విచారణ



8లో

## ప్రేమ విఫలం... యువకుడి ఆత్మహత్య

ఎలమంచిలి పట్టణం ద్వారకానగర్‌లో విషాదఛాయలు


8లో


## ఉక్కపోతతో .. ఉక్కిరిబిక్కిరి

నగర ప్రజలకు తప్పని ఇక్కట్లు.. నిర్మానుష్యంగా కనిపించిన రోడ్లు


8లో

## కిడ్నాప్ రేప్ కేసులో సంచలన తీర్పు

- ముద్దాయికి 20 ఏళ్ల జైలు శిక్ష ఖరారు



8లో

# ఎన్టీఆర్.. చిరస్మరణీయుడు

7వ పేజీ తరువాయి..

అధికారంలోకి వచ్చిందని చెప్పారు. ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు పథకాలు రూపకల్పన చేసి రాష్ట్ర ప్రజలకు అందజేసి ప్రజల హృదయాలలో చిరస్మరణీ యంగా నిలిచిపోయారని అన్నారు. వచ్చే జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పారు. మాజీ శాషనసభ్యులు గాజువాక ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్టీ రామారావు స్థాపిం చిన తెలుగుదేశం పార్టీకి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. ఎన్టీ రామారావు ఈ ఆశయంతో అయితే పార్టీని స్థాపించారు అదే ఆశయంతో ఈరోజు వరకు కూడా టీడీపీ పయనిస్తుందన్నారు. కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్ జివిఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు జిల్లా ప్రధాన కార్యదర్శి పోలమరశెట్టి శ్రీనివాస్ రాష్ట్ర పార్టీ నాయకులు లొడగల కృష్ణ, పుచ్చా విజయ్‌కుమార్ కేదారి లక్ష్మి బోద్దేటి మోహన్, పులి రమణరెడ్డి, మజ్జి త్రినాథరావు దాసన సత్యనారా యణ కోయిలాడ వెంకటేష్ ఈతలపాక సుజాత, గొర్లె అప్పారావు వలిశెట్టి తాతాజీ, అబ్దుల్ చిన్న రెహమాన్, నడిగట్ల శంకరావు, అనుసూయ మధు, తదితరులు పాల్గొన్నారు.

# తూర్పులో అమ్మవార్ల జాతర మహోత్సవాలు

విశాఖపట్నం , మే 28, ప్రభాతవార్త

విశాఖ స్థానిక జీవీఎంసీ 10, 20, 21, వార్డుల గ్రామదేవతల అమ్మవారి జాతర మహోత్యవాలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారి జాతర మహోత్సవాలు పురస్కరించుకొని వేకువజాము నుంచి విశేష పూజలు అర్చనలు కుంకుమార్చనలు ఆలయ అర్చకులచే నిర్వహించారు. ఈసందర్భంగా పార్లమెంట్ సభ్యులు , తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆయనకు దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మువ్వల సురేష్, మధుపాడ రవికుమార్, బోండా శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు వివిధ అనుబంధ సంఘాల నాయులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల మహోత్సవ వేడుకల్లో వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త

శివాజీ పాలెంలో కొలువుతీరిన శ్రీ చిన్న పోలమాంబ అమ్మవారి పండుగా మహోత్సవాలు పురస్కరించుకొని అమ్మవారి పూజా కార్యక్రమంలో జనసేన విశాఖ నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రత్యేక అలకారంతో కొలువుతీరిన అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదే ప్రాంతానికి చెందిన శ్రీకనకమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పులిహార మజ్జిగ పంపిణీ కాసేపు భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. మువ్వలవానిపాలెం లో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి పండుగ మహోత్సవసందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నా వంశీకృష్ణ శ్రీనివాస్ శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం తోటగురువులో శ్రీ ఏర్నిదుర్గమాంబ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా దక్షిణ నియోజకవర్గం కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను జనసేన పార్టీ నగర అధ్యక్షులు విశాఖ దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ శివాజీ పాలెం క్యాంప కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి నటనతో ప్రత్యేక గుర్తింపు సాధించి రాజకీయ నాయకుడిగా ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా అనేక రంగాల్లో తనదైన ముద్ర వేసిన ఎన్టీఆర్ కి నివాళులర్పించడం సంతోషంగా ఉందని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సునీల్, శ్రీధర్, పెద్దలు గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలి

అనకాపల్లి, మే 28, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు చలనచిత్ర విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు 101 జయంతి కార్యక్రమాలు మాజీ శాసనమండలి సభ్యులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగజగదీష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు అధ్యక్షతన జరిగినసమావేశంలో ముఖ్యఅతిథిగా కూటమి జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ, మాజీ శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు పాల్గొన్న కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య మాట్లాడుతూ టీడీపీ బడుగుబలహీన వర్గాల పార్టీ అని కొనియాడారు. అనంతరం నాగజగదీష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ పార్టీ స్థాపన పేద ప్రజల కోసం స్థాపించారని సమాజమే దేవాలయం ప్రజలే నాదేవుళ్లు అనే నినాదంతో కొనసాగించిన పార్టీ టీడీపీ అని డాక్టర్ నారాయణరావు అన్నారు. పీలా గోవిందసత్యనారాయణ మాట్లాడుతూ మహిళలకు రిజర్వేషన్ కల్పించిన మహావ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ నిజ జీవితంలో7 ద్విపాత్రాభినయం చేసిన మహనీయుడు ఆంధ్రుల ఆరాధ్య దైవ్యం తెలుగువాడి ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఆటో చలనచిత్ర రంగంలో ఇటు రాజకీయ ప్రజా జీవితంలో ప్రముఖ పాత్ర వహించి దేశ రాజకీయలే శాసించిన ఎన్టీఆర్‌కి భారతరత్న అవార్డు ఇప్పటికీ ప్రకటించుకోపోవడం శోచనీయం వచ్చే 102వ జయంతి నాటికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి చంద్రబాబు పవన్‌కళ్యాణ్ మోడీ నాయకత్వంలో భారతరత్న ఇప్పు తీరుతారని రామకృష్ణ ఆకాశాం వ్యక్తపరిచారు. జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాగజగదీష్ అనకాపల్లి నియోజకవర్గం ఇన్చార్జి పీలా గోవింద్, తదితరులు ప్రసంగంలో భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కొట్నీ బాలాజీ, కొట్ని రామకృష్ణ, కొణతాల వెంకటరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, బొద్దేడ జోగి నాయుడు బొద్దేడ మురళి, కుప్పిలి జగన్మోహన్‌రావు, పోలిమేర నాయుడు, గుడాల సత్యనారాయణ, కాయల మురళి షేక్ బాబూర్ కొణతాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేసిన కలెక్టర్, సీపీ

విశాఖపట్నం,మే 28 ప్రభాతవార్త

ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్‌రూమ్‌లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున , పోలీసుకమిషనర్ డా.ఎ.రవిశంకర్ తనిఖీ చేశారు. మంగళవారం ఉదయం స్ట్రాంగ్‌రూమ్‌వద్దకు వారు అక్కడ మూడంచెల భద్రతావ్యమైన చర్యలను పరిశీలించారు. అన్ని చోట్ల భద్రత పటిష్టంగా ఉండే పరిస్థితులు సరిగ్గా ఉన్నాయాలేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తగిన జాగ్రత్తలు సూచించారు. స్ట్రాంగ్‌రూమ్ వద్ద అమర్చిన సీసీ టీవీల పనితీరు, మానిటరింగ్ రూమ్ నుంచి జరుగుతున్న పర్యవేక్షణ తీరును పరిశీలించారు. అక్కడ పరిస్థితులను గమనించిన వారు అక్కడ అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం వారిద్దరూ లాగ్‌బుక్‌లో సంతకాలు చేశారు. వారి వెంట ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఉన్నారు.

# ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి

విశాఖపట్నం,మే 28 ప్రభాతవార్త

రోహిణీ కార్తె క్రమంగా తన ప్రతాపం చూపుతోంది. గత రెండురోజుల కిందట రోహిణీ కార్తె ప్రారంభమైనా .. రెమాల్ తుఫాన్ ప్రభావంతో తొలిరోజు పెద్దగా ఎండ అనిపించకపోయినా గత రెండురోజులుగా మాత్రం రోజులుగా ఒక్కసారిగా భానుడు తన ప్రతాపం చూపుతున్నాడు. దీంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అయి నీడలో ఉండేందుకే మక్కువ చూపుతున్నారు. రోడ్డు పక్కన వ్యాపారులు సైతం ఎండలో తమ వ్యాపారాలు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు అసలు ఎండల్లోకి రావద్దని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. అవసరమైతేనే గానీ ప్రజలు కూడా ఎండల్లోకి రావద్దని ఎప్పటికప్పుడు పానీయాలు తీసుకోవాలని, నిమ్మకాయ నీరు, మజ్జిగ లాంటి ద్రవాలను కూడా ఎక్కువగా సేవించాలని సూచిస్తున్నారు. నగరంలోని రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపించాయి.

# ప్రశాంతంగా పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

విశాఖపట్నం,మే 28 ప్రభాతవార్త

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలో 20 పరీక్షా కేంద్రాలలో 2242 విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా, 1401 మంది హాజరైనారు. 841 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభమై 12.30 గంటలకు ముగిసింది. జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ రెండు పరీక్షా కేంద్రాలు ,స్క్వాడ్ బృందాలు 16 పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ తెలియజేశారు.

# ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్‌గా పరమేశ్వర్ ఫంక్వాల్ బాధ్యతలు స్వీకరణ

విశాఖపట్నం,మే 28 ప్రభాతవార్త

ఈస్ట్ కోస్ట్ రైల్వేలో జనరల్ మేనేజర్‌గా పరమేశ్వర్ ఫంక్వాల్ బాధ్యతలు స్వీకరించారు. ఆతను ఐఐటి కాన్పూర్ పూర్వ విద్యార్థి ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్ 1988 బ్యాచ్ అధికారి దశాబ్దాల పాటు సాగిన విశిష్టమైన కెరీర్‌తో అతను డీఆర్ఎం, ఏడీఆర్ఎం,అహ్మదాబాద్, చైర్మన్ ఆర్ఆర్‌బి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వంటి అనేక ముఖ్యమైన పోర్ట్‌ఫోలియోలను కలిగి ఉన్నారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వేలో నియామకానికి ముందు అతను ముంబైలోని పశ్చిమ రైల్వేలో ప్రిన్సిపల్‌చీఫ్ ఇంజనీర్‌గా పనిచేశారు. ఆర్ఓఎస్‌టిలో ఉన్నప్పుడు విస్తృత సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించారు. రైల్వే ఇంజనీరింగ్‌తో పాటు అతను మానవ వనరులు విషయ పరిశోధన పాటు డిజైన్లు సాధారణ పరిపాలనలో అపారమైన అనుభవం కలిగి ఉన్నారు. స్వీడన్, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ, చైనా, కెనడా,మలేషియా, సింగపూర్, ఇటలీలను వివిధ శిక్షణ అధ్యయన పనుల కోసం సందర్శించారు.

# విద్యార్థుల ప్రతిభకు వన్నెతెచ్చిన రెమో యాదవ్ సేవలు..!

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, మే 28, ప్రభాతవార్త

విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి కావలసిన ప్రత్యేక శిక్షణను ఇప్పించడంలో రెమో లయన్స్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ సేవలు అద్భుత మని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలిలో ఉన్న సిడార్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మార్షల్ ఆర్ట్స్‌లో సమ్మర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా గంటా నూకరాజు, సిడార్ పాఠశాల సిడిఓ సునీల్, అసోసియేషన్ అధ్యక్షులు వరహాలు పాల్గొన్నారు. ముందుగా గంటా నూకరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు క్రీడలుపట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ ఉండాలని అన్నారు. పిల్లల దృఢ సంకల్పానికి, మానసిక వ్యక్తి వికాసానికి ఇలాంటి శిక్షణలు చాలావరకు ఉపయోగ పడతాయని అన్నారు. ముఖ్యంగా గత రెండు దశబ్దాలుగా భీమిలి ప్రజలకు మార్షల్ ఆర్ట్స్‌లో రెమో యాదవ్ అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. వందలాది మంది పిల్లలకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇప్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఇంకా భవిష్యత్తులో రెమో యాదవ్ నిస్వార్థ సేవలు ఈ ప్రాంతానికి అవసరమని, ఆయన చేస్తున్న సేవలకు ఏ విధంగా అభినందనలు తెలియజేయాలో అర్థం కావడం లేదని గంటా నూకరాజు అన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు వరహాలు మాట్లాడుతూ పేద పిల్లలకు కూడా అత్యున్నతమైన సేవలు అందించాలని, వారి తల్లిదండ్రుల్లో ఆనందం నింపాలనే ఉద్దేశ్యంతో మార్షల్ ఆర్ట్స్‌లో ఉచిత వేసవి శిబిరాలు ఏర్పాటు చేసామని చెప్పారు. సిడార్ పాఠశాల సిడిఓ సునీల్ మాట్లాడుతూ రెమో యాదవ్ అందిస్తున్న ఇలాంటి సేవలను ప్రతీ ఒక్కరూ అలవర్చుకొని ఉపయోగించుకోవాలని చెప్పారు. మాస్టర్, అసోసియేషన్ ఫౌండర్ రెమో యాదవ్ మాట్లాడుతూ ఈ అసోసియేషన్‌కి భీమిలి పట్టణప్రజలు ఎంతో సహకరిస్తున్నారని అన్నారు. వారి సహకారం వలనే కొన్ని వందలమందిని నేటికి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇచ్చి ఆణిముత్యాలుగా తయారు చేస్తున్నామని చెప్పారు. అదేవిదంగా భీమిలి, తగరపువలస, పద్మనాభం, ఆనందపురం చుట్టుప్రక్కల ప్రాంత విద్యార్థులకు ఉచిత సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పీతల రమణ, డైరెక్టర్ రాంబాబు, సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి...

## గాజువాక కూటమి అభ్యర్థి పల్లా

గాజువాక, మే 28,ప్రభాతవార్త

పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన నాయకులు, తెలుగుజాతికి స్ఫూర్తి ప్రధాత స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మంగళవారం వారి చిత్రపటానికి పూలమాలను వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో సుమారు 40సం.లు రారాజుగా వెలుగొంది, అటు కేంద్ర ప్రభుత్వ అవార్డులు, ఇటు రాష్ట్ర ప్రభుత్వ అవార్డులు, నేటికీ దరిచేరలేని రికార్డులు, అతనికే సొంతం అని అన్నారు. అలాగే మనం చరిత్ర గురించి చెప్పుకుంటే క్రీస్తు పూర్వం, క్రీస్తు శకం అని చెప్పుకున్నట్టుగా దేశ రాజకీయలలో ఎన్‌టీఆర్ ముందు ఎన్‌టీఆర్ తరువాత అన్నట్టుగా ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అన్న నినాదంతో ప్రభుత్వ పాలకులు అంటే ప్రజలకు సేవకులు అనే విధంగా ఉండాలి, అప్పటివరకు ఉన్న వ్యవస్థలను మార్చి మండల వ్యవస్థ తీసుకువచ్చి పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసిన నాయకులని అన్నారు. అలాగే మహిళలకు సమాన ఆస్తి హక్కును, రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి దేశానికే మార్గదర్శిగా నిలిచారాని అన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించిన నాయకులు అని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించి తక్షణమే భారతరత్న ప్రకటించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, 87వ వార్డు టీడీపీ కార్పొరేటర్ బోండా జగన్, 67వ వార్డు టిడిపి కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, టిడిపి లీగల్ సెల్ విభాగం నాయకులు వెన్నెల ఈశ్వరరావు, పల్లా పెంటారావు, రాష్ట్ర కార్యదర్శి పుచ్చ విజయ్‌కుమార్, రాష్ట్ర టిఎన్టియుసి నాయకులు విల్లా రామ్మోహన్, జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు తమ్మిన విజయ్ కుమార్, రాష్ట్ర బీసీ నాయకులు గుర్రం నూకరాజు, గాజువాక నియోజకవర్గ టీడీపీ బీసీ విభాగం అధ్యక్షులు తమిరే శివప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, నమ్మి అప్పారావు, కర్రీ దాశేంద్ర, బైపిల్లి గాంధీ, రాజాన రాజు, గోమాడా వాసు, బుల్లెట్ శ్రీను, శివంగి నాగేశ్వరావు, అంగ కృష్ణ, కర్రీ కృష్ణ, కంచిపాటి అప్పలరాజు, శుక్ల కామేశ్వరరావు, టేకేటి పెంటయ్య, తదితర తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారి ఆధ్యాత్మిక మెమోరియల్ కవర్ ఆఫ్ పీస్‌ను సందర్శించిన అవంతి

భీమునిపట్నం, మే 28, ప్రభాతవార్త

విశాఖ పట్నం మహారాణి పేట రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఇంచార్జ్ శివలీల ఆధ్వర్యంలో రాజాస్థాన్‌లో ప్రసిద్ధి గాంచిన మౌంట్ అబూ బ్రహ్మకుమారి అంతర్జాతీయ హార్మోనీ ప్రాంగణంలో ముఖ్య సేవా కేంద్రంని అలాగే ప్రఖ్యాత యోగా సెంటర్‌ను ధ్యాన మందిరంను సతీ సమేతంగా సందర్శించి ప్రశాంత ద్యాన మందిరంలో ఆత్మీయ ధ్యానంలో సతీ సమేతంగా పాల్గొని ఆధ్యాత్మిక దీవెనలు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తీసుకున్నారు. అనంతరం ఆయన సతీసమేతంగా ప్రజాపిత రాజాస్థాన్ మౌంట్ అబూ బ్రహ్మకుమారి అంతర్జాతీయ సేవా కేంద్రం ఇంచార్జ్ అయిన డా.మృత్యుంజయ్ భాయ్ కలుసుకోవడం జరిగింది. అనంతరం అవంతి సందర్శనపై స్పందిస్తూ బ్రహ్మ కుమారి ఆధ్యాత్మిక ధ్యాన మందిరంలో ఆధ్యాత్మిక అయితేనేమి, ఆరోగ్య ధార్మికత అయిన యోగా శిక్షణలో అయితేనేమి బ్రహ్మకుమారి సోదరీమణులు తెల్లని వస్త్రాలు భక్తులకు దైవత్వం లో చూపించే ఆదరణ ఎనలేనివని, నా జీవితంలో ప్రథమ స్థానం దైవం కి ఆధ్యాత్మికతకు ఇస్తానని నేను ఈ స్థాయికి ఎదిగానంటే దానికి దైవసంకల్పం తోడు అని, నా జీవితం ఆధ్యాత్మికతకు ప్రజాసేవ కే అంకితం సకల మానవాళి సుఖసంతోషాలతో ఉండాలన్నదే నా ఆకాంక్ష అంటూ మాట్లాడారు.



# వెబ్‌సైట్‌లో కొండ దొరస్ ఉపతెగ ఉంది

## వైసిపి అరుకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం

అరకులోయ, మే 28, ప్రభాతవార్త

కుల ధృవీకరణ పత్రాలు అందించే వెబ్సైట్లో కొండ దొరస్ ఉప తెగ ఉందని, కావాలనే కొంతమంది ఈ విషయంపై దుష్ప్రచారం చేస్తున్నారని వైసీపీ అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం అన్నారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కుల ధృవీకరణ పత్రాలు అందించే వెబ్‌సైట్లో కొండ దొరస్ లేదని కొంతమంది చెప్తున్న మాటలో వాస్తవం లేదన్నారు. గ్రామ సచివాలయం వెబ్‌సైట్లో అందు బాటులో కొండ దొరస్ ఉప తెగ ఉందని తెలిపారు. ఈ విషయంలో ఎవరు భయపడాల్సిన పని లేదని చెప్పారు. కొండ దొరలు ఇకపై గెజిట్ ఆఫ్ ఇండియాలో ఉన్న విధంగా కొండ దొరస్‌గా చెప్పాలన్నారు.


# ప్రేమ విఫలం... యువకుడి ఆత్మహత్య

యలమంచిలి, మే 28, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ద్వారకా నగర్‌కు చెందిన రోమాల గంగాధర్ (24) సంవత్సరాల వ్యక్తి ఇంటిలో ఎవరూ లేని సమయంలో వంట గదిలో ఉన్న హుక్కుకి చీరతో మెడకు ఉరివేసుకుని చని పోయాడని తండ్రి రోమల శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ పాపి నాయుడు తెలిపారు. పోలీసులు కథనం ప్రకారం మృతుడు ఒక అమ్మాయి తో ప్రేమి స్తున్నట్లు ఆ అమ్మాయి సుమారు ఒక సంవత్సరం కాలం నుండి మృతునితో మాట్లాడటం లేదని 27వ తారీకు అమ్మాయి పుట్టినరోజు కావడంతో ఆమెకు ఫోన్ చేయగా ఆమె ఫోన్ ఎత్తలేదని మనస్థాపనతో ఉరివేసుకొని ఉండవచ్చునని సాక్షుల ద్వారా తెలిసిందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# శతాబ్ది వృద్ధురాలు గూటాల సాయమ్మ మృతి

వి.ఆర్.పురం, మే 28,ప్రభాతవార్త



మండలంలోని రాజుపేట కాలనీ గ్రామానికి చెందిన గూటాల సాయమ్మ (100) శతాబ్ది వృద్ధురాలు మంగళవారం వృద్ధాప్యంలో మృతి చెందింది. సాయమ్మ రేఖపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని రాజుపేట కాలనీ అంగన్వాడి కేంద్రంలో సుదీర్ఘ కాలంపాటు ఆయాగా పనిచేసింది. అసలే మారుమూల ప్రాంతం, అందున రాజుపేట కాలని గ్రామం వెనక బాటుగా ఉంటుంది. సాయమ్మ అప్పటి రోజుల్లోనే గ్రామస్తులకు మూఢ నమ్మకాలు, విశ్వాసాల పట్ల చైతన్య పరిచేది. సాయమ్మ అందరితోను ఆప్యాయంగా ఉంటు పేరులోని, అమ్మతనాన్ని ప్రదర్శించేది. మృతురాలు సాయమ్మకు రమణయ్య, శంకర్ రావు, అనే ఇద్దరు కుమారులు, చిట్టెమ్మ అనే కూతురు ఉన్నారు. సాయమ్మ మరణ వార్త తెలుసుకున్న పలువురు సంఘీభావం వ్యక్తం చేశారు. మంచి మనిషిని కోల్పోయామని విచారం వ్యక్త పరిచారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



నర్సీపట్నం, మే 28, ప్రభాతవార్త

మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు ఇంటి వద్ద మంగళవారం స్వర్గీయ నందమూరి తారక రామరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం అభిమానులు, పార్టీ కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్‌ను అందరూ ఆదర్శం

# ఎన్నికల వేళ.. అక్రమాల లీల ..!

## విశాఖలో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు -ఇరుకు రోడ్లలో గాలిలో మేడలో -టీడీఆర్‌ల ఎగవేతతో జీవీఎంసీ ఆదాయానికి గండి -అమ్యామ్యాల మత్తులో జోగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు -సమాచారం తెలిసినా,ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోని వైనం - జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ దృష్టి సారించాల్సిందే

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

టౌన్ ప్లానింగ్ విభాగమంటేనే అక్రమాలకు పర్యాయపదంగా పేరుంది. దీన్ని మార్చేందుకు, అక్రమాలకు తావు లేకుండా చేసేందుకు ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా అధికారుల్లో మార్పు రావడం లేదు. భవననిర్మాణ అనుమతుల్లో లంచాలను అరికట్టేందుకు ఆన్‌లైన్ విధానాన్ని అందు బాటులోకి తెచ్చినా... చేయి తడపనిదే పనులు కావడం లేవు. ఇక అక్రమ నిర్మాణాలు జరగకుండా అడ్డు కోవాల్సిన అధికారులు, దిగువస్థాయి సిబ్బంది అక్రమనిర్మాణాలు అడ్డుకోవడం మాని అక్రమార్కులకు సహకరిస్తున్నారు. అందిన కాడికి దండుకుంటూ కళ్లు మూసుకొని చోద్యం చూస్తున్నారు. ఇదంతా ఎంతోకాలంగా జరుగుతోన్న తంతు. ప్రస్తుతం ఎన్నికల కౌంటింగ్ సాకుగా చూపుతూ అక్రమ నిర్మాణా లపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోవడం లేదు.ఎన్నికల బిజీ అంటూ దాట వేస్తున్నారు. మరోవైపు అక్రమ నిర్మాణదారులను మరింత ప్రోత్సహిస్తున్నారు. 'ఇదే సరైన అదను. ఎవరూ పెద్దగా పట్టించు కోరు. కూల్చివేసేందుకూ సమయముండదు. త్వరత్వరగా అక్రమ నిర్మాణాలు పూర్తిచేసుకోండంటూ' తగిన సలహాలిస్తూ తమవంతు సహాయం చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. దీన్ని అవకాశంగా తీసు కొని అక్రమ నిర్మాణం ఆలోచన లేని వారు సైతం అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారు. బహుళ అంత స్తుల భవనాలతో పాటు ఇరుకుగల్లీల్లో 20అడుగుల రోడ్డు మాత్రమే ఉన్న సందుల్లోనూ అదనపు అంత స్తులు వేసేస్తున్నారు. జీవీఎంసీ కమిషనర్‌తో సహ ఉన్నతాధికారులు సైతం ఎన్నికల విధుల్లో బిజీగా ఉండటంతో ఎవరూ పట్టించుకోరనే ధీమాతో అటుఅక్రమ అంతస్తులకు, ఇటు అధికారుల లంచాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. కార్పొరేటర్ స్థాయి నేతలు సైతం ఈ సమయాన్ని సాను కూలంగా మలచుకొని తమ లాభం తాము చూసుకొని అక్రమ నిర్మాణాలకు తమవంతు సాయమం దిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు చేసేవారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు అందరూ దీన్నే తమకు 'అనుకూల' సమయంగా మలచుకుంటున్నారు. దీంతో ఎక్కడ చూసినా జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. జీవీఎంసీ పరిధిలో వివిధ ప్రాంతాల్లో ప్రస్తుతం జరుగుతున్న అక్రమ నిర్మాణాల్లో కొన్ని

### జోన్ -8 పరిధిలో గాలిలో మేడలు..

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్, జోన్-8 పరిధిలో గాలిలో మేడలు వెలుస్తున్నాయి. ఎన్ఏడి, గోపాలపట్నం, సింహాచలం ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా జివిఎంసి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. బుచ్చిరాజుపాలెంలోని ఓ వ్యక్తి 20 అడుగుల రోడ్డులో నిబంధనలకు విరుద్దంగా జీ ప్లస్ ఫోర్ నిర్మాణం చేపడుతున్నాడు. ఇరుకు రోడ్లలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు మౌనం వహిస్తున్నారు.

### జోన్-2 కొమ్మాది.. కార్ షెడ్ ప్రాంతాల్లో భారీ అక్రమ నిర్మాణాలు

జివిఎంసి, జోన్-2 పరిధిలోని 39వ సచివాలయ పరిధి కొమ్మాది దగ్గర రిక్షా కోలనీలో భారీ ఎత్తున అక్రమ నిర్మాణం జరుగుతుంది. దాదాపు 2 వేల గజాల విస్తీర్ణంలో జరుగుతున్న ఈ నిర్మాణం వెనుక పెద్ద అవినీతే దాగి ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నిర్మాణం జరుగుతున్న స్థలంలో సగానికి పైనే ప్రభుత్వ స్థలం ఉన్నట్టు తెలుస్తుంది. ప్రభుత్వ నుండి తాము కొనుగోలు చేసుకొని నిర్మాణం చేస్తునట్టు సదరు భూమి యజమాని చెప్పడం పలు సందేహాలను రేకెత్తిస్తుంది. జివిఎంసికి చెల్లించాల్సిన భారీ పన్ను ను కూడా ఎగ్గొట్టినట్టు ప్రచారం జరుగుతుంది. సుమారు కోటి రూపాయలు పన్ను రూపంలో జివిఎంసికి చెల్లించాల్సి ఉండగా సగం మాత్రమే చెల్లించి చేతులు దులుపుకున్నారే విమర్శలు వినపడుతున్నాయి. తద్వారా జివిఎంసి ఆదాయానికి గండి పడినట్టే అవుతుందని ప్రజలు అంటున్నారు. ఇకపోతే జివిఎంసి 6వ వార్డు, కార్ షెడ్ ప్రాంతంలో జాతీయ రహదారికి ఆనుకొని ఓ కమర్షియల్ నిర్మాణం జరిగింది. ఓ టైల్స్ షోరూం కు సంబంధించిన షాపులను నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారు.. దీనికి గాను సంభందిత టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్లానింగ్ సెక్రెటరీలకు భారీ ఎత్తున ముడుపులు అందినట్టు ప్రచారం జరుగుతుంది.

### జోన్ -1 పరిధిలో ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు..

జివిఎంసి పరిధి జోన్-1లో ఏకంగా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారు. కాపులు ప్పాడ రెవెన్యూ పరిధి పరదేశిపాలెంలోని జగనన్న లే అవుట్‌లో ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్టు తెలుస్తుంది. దీనిపై సంబంధిత అధికారులకు సమాచారం, ఫిర్యాదులు ఉన్నా పట్టించు కోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.. అలాగే అదే కాపులుప్పాడ రెవెన్యూ పరిధి పరదేశిపాలెం, డంపింగ్ యార్డ్ సమీపంలో కూడా ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు.

### కొండ ఆక్రమణ.. సొసైటీ సభ్యుల పేరుతో ఇళ్ల నిర్మాణాలు..

ప్రశాంతత, ఆహ్లాదం కలబోసిన ప్రాంతమే విశాఖ నగరం. అందులో భీమిలి బీచ్ రోడ్డు ప్రాంతమంటే చెప్పనవసరమే లేదు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టే. ఓ వైపు సముద్రం, చుట్టూ పచ్చటి కొండలతో భీమిలి ప్రాంతం ఎంతో అందంగా ఉంటుంది. అలంటి ప్రాంతంలో 48 గజాలు స్థలం ఉండడమే గొప్పగా భావిస్తారు. అలాంటిది ఈ ప్రాంతంలో ఓ వ్యక్తి ఏకంగా కొండనే కబ్జా చేసేసాడు. కొండను తొలి చేసి సొసైటీ పేరుతో ఇళ్ల నిర్మాణాలు చేసేసాడు. ది విశాఖపట్నం టౌన్ ఫిషర్ ఉమెన్ డ్రై ఫిష్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కు రెవెన్యూ అధికారులు స్థలాలు కేటాయించారని చెప్పుకొంటూ కొండను సైతం తవ్వేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాడు. రెవెన్యూ అధికారులు స్పందించి ఆ ప్రదేశంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసారు. కానీ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలపై ఎటు వంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు అంటున్నారు. భారీ ఎత్తునే అమ్యామ్యాలు అందివుండవచ్చని అందుకే టౌన్ ప్లానింగ్ అధికారులు అటు వైపుకు తొంగి చదడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# కిడ్నాప్ రేప్ కేసులో సంచలన తీర్పు

## ముద్దాయికి 20 ఏళ్ళ జైలు శిక్ష

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో 2017 వ సంవత్సరంలో సంచలనం రేపిన కిడ్నాప్ రేప్ కేసులో ముద్దాయికి 20 ఏళ్ళ జైలు శిక్ష విధిస్తూ విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు చెప్పించి. వివరాలు ఇలా ఉన్నాయి నడుపూరు, పెదగంట్యాడకు చెందిన 5వ తరగతి చదువుతున్న మైనర్ బాలికను మైచర్ల గణేష్ అలియాస్ ద్రక్షా (29) కిడ్నాప్ చేసి అత్యాచారం చేశాడు. దీంతో బాధిత కుతుబ్ సభ్యులు న్యూపోర్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం స్పెషల్ ఫోక్సో కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టు అన్ని కోణాల్లోనూ సమగ్ర విచారణ జరిపింది. గణేష్ అలియాస్ ద్రక్షా నేరం చేసినట్టు నిరూపితం కావడంతో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఆనంది మంగళవారం ముద్దాయికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. బాధితురాలికి రూ.4 లక్షల నష్టపరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. ముద్దాయికి కన్విక్షన్ పడుటలో ప్రతిభ కనబరిచిన స్పెషల్ పోక్సో పీ.పీ కరణం కృష్ణ, కేసు ట్రయిల్ జరగడంలో పురోగతి చూపించిన కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఏసిపి కె.రంగరాజు సిబ్బందిని నగర పోలీసు కమిషనర్ డా.ఏ.రవి శంకర్ అభినందించారు.

# కేజీహెచ్ సూపరింటెండెంట్‌పై లైంగిక వేధింపుల ఫిర్యాదు

## బాధితురాలు నర్సింగ్ సూపరింటెండెంట్ -నిజానిజాలపై విచారణ జరుపుతున్న పోలీస్ అధికారులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖపట్నం కింగ్ జార్జి ఆస్పత్రి (కేజీహెచ్) సూపరింటెండెంట్ డా.అశోక్‌కుమార్ లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఓ నర్సింగ్ సూపరింటెండెంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీస్ అధికారులు రంగంలోకి దిగి నిజానిజాలపై విచారణ జరుపుతున్నారు. బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కేజీహెచ్‌లో ఓ గిరిజన మహిళ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తుంది. ఆమెకు భర్త, కొడుకు చనిపోయారని, కూతురు, అల్లుడుతో ఉంటుందని తెలుసుకున్న కేజీహెచ్ సూపరింటెండెంట్ అశోక్‌కుమార్ తన కోర్కెను తీర్చాలని పలు రకాలుగా వేధించినట్టు ఫిర్యాదులో పేర్కొంది. ఆమె లాగానే కేజీహెచ్‌లో పనిచేసే చాల మందిని కేజీహెచ్ సూపరింటెండెంట్ అశోక్‌కుమార్ బలవంతంగా వాడుకుం టున్నాడని ఫిర్యాదులో ఆరోపించింది. గత ఏడాది జనవరిలో అశోక్‌కుమార్ కేజీహెచ్ సూపరింటెండెం ట్‌గా బాధ్యతలు తీసుకొన్నప్పటి నుండి ఆమెపై చేతులువేస్తూ, ఎక్కడవుంటే అక్కడికి వచ్చి బలవంతం చేసినట్టు ఫిర్యాదులో ఆమె పేర్కొంది. తన క్రింద పనిచేయాలనీ, ఎలా తప్పిచుకుంటావో చూస్తానని బెదిరించినట్టు ఫిర్యాదులో పేర్కొంది. కులం పేరుతో దూషించి ఆఫీసుకి పిలిచి, బలవంతం చేయబోతే తాను అలాంటి మహిళను కానని ప్రాధేయపడినట్టు బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. అయినప్పటికీ వదలకుండా కేజీహెచ్ సూపరింటెండెంట్ అశోక్ కుమార్ కామ వాంఛ తీర్చు కున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయం ఎవరితోనైనా చెబితే ఉద్యోగం ఎలా చేస్తావో చూస్తానని బెదిరించినట్టు ఆమె ఫిర్యాదులో వెల్లడించింది. అప్పటి నుండి ఆమెను చాలా సార్లు బలవంతంగా అనుభవించినట్టు మీడియా వద్ద బోరున విలపించింది. ఇదిలా ఉండగా తనను ఈ ఏడాది జనవరిలో ప్రమోషన్‌కి పిలవగా దానికి సంబంధించిన నో డ్యూస్, మిగిలిన పేపర్లు ఇవ్వకుండా చెదిరించి, నర్సులలో ఎవరో ఒకరిని తన లైంగిక వాంఛ తీర్చడానికి సిద్ధం చేయాలనీ బెదిరించినట్టు ఆమె ఫిర్యాదు లో పేర్కొంది. ఈ విషయంలో తాను ఏమిచేయాలో తెలియక అతని కాళ్ళు పట్టుకొని బ్రతిమాలాడితే అప్పుడు తనకు ఇవ్వవలసిన సర్టిఫికెట్స్ అన్నీ ఇచ్చి, ఎప్పుడు, ఎక్కడ కావాలంటే అక్కడ తనకు లైంగిక సుఖం అందివ్వాలని బెదిరించినట్టు ఫిర్యాదులో పేర్కొంది. నెలకు ఇద్దరు నర్సులు చప్పున తన దగ్గరకు తీసుకొని రావాలని లేదంటే ఉద్యోగం తీయించేస్తానని బెదిరించి ఆరోజు కూడా తనను బలవంతంగా అనుభవించాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. దీంతో ఆమె ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయిం చుకోక తన కూతురు, అల్లుడు ధైర్యం చెప్పి పోలీసులను ఆశ్రయించాలని సూచించినట్టు ఫిర్యాదులో పేర్కొంది. దీంతో బాధితురాలు సోమవారం పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేద్దామని ప్రయత్నించగా కుద రకపోవడంతో వాట్సాప్ ఫిర్యాదు చేసినట్టు మీడియాకు తెలిపింది. తర్వాత పోలీసులు స్పందిం చకపోవడంతో మంగళవారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు మీడియాతో చెప్పారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీస్ అధికారులు నిజానిజాలపై విచారణ జరుపుతున్నట్లు వన్ టౌన్ సీఐ ప్రభాత వార్తకు తెలిపారు.

## పోషకాహార ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం



ఆరిలోవ, మే 28, ప్రభాతవార్త

మలబార్ గ్రూప్ ప్రారంభించి, కొనసాగిస్తున్న సామాజిక సేవా కార్యక్రమం 'ఆకలి-రహిత ప్రపంచం' ఈ కార్యక్రమం ద్వారా ప్రతి రోజు నిరుపేదలకు పుష్టికరమైన భోజనాన్ని అందిస్తున్నారని మీడియా ప్రతినిధి తెలిపారు. ఇప్పుడు ఈ కార్యక్రమం మరింత మంది ప్రజలకు నగరాలకు విస్తరించబడుతుందని ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్-2 జీరో హంగర్ ప్రోగ్రాంకు మద్దతుగా ప్రారంభించబడిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం కింద ప్రస్తుతం 31వేల ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయబడుతున్నాయన్నారు. వరల్డ్ హంగర్ డే విస్తరణ ప్రణాళికను స్టోర్ హెడ్ ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన పిన్నింటి వరలక్ష్మి కు స్వాగతం పలికి, ప్రస్తుతం ఈ కార్యక్రమం గల్ఫ్ దేశాల్లోని కొన్ని కేంద్రాలతో పాటు, కేంద్ర ప్రాంతాలతో సహా 16 రాష్ట్రాలలో విస్తరించి ఉన్న 37 నగరాల్లో అమలు చేయబడుతోందన్నారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి మాట్లాడుతూ మన చుట్టూ చాలా మంది ఆకలితో అలమటిస్తున్నారని, వారు రోజుకు కనీసం కడుపునిండా ఒక పూట భోజనం చేయడానికి ఎంతో కష్టపడుతున్నారు. మన ప్రపంచం నుండి ఆకలిని తరిమివేయడానికి కృషి చేస్తున్న ప్రభుత్వాలు ఏజెన్సీలకు మద్దతుగా మేము ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.

## ఘనంగా ఇలవేల్పు జట్లమ్మ తల్లి పండుగ

ఆనందపురం, మే 28, ప్రభాతవార్త



మండలంలోని కుసులువాడలో మంగళవారం పిల్ల ఇంటివారి ఇలవేల్పు జట్లమ్మ అమ్మవారి పండుగను ఘనంగా నిర్వహించారు ముందుగా అమ్మవార శకటం పసుపు వద్ద అమ్మ వారికి పసుపు, కుంకుమలను సమర్పించి పూజలు చేశారు. అనంతరం గ్రామంలో గల అమ్మవార్లకు పసుపు కుంకుమలను సమర్పించారు. పిల్ల ఇంటిపేరు గలవారు, వారి కుటుంబ సభ్యులు బంధువులు అందరు కలిసి మేళ తాళాలతో గ్రామంలో అమ్మవారిని ఊరేగించారు. అనంతరం పాండ్రంగి గ్రామంలో ఉన్న జట్లమ్మ తల్లి ఆలయానికి కాలి నడకన చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా అమ్మవారికి చీర సారెను పెట్టి మొక్కులు తీర్చుకున్నారు.

## ఆటోను ఢీకొన్న లారీ.. పలువురికి తీవ్ర గాయాలు

ఆనందపురం, మే 28, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని భీమిలి క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం ఆటోని లారీ ఢీకొన్న సంఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. అందులో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. నగరంలోని బీచ్, జూ ప్రాంతాలను సందర్శించి సరదాగ గడపడానికని మండలంలోని కుసులువాడ నుంచి పలువురు ఆటోపై బయలుదేరి వెళ్ళున్నారు. ఆ ఆటో మండలంలోని భీమిలి క్రాస్ రోడ్డు వద్దకు చేరుకునేసరికి వెనుక వైపు నుంచి వస్తున్న లారీ బలంగా ఆటోను ఢీ కొట్టింది. ఈసంఘటనలో ఆటో రోడ్డుపై మూడు పల్టీలు కొట్టి రోడ్డు పక్కకు బోల్తా పడింది. ఈసంఘటనలో రోడ్డుపై తూలిపడిన దాసరి దిలీప్, చింతాడ అనిల్కు తలపైన ఇతర భాగాల పైన తీవ్ర గాయాలయ్యాయి అలాగే రవ్వ రమణ, నాగమణి, శోభన, జస్వంత్, సుబ్రహ్మణ్యం పైడితల్లి, గణేష్కు స్వల్ప గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం మధురవాడ సమీపంలోని గాయత్రి ఆసుపత్రికి చేర్పించారు. సంఘటన స్థలానికి ఎస్ఐ శివ చేరుకొని విచారణ జరిపారు. ప్రమాదానికి కారణమైన లారీ కోసం గాలిస్తున్నారు. ఎస్ఐ శివ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళి

ఆరిలోవ, మే 28, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక 12వ వార్డు తోటగరువు పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్‌కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశంలో సంక్షేమ పథకాలకు ఆద్యుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని, తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అని పలువురు కొనియాడారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలతో కూటమి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఒమ్మి సన్యాసిరావు, ఏడువాక సన్యాసిరావు, బుడుమూరి గోవింద్, గాడి సత్యం, ఒమ్మి అప్పలరాజు, ఒమ్మి పోలరావు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## మహిళలలో రుతుక్రమముపై అపోహలు విడనాడాలి

ఆనందపురం, మే 28, ప్రభాతవార్త



మహిళలలో కలిగే నెలవారి రుతుక్రమంపై ఉన్న అపోహలను అందరు విడనాడాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గంగు నాయుడు కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు వివిధ సచివాలయాల పరిధిలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రంలో మంగళవారం రుతుక్రమం అనేది నెలవారి జరిగే సాధారణ ప్రక్రియ అన్నారు. అలాంటి సమయంలో పురుషులు పనుల విషయంలో మహిళలకు సాయపడాలన్నారు. మహిళల్లో మానసిక పరిపక్వత పెంపొందించడానికి ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సానిటరీ నాప్కిన్స్, రక్తహీనత మందులు వినియోగించుకునేవిధంగా మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించారు ఈకార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కార్యకర్త పి సాంబమూర్తి, ఆరోగ్య పర్యవేక్షకులు పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ప్రజల సంక్షేమ పథకాల రూపశిల్పి ఎన్టీఆర్

### జిల్లా అధికార ప్రతినిధి నెల్లి శ్రీనివాసరావు

అగనంపూడి, మే 28, ప్రభాతవార్త



అగనంపూడి నిర్వాసితుల కాలనీ 85వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతి సందర్భంగా వార్డు జిల్లా పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి నెల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జయంతి ఘనంగా జరిగింది. ఈసందర్భంగా నెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఎన్టీఆర్ ప్రజల్లో ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచి ఉంటారని పేదలకు కూడు గూడు వస్త్రాలు నిరంతరం కొనసాగాలని కొనియాడారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాల రూపొందించారు. ఎన్నో సంస్కరణలు చేపట్టారు. సీనియర్ నాయకులు బంధం అప్పలరాజు అధ్యక్షతన శ్రీనివాసరావు చేతుల మీదుగా చీరలు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయులు మామిడి నర్సింగ్‌రావు, వార్డు ఉపాధ్యక్షులు వంకర రాము, నిర్వాసితుల నాయకులు దానబాలపైడికొండ, నెల్లి కృష్ణారావు, బొట్ట అప్పలనాయుడు, మడుగుల అప్పలనాయుడు, గెద్దాడ గిరి, శ్రావణ్‌కుమార్ పుట్ట రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాలు:

అగనంపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు కూడా ఎన్టీఆర్ ఆశయాలను సిద్ధాంతాలను అలాగే టీడీపీ బలోపేతానికి ఎన్టీఆర్ ఆశీస్సులతో నాలుగో తారీఖున అధిక సీట్లు గెలుచుకోని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈకార కార్యక్రమంలో బలిరెడ్డి సత్యనారాయణ విందుల రాజు గుర్రం నూకరాజు, డొక్కా రమేష్, శీరంశెట్టి బాబ్జి, గొల్లవిల్లి నూకరాజు, కత్తి తిలక్ కడవల వెంకటరమణ, ఈగల పోలినాయుడు, బండారు చందు తదితరులు పాల్గొన్నారు. 79వ వార్డు మహిళా అధ్యక్షురాలు కనకభవాని ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శనివాడ జాబిల్స్ కలనీలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల అలంకరించి కేక్ కటింగ్ జరిగింది. ఈకార్య క్రమంలో యూనిట్ ఇంచార్జి దంతులూరు సుబ్బరాజు గొల్లవిల్లి వెంకటరావు, లక్ష్మణరావు, అప్పలరాజు, స్థానిక మహిళలు, సాయి లక్ష్మి, స్నేహలత, రామలక్ష్మి మంగ పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవానికి నిలువెత్తు సాక్ష్యం ఎన్టీఆర్

మాకవరపాలెం మే 28 ప్రభాతవార్త



సినీ,రాజకీయ రంగాల్లో మకుటంలేని మహానేతగా వెలుగొందుతూ తెలుగువారి అత్మగౌరవాన్ని దశ,దిశలా వ్యాఫింపచేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రాము నాయుడు అన్నారు. ఈమేరకు మంగళవారం తామరం ప్రభాకర్‌రాజు నివాసంలో తెలుగు దేశంపార్టీ అవిర్భావ నాయకులు నందమూరి తారకరామారావు 101వ జయింతి సంద ర్భంగా అయన చిత్రపటానికి పూలమాళలు వేసి ఘణనివాళి అర్పించారు. కార్యక్రమంలో మాకవరపా లెం మండలంలోని సర్పంచ్‌లు ఎంపిటిసిలు తెలుగుదేశంపార్టీ నాయకులు ముఖ్యకార్యకర్తలు సమక్షంలో అయనకు పూలమాళలు వేసి నివాళి అర్పిస్తూ ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేసారు. ఈసందర్భంగా అల్లు రామునాయుడు ఎన్టీఆర్ బడుగు,బలహీనవర్గాలకు చేసిన సేవలు ఈసందర్భంగా గుర్తిచేస్తూ సేవలు కొనియాడారు.ఉభయ తెలుగురాష్ట్రాల ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు.రాజకీయ సినీ రంగాల్లో తనదైన ముద్రవేసుకొని రాముడుగా కృష్టుడుగా ప్రతీ ఇంటిలో అరాధించే దేవుడుగా ప్రజలు హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వబ్బలిరెడ్డి వెంకటరమణ టిడిపి నాయకులు రుత్తలన ందకిషోర్ లాలంరాము రుత్తల శేషుకుమార్ యర్రంశెట్టి వెంకటరమణ రుత్తలరమణమ్మ కోసూరుశ్రీను దుబాసి వెంకటగిరి రుత్తల వె ంకటేశ్వరరావు(జమీందార్) మండల తెలుగుయువత అధ్యక్షులు పాసెప ుసురేష్ అడిగర్లశ్రీను పైలశ్రీను శీరంరెడ్డిరమణ ప్రభాకర్ రాజు చిరంజీవిరాజు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఓట్ల లెక్కింపు సమయంలో ప్రజలు సమన్వయం పాటించాలి-డిఎస్పీ



మాకవరపాలెం మే 28 ప్రభాతవార్త

గ్రామాల్లో విస్రృత తనిఖీలు నిర్వహంచి రికార్డులు సరిగాలుని వాహనాలను సీజ్ చేయడం జరిగిందని నర్సీపట్నం డిఎస్పీ జి.అర్.అర్.మోహన్ అన్నారు. ఈమేరకు మంగళవారం మాక వరపాలెం వాహనాలను విస్రృత తనిఖీలు నిర్వహించి వాహనాలు సీజ్‌చేసారు. స్దానికి విలేకరులతో మాట్లాడుతూ ఎటువంటి రికార్డులు లేకుండా వాహనాలు తిప్పడం చట్టరిత్యా నేరమన్నారు.ఈరోజు మాకవర పాలెం 49ద్విచక్ర వాహనాలు నాలుగుచక్రాలు వాహనాన్ని స్వాదీనవ చేసుకోవడం జరిగిందన్నారు. పోలీసులు స్వాదీనం చేసుకున్న వాహనాలు సంబందిత వాహన జయమానులు రికార్డులు చూపించి తీసుకువెల్ల వచ్చున్నారు.మే 13తేదిన జరిగినచ సార్వత్రిక ఎన్నికల్లో నర్సీపట్నం నియోజవర్గంలో ప్రజలు సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహకరిం చినందుకు ప్రత్యేక దన్యవాధాలు తెలిపారు. అదే విదంగా జూన్4తేదిన జరిగే ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరకుండా పోలీస్‌వారికి సహకరించాలని కోరారు. అలా కాకుండా అల్లరిమూకలు అవాంచనీయ ఘటనలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓట్ల లెకింపు సందర్భంగా ఎటువంటి ర్యాలీలు సభలు సమావేశాలు జరపరాదని మందుగుండు కాల్చడం నిషేదించడం జరిగిందన్నారు.ప్రజలు పోలీస్‌వారితో సహకరించాలని డిఎస్పీ కోరారు. కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సి.ఐ హరి మాకవరపాలెం ఎస్సై పి.రామకృష్ణారావు తోపాటు గొలుగొండ నాతవరం కె.డి.పేట నర్సీపట్నం ఎస్సైలు భారీ స్ధాయిలో పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## చింతూరులో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

చింతూరు ఎప్రిల్ 28ప్రభాతవార్త



దివంగత నేత స్వర్గీయ నందమూరి తరక రామారావు 101వ జయంతిని చింతూరు డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. చింతూరు తెలుగుదేశం పార్టీ కార్యలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో యన్.టి.ఆర్.చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.నిమ్మల గూడెంలో ని ఆఫ్రీన్ ఆయుర్వేదిక్ దవాఖాన్‌లో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్ ఆధ్వర్యంలో యన్.టి.ఆర్.జయంతిని ఘనంగా నిర్వహించారు.యన్.టి.ఆర్. చిత్రపటానికి డా॥జమాల్‌ఖాన్ పూలమాల వేసి ఘననివాళి అర్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్దాపించి ఆరునెలల కాలంలో అధికారంలోకి వచ్చి కిలో రెండు రూపాయలకే బియ్యం వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి పేదల పెన్నిదిగా మారాడని,ఆయన ఆశయాల సాధనకు అందరు కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## క్యాన్సర్ పై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరం!

### కంతారం, రాజేంద్రపాలెం పిహెచ్‌సిల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు



కొయ్యూరు, మే28, ప్రభాతవార్త

క్యాన్సర్‌పట్ల ప్రతీఒక్కరూ అవగాహన కలిగియుండాలని, ప్రమాదకారి అయిన క్యాన్సర్‌నుముందస్తుగా గుర్తించడంద్వారా నయంచేసుకునే దిశగా అడుగులువేయవచ్చునని జిల్లావైద్య ఆరోగ్యశాఖాధికారి జమాల్‌బాషా అభిప్రాయపడ్డారు. సోమవారం మండలంలోని కంతారం ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలోనూ, మంగళవారం మండలకేంద్రమైన రాజేంద్రపాలెం ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలోనూ వైఎస్‌జయమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా గ్రీస్ క్యాన్సర్‌ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వివిధ రకాల క్యాన్సర్‌వ్యాధులపై ప్రత్యేకవైద్యశిబిరం నిర్వహించారు. ఇందులోభాగంగా సోమవారం కంతారం పిహెచ్‌సిని సందర్శించిన డిఎంహెచ్ఒ జమాల్‌భాషా ఆసుపత్రిని తనిఖీచేసిన అనంతరం వైద్యశిబిరంలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ॥ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపువలన క్యాన్సర్ ముందుగా గుర్తించి, నివారించడానికి వీలవుతుందన్నారు. రొమ్ము, గర్భాశయ, నోటిక్యాన్సర్ లక్షణాలు ఉన్నవారేకాక, లక్షణాలు కనిపించనివారు కూడా ఈ స్క్రీనింగ్‌టెస్టులు చేయించుకోవడం ఎంతోమంచిదని అభిప్రాయపడ్డారు. కాగా కొత్తగా పుట్టుమచ్చలు కనిపించినా, ఏదైనా శరీరభాగంలో గడ్డలు ఏర్పడినా, చికిత్సకు మానని పుండ్లు ఏర్పడినా, గొంతులో ధీర్ఘకాల గరగరగాఉన్నా, పొడిదగ్గుఉన్నా, మలమూత్రవిసర్జనలో మార్పులు చోటుచేసుకున్నా, ధీర్ఘకాల అజీర్తి ఏర్పడినా, మింగడంలో ఇబ్బంది, శరీరబరువులో అర్ధకాని బరువులు ఏర్పడినా, అకారణంగా రక్తస్రావం ఏర్పడినా ఇటువంటి లక్షణాలు కనిపించినప్పుడు వైద్యులను సంప్రదించాలని కోరారు. కాగా ప్రత్యేక క్యాన్సర్ వైద్యనిపుణుల నేతృత్వంలో కంతారం వైద్యాధికారిణి డా.మజీదాబేగం, వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం సుమారు 400మందికి వైద్యపరీక్షలు నిర్వహించగా, మంగళవారం రాజేంద్రపాలెంలో వైద్యాధికారులు డా.సంపత్‌బాబు, డా.మనోజ్, వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో సుమారు 215మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు.

## రూ.35 లక్షలు అటవీ ఫలసాయం కొనుగోలు : జిసిసి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి

రాజవొమ్మంగి, మే 28, ప్రభాతవార్త



రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ పరిధిలో 2023.24సం.లో భాగంగా అటవీ ఫలసాయ రూ.35 లక్షల83 వేల419లు కొనుగోలు చేయడం జరిగిందనిరాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ మేనేజర్ విజయ లక్ష్మి తెలిపారు. రూ.40 లక్షలు లక్ష్యంతో మరలా ఏప్రియల్ నుండి ప్రారంబించడం జరిగిందన్నా రు.ఫలసాయ కొనుగోలు వివరాలను ఆమె వెల్లడించారు. పిక్కతో ఉన్న చింతపండు కిలో రూ.63లు వంతున 11,335 కిలోలకు రూ.7,14,105లు, తిప్పతీగ కిలో రూ.10లు వంతున 3,113 కిలోలు రూ. 31,130లు, కొంకుళ్ళు కిలో రూ.60లు వంతున 14,677 కిలోలు 8,80,620లు, ముసిడిపిక్కలు కిలో రూ.60లు వంతున 72 కిలోలు రూ.4,320లు, రెండో రకం రూ.70లు వంతున 1,092 కిలోలు రూ.76,440లు, మూడో రకం కిలో రూ.90లు వంతున 1,936 కిలోలు రూ.1,74.240లు, నల్లజీడి పిక్కలు కిలో రూ. 18 వంతున 16,358 కిలోలకు రూ.2,94,354లు, ఉసిరిపప్పు మొదటిరకం కిలో రూ.90లు వంతున 12 కిలోలు రూ.1080 లు, రెండో రకం కిలో రూ.80లు వంతున 200 కిలోలు రూ.16,000లు, గానుగపప్పు కిలో రూ.22లు వంతున 60 కిలోలు రూ.1,320లు, తేనె కిలో 200లు వంతున 6,915 కిలోలు రూ.13,83,000లు, తానికాయలు కిలో రూ.15లు వంతున 400 కిలోలు రూ.6,000లు, కరక్కాయలు కిలో రూ.18లు వంతున 45 కిలోలకు రూ.810లు వెచ్చించి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. సేల్స్‌మెన్లు, సేల్స్ ఉమెన్లు ఈకొనుగోలుకు కృషి చేసారని విజయలక్ష్మి వివరించారు. ఈకార్యక్రమంలో అక్కొండెంట్ గౌరమ్మ, మాతయ్యమ్మ,కాంట్రాక్ట్ సేల్స్‌మెన్లు లక్ష్మి, సుబాషిణి, చిన్నయ్య, సేల్స్‌మెన్ అబ్బాయిరెడ్డి, సిబ్బంది వీరభద్రరావు పాల్గొన్నారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనాలపై సమావేశం



రాజవొమ్మంగి, మే 28, ప్రభాతవార్త

వచ్చే నెల 12 తేదీ నుండి ప్రారంభమయ్యే పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మద్యాహ్న బోజన తయారీపై సమావేశం రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈసందర్భంగా సిఆర్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ పులిహోర, కిచిడి తయారీపై వివరించారు. వంట షెడ్ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మోనూ తయారీ సమయంలో తలకు టోపి ధరించాలని సిఆర్పీ సతీష్ తెలిపారు. విద్యార్థులకు వేడి చేసిన త్రాగునీటిని అందించాలని సిఆర్పీ మంగరాజు అన్నారు. చోడిపిండి, కోడిగ్రుడ్లు, బెల్లం నిల్వ వస్తువులు అయితే వినియోగించరాదని సిఆర్పీ ఆదినారాయణరెడ్డి వెల్లడించారు. ఈసమావేశంలో హెచ్ఎం గోపాలకృష్ణ, సిఆర్పీలు మంగరాజు, సతీష్, ఆదినారాయణరెడ్డి, శ్రీనివాస్, విష్ణువర్ధన్, 55 మంది అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, 44 మంది మిడ్డేమీల్స్‌వర్కర్లు, సిబ్బంది సుజాత, ఉష, అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

## జాతీయ అల్లూరి యువజన సంఘ సహాయ కార్యదర్శిగా భాస్కరమణి

రాజవొమ్మంగి, మే 28, ప్రభాతవార్త

జాతీయ అల్లూరి యువజన సంఘ సహాయకార్యదర్శిగా రాజవొమ్మంగికి చెందిన పల్లా బాస్కరమణిని ఎంపిక చేయడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ సంఘం ఏర్పడినప్పటి నుండి పలు కార్యక్రమాల్లో బాస్కరమణి చురుగ్గా పాల్గొనడంతో ఈఎంపిక జరిగిందని వీరభద్రరావు అన్నారు.

## కూనవరంలో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

కూనవరం, మే 28, ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలు కూనవరంలో మంగళవారం టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు బరపాటి ప్రకాశరావు, యడవల్లి భాస్కర్, పొడియం అప్పారావులు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీని స్థాపించిన 9 నెలల కాలంలోనే అధికారాన్ని చేపట్టి మూడు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొనసాగి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సంక్షేమ పథకాలు పేదలకు అందజేయడంలోనూ, మహిళలకు ఆస్తి హక్కు, కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం, పక్కా గృహాల నిర్మాణం లాంటి అనేక సంక్షేమ పథకాలను పేదలకు అందజేయడం జరిగిందని కీర్తించారు. సినీ రంగంలోనే కాక, రాజకీయ రంగంలో కూడా అగ్రగామిగా వెలుగొందారని కీర్తించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యడవల్లిల కన్యకా పరమేశ్వరి, హెచ్. రాము, సర్వేశ్వరరావు, చదలవాడ శివ, శివయ్య, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మహోన్నతుడు..సంక్షేమపథకాల పితామహుడు!

### ఘనంగా స్వర్గీయఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

కొయ్యూరు, మే28, ప్రభాతవార్త



సినీరంగంతోపాటు రాజకీయ రంగంలో కూడా మహోన్నతుడుగా రాణించి, రాష్ట్ర రాజకీయాలకు నూతన ఒరవడి సృష్టించి, అంత కుముందెన్నడూలేని సంక్షేమపథ కాలను ప్రవేశపెట్టిన ఘనత టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీము ఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావుకు దక్కుతుందని పలువురు మండలటిడిపినేతలు అభివర్ణించారు. మంగళవారం మండలకేంద్రంలోని రాజేంద్రపాలెంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్‌చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ టిడిపిని స్థాపించి కేవలం తొమ్మిదినెలల్లో అధికారంలోనికి వచ్చి ప్రపంచరికార్డు సృష్టిం చడంతోపాటు పేదవాడికి కూడు,గుడ్డ అందించిన తొలిముఖ్యమంత్రిగా చరిత్రలో చిరస్థాయిలో నిలిచారని మండలటిడిపి అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ, రాష్ట్రఎస్టీసెల్‌కార్యదర్శి కొర్రరామమూర్తి, మాజీఎంపిటిసిలు బి.శివరామ రాజు, పొత్తూరుదేముడు, మండలనేతలు పోటుకూరిసన్యాసిరావు, మట్టపర్తి రాజుబాబు, కొర్రపుల్లయ్య, సాలెబు సన్యాసిరావు, ఏలూరిరత్నం, పక్కుర్తికృష్ణ, వాసం రాము, బూదరాళ్లపండు, అన్నవరం, చింతానాగే శ్వర్రావు, పొట్టికలక్ష్మణరావు,జుర్రాచిట్టిబాబు, సంపరిరామకృష్ణ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ

### ప్రిన్సిపాల్ ఆర్.శిరీష



రాజవొమ్మంగి, మే 28, ప్రభాతవార్త

రాజవొమ్మంగి ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ప్రవేశానికి దరకాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రావి శిరీష తెలియజేస్తున్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు విడివిడిగా హాస్టల్స్ సౌకర్యం ఉందన్నారు.జనరల్, ఒకేషనల్ గ్రూపులు సౌకర్యం ఉందన్నారు. యంపిసి, బైసిపి, ఒకేషనల్ గ్రూపులకు తెలుగు, ఇంగ్లీషు మీడియం కూడా ఉన్నట్లు ఆమె వెల్లడించారు. ప్రతీ గదిలో ఎల్ఇడి, గ్రీన్ బోర్డు ఉన్నాయన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థినీ, విద్యార్థులు స్టడీ సర్టిపికెట్, పదోతరగతి ఉత్తీర్ణత మార్కులు జాబితా, మూడు పాస్‌పోటోలు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంక్‌ఖాతా జిరాక్సు కాఫీలతో బాటు ఒరిజనల్‌ను పరిశీలనకు తీసుకుని రావాలని ప్రిన్సిపాల్ అన్నారు. జిసిసి కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ కళాశాలలో ఒకటో తేదీ నుండి తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రిన్సిపాల్ శిరీష అన్నారు.


ప్రభాత వార్త

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

పెందుర్తి, చోడవరం, మాడుగుల, స్టీల్‌ప్లాంట్, ఎన్ఎడి, అడవివరం, విశాఖపట్నం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 03-06-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

డోర్ నెం.50-1-16/10/బి

దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా

సీతంపేట, విశాఖపట్నం -530016



HAVE A HOME & CAN FIN HOME

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

వైజాగ్ స్టీల్ ప్లాంట్ బ్రాంచ్, # 31-27-56/7, అన్నపూర్ణ థియేటర్ ఎదురుగా, దువ్వాడ స్టేషన్ రోడ్డు, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046. ఫోన్ : 0891-2747599, మొబైల్ : 76250 79173

Email : vizagsteelplant@canfinhomes.com

(CIN No.: L85110KA1987PLC008699)

స్థిరాస్తి అమ్మకపు ప్రకటన

[proviso to rule 9 (1)]

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 9 (1) ప్రకారం, బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, వైజాగ్ స్టీల్‌ప్లాంట్ బ్రాంచ్ వారిచే భౌతికంగా స్వాధీనత చేసుకోబడి తేది.19.06.2024 న "ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే" అనే ప్రాతిపాదికపై వేలం ద్వారా అమ్మకం జరుపబడును. కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే ఋణగ్రహీతలు : శ్రీ మాట్లా రామకృష్ణ & శ్రీమతి మాట్లా శాంతి కుమారి, హామీదారు : శ్రీ నేతాల శేషగిరి వార్లను తేది.28.05.2024 నాటికి రూ.39,06,081/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల ఆరు వేల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర రూ.27,80,000/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే) మాత్రమే) ధరావత్తు రూ.2,78,000/- (అక్షరాల అక్షరాల రెండు లక్షల డెబ్భై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం జిల్లా, పెందుర్తి ఎస్ఆర్ఓ పరిధి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చినముషిడివాడ గ్రామం యొక్క సర్వే నెం.182/2 ప్రకారం ప్లాట్ నెం.31 నందు టీచర్స్ లే-అవుట్, సుజాత నగర్ ఏరియా వద్ద గల మొత్తం విస్తీర్ణం 266.66 చ॥గ॥లులోని 178 చ॥గ॥లు విస్తీర్ణం నందు అవిభాజ్యమైన మరియు నిర్ధిష్టపరచని వాటాతో ఉన్న 44.5 చ॥గ॥లు లేదా 37.207 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలం నందు "నవనిర్మాణ్ అవశ్య-1 యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లింత్ ఏరియా 825 చ॥అ॥లు + కామన్ ఏరియా 275 చ॥అ॥లు = 1100 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలతో కలిపి) ఉన్న నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.జి-1 మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని 80 చ॥అ॥లు కార్ పార్కింగ్‌తో కలదు. హద్దులు : ఉత్తరం : 40 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.33, పడమర : ప్లాట్ నెం.30, దక్షిణం : ప్లాట్ నెం.35. కొలతలు : తూర్పు నుండి పడమర : 40'.0" అ॥లు లేదా 12.19 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం : 60'.0" అ॥లు లేదా 18.29 మీ॥లు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.జి-1 తో ఉన్న నివాసయోగ్యమైన యూనిట్ యొక్క హద్దులు : తూర్పు : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, దక్షిణం : లిఫ్ట్, కామన్ కారిడార్ మరియు మెట్లు, పడమర : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, ఉత్తరం : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్.

ఋణభారములు : లేవు

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్ : (https://www.canfinhomes.com/SearchAuction.aspx) నందు ఇవ్వబడినవి.

తేది : 28.05.2024

ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

## ఘనంగా మొగధారమ్మ తల్లి పండుగ మహోత్సవం

పీఎం పాలెం, మే 28, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం, 7వ వార్డు, పాత మధురవాడ మెట్టులో శ్రీశ్రీశ్రీ మొగధారమ్మ తల్లి పండుగ మహోత్సవం, నందమూరి తారక రామారావు 101 జయంతి సందర్భం గా టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగోతి శివాజీ ఆధ్వర్యంలో మొగధారమ్మ తల్లి ఆలయానికి వచ్చిన భక్తులకు మజ్జిగ, పులిహోర పంపిణీ కార్యక్రమం జరిగింది. విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నాగోతి సూర్యప్రకాష్, ఐటీడీపీ భీమిలి నియోజకవర్గం ప్రధానకార్యదర్శి జే.పీ రాజు, మురళి, కాశీ, రాజు, ఈశ్వరరావు, గోపి, తాతారావు, కృష్ణ, కోటేశ్వరరావు, రామారావు, సాయి శ్రీనివాస్, వరలక్ష్మి, ఎన్.లక్ష్మి, హసీనా, కుమారి, లీల, సంతోషి, రాణి, సత్యవతి, వెంకటలక్ష్మి, డొంక్కి, రోజా, రాంబాబు, కోటి తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిపాకలో స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు

ఎటపాక, మే 28, ప్రభాతవార్త



మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏలూరు వెంకన్న ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగువారి ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని, రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన అమలు చేసిన పథకాలనే అందరూ అవలంభిస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో మరింతగా ప్రజలకు దగ్గర అవుతామని జూన్ 4 తెలుగు దేశం పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాధించడం తధ్యం అని అన్నారు. అనంతరం 450 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్, సర్పంచ్ కొర్స భద్రమ్మ,వంగేటి సూర్యం, రెడ్డి రామకృష్ణ వీర్ల శ్రీకాంత్ క్లస్టర్ ఇంచార్జ్ మాచినేని రాజేష్, నలజాల వెంకటేశ్వరరావు, పోలవరం ముంపు మండలాల అధ్యక్షుడు గడేసుల, రంజిత్, దొండమూడి రాంబాబు, గొంటెల నరేష్ ఎర్ర మహేష్, గడిమల రాము దుద్దుకూరి సింహాద్రి (వెంకన్న) గడేసుల శ్రీను బోల్ల వెంకన్న, బొల్ల నరసింహ రావు, విజ్జగిరి రవితేజ, గోర్ల శ్రీను గోరుముచ్చు రాము నూకల దివ్య, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరదలే ప్రధాన అంశంగా సమావేశం

ఎటపాక, మే 28, ప్రభాతవార్త



గోదావరి వరదల సమయంలో వరద బాధితుల సహాయం చేయు విషయంలో సంబంధిత శాఖల అధికారులు ముందస్తు చర్యల లో భాగంగా బాధితులకు అన్ని ఏర్పాట్లు చేయాలని వారికి వరద బాధితులు కూడా సహకరించాలని స్థానిక జడ్పీటీసీ ఉబ్బా సుస్మిత అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళ వారం ఎంపీపీ కాక కామేశ్వరి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరిగింది. ఇటీవల మరణించిన ఎంపీటీసీ వర్సా బాలకృష్ణకి తొలుత సమావేశంలో సంతాపం ప్రకటించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీడీఓ మురళీకృష్ణ నిర్వహించగా తొలుత వరదల సీజన్ నేపథ్యంలో చింతూరు ఐటీడీఏ పీవో సోమవారం అధికారులతో నిర్వహించిన ముందస్తు సమావేశ వివరాలను ప్రజా ప్రతినిధులకు వివరించారు. అలాగే పూర్తి స్థాయి సమావేశం ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత జరుగుతుందన్నారు. ఇదే సందర్భంలో మాట్లాడిన జడ్పీటీసీ బఫర్ స్టాక్ ముందుగా ఏర్పాటు చేసుకోవాలని, ముంపు గ్రామాల ప్రజల రాకపోకలకు ఇప్పటికే ప్రతిపాదనలో ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా వరద హెచ్చరికలు ప్రకటించగానే దాని కనుగుణంగా పునరావాసాలకు తరలివెళ్లే క్రమంలో ప్రజలు తమ బాధ్యత భావించి అధికారులకు సహకరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ ఒక ప్రజాప్రతినిధి మరణిస్తే సంబంధిత జనరల్ బాడీ మీటింగ్‌లో సంతాపం తెలపటం సముచితమే అయినప్పటికీ ఈ విషయంలో అందరి ప్రజా ప్రతినిధులకు సమాన న్యాయం జరగాలని అభిప్రాయ పడ్డారు. అలాగే మండలంలో భూ తగాదాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితి నెలకొందని రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేసి వాటిని తగ్గించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ తన తోటి ఎంపీటీసీ బాలకృష్ణ మృతిని జీర్ణించుకోలేక పోతున్నానని ప్రతి ఎంపీటీసీ సమావేశంలో తన పక్కనే కూర్చునే అతనితో కల్సి ప్రజా సమస్యలపై మాట్లాడేవాడినంటూ ఉద్వేగానికి లోనయ్యారు. అలాగే గత ఏడాది వరదల సమయంలో తన అనుభవాలను వివరించారు. ఎంఈఓ బాలరాజు, ఎన్ఆర్ఈజీయస్ ఏపీఓ రామయ్య, తెలుగు పీఏయం స్వామి, డీఆర్ఓ మూర్తి, రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ జయలక్ష్మి, వివిధ శాఖల జెఈలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మరపురాని మహామనిషి నందమూరి తారక రామారావు

### తెలుగువారికి నందమూరి తారక రామారావు సేవలు చిరస్మరణీయం -సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలు

మాధవధార, మే 28, ప్రభాతవార్త



మరపురాని మహమనిషి నందమూరి తారక రామారావు అని తెలుగువారికి నందమూరి తారక రామారావు సేవలు చిరస్మరణీయమని 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ అన్నారు. నందమూరి తారకరామరావు 101వ జయంతి సందర్భంగా స్థానిక 50వ వార్డులో సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 50వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద గల ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, ఏపీ స్టేట్ మైనారిటీ సంఘం అధ్యక్షులు మహమ్మద్ నజీర్, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ఆర్‌కె ప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేసి,పేద మహిళలకు చీరలు పంపిణి చేశారు. ఇందులో భాగంగా సీనియర్ నాయకులు, కార్యకర్తలను సత్కారం చేసారు.ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ తెలుగువారికి ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం అని, ఎన్నో సంస్కరణలకు ఎన్టీఆర్ నాంది పలికారని, ఎన్టీఆర్ యుగపురుషుడు ఆయన నెలకొల్పిన తెలుగు దేశంపార్టీ ఓ ప్రభంజనం. ప్రజాసంక్షేమాన్ని ప్రవేశపెట్టిన మొదటి సీఎం ఎన్టీఆర్ నటనలో తొలి పది స్థానాలు ఆయనవే' అని అన్నారు. రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షులు బొందల మదన్ మోహన్, సనపల రామచంద్ర రావు,ఎండా ధాత్రి, చక్రి, పప్పుల గౌరి, నరసింహ స్వామి, అజయ్, నాగన్న, నంబల్ల నాగరాజు, అప్పలనాయుడు, శేఖర్, పెంటకోట శ్రీను, నంబాళ్ల సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుగ పురుషుడికి ఘన నివాళులు


డుంబ్రిగుడ, మే 28, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని స్థానిక కిడారి భవనంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు టీ.సుబ్బారావు ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత నట సౌర్వభౌమ నటరత్న పద్మశ్రీ, తెలుగుదేశం పార్టీ స్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన అనేక సేవలపై పలువురు తెలుగుదేశం పార్టీ శ్రేణులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు, అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కే.సుబ్బారావు, పిఎస్ బ్యాంక్ మాజీ ప్రెసిడెంట్ భాస్కరరావు, సూపర్ ఎంపీటీసీ సింహాద్రి, మండల యూత్ ప్రెసిడెంట్ రమేష్, మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పవన్ కుమార్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దిరాల నిరీక్షణ రావు, మాజీ సర్పంచ్ భీమన్న, కృష్ణారావు, దన్ను, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో ఆటల పోటీలు

డుంబ్రిగుడ రూరల్, మే 28, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉన్న శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళ వారం మ్యూజికల్ చైర్ పోటీలను విద్యార్థిని విద్యా ర్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని వారి వారి నైపుణ్యతని వెలికితీయడానికే ఈ పోటీలను నిర్వహిస్తున్నామని శాఖ గ్రంథాలయ అధికారి శెట్టి సునీత అన్నారు. ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## సత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థికి యూనివర్సిటీ మొదటి ర్యాంకు

మాధవధార, మే 28, ప్రభాతవార్త



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో బిబిఎ కోర్సులో కుమారి కె.రమ్య 9.07 గ్రేడ్ పాయింట్లుతో ఆంధ్రా యూనివర్సిటీ 2024 పరీక్ష ఫలితాలలో యూనివర్సిటీ మొదటి ర్యాంకును సాధించింది. జిల్లా స్థాయిలో కూడా బిబిఎ కోర్సులో 2024 యూని వర్సిటీ పరీక్ష ఫలితాలలో రమ్యకు మొదటి స్థానం, కుమారి ఊర్మిక 8.86 గ్రేడ్ పాయింట్లుతో రెండవ స్థానం సాధించారు. ఇంతే కాకుండా ఈ పరీక్ష ఫలితాలలో బీఎస్సీ కోర్సులో ఎంపిసి గ్రూపులో మిస్టర్ జె.గుణశేఖర్ 8.95, ఎంపిసి ఎస్ గ్రూపులో మిస్టర్ డి.కార్తీక్ 8.46, ఎంసిసిఎస్ గ్రూపులో మిస్టర్ ఎన్ జోషన్ కుమార్ 8.86, సిబి జెడ్ గ్రూపులో కుమారి టి.కీర్తి 8.81, కుమారి ఏ.శ్రావణి 8.77, బి.కామ్ కోర్సులో కుమారి కే.వైష్ణవి. 8.42, కుమారి పి.ఆశ్రిత 8.31, బిఏ కోర్సులో కుమారి డి.మానస 8.42 గ్రేడ్ పాయింట్లును సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను అభినందిస్తూ కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణరావు ఈ విద్యార్థులు సాధించిన విజయం కళాశాలకు గర్వ కారణము అని, మిగతా విద్యార్థులు వీరిని చూసి స్ఫూర్తి పొంది రాబోయే పరీక్షలలో మంచి రిజల్ట్ తీసుకొని రావాలని, రమ్య, ఊర్మిక మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎంవి సాయి దేవమణి, సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా. రామమూర్తి, 2 అంధ్ర గర్ల్స్ ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ గోపేన్దర్ కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎం.పీ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

అనకాపల్లి, మే 28, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా అనకాపల్లి పట్టణం లో ఉన్న ఎం.పీ అభ్యర్థి సీ.ఎం రమేష్ కార్యాలయంలో జిల్లా కూటమి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు, సీనియర్ నాయకులు కాటా రమేష్ మాట్లాడుతూ సీ.ఎం రమేష్ ఆదేశాలు మేరకు ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నాం అని, క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహా నాయకునిగా తీర్చిదిద్దాయన్నారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అని త్రికరణ శుద్ధిగా నమ్మిన ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారని, పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారన్నారు. సంక్షేమంతో పాటే అభివృద్ధి, పాలనా సంస్కరణలకూ బాటలు వేశారని, ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని ఎన్టీఆర్ చాటి చెప్పారని అన్నారు. పేదరికం లేని రాష్ట్రం కోసం, తెలుగు జాతి వైభవం కోసం ఎన్టీఆర్ తన జీవితాన్ని అంకితం చేశారని తెలుగు ప్రజలకు సంక్షేమం అంటే తారక రామారావు నేటికి గుర్తొస్తారని కొనియాడారు. కార్యక్రమంలో కోట్ల శ్రీనివాస్, కొండలరావు మాస్టర్, పూడి పరదేశీ నాయుడు, చంద్రశేఖర్, వెంగలరావు, క్రాంతికుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గర్భిణులకు, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

అనకాపల్లి, మే 28, ప్రభాతవార్త



తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా స్థానిక వంద పడకల ఆసుపత్రిలో మంగళవారం రోగులకు, గర్భిణీలకు రొట్టెలు, పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు తదితరులు ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## 148 వాహనాలను సీజ్ చేసిన అనకాపల్లి జిల్లా పోలీసులు

అనకాపల్లి, మే 28, ప్రభాతవార్త



జిల్లాలో 20 ప్రదేశాల్లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి 818 వాహనాలను తనిఖీ చేసి, 157 వాహనాలను (152 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 1 కారును) సీజ్ చేసి, 8 కేసులు జిల్లా పోలీసులు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు పరవాడ సబ్ డివిజన్, అచ్యుతాపురం ఇన్స్‌పెక్టర్ ఎం.బుచ్చిరాజు ఆధ్వర్యంలో ఎస్సైలు నారాయణరావు, రామారావు మరియు పరవాడ సబ్ డివిజన్ పోలీస్ సిబ్బందితో కలిసి సంయుక్తంగా అచ్యుతాపురం, ఎస్.సి.జెడ్ కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో సరైన ధృవీకరణ పత్రాలు లేని 79 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్ మోహన్ ఆధ్వర్యంలో నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హరి, నర్సీపట్నం టౌన్ ఇన్స్‌పెక్టర్ క్రాంతి కుమార్, మాకవరపాలెం ఎస్సై రామకృష్ణా, నర్సీపట్నం సబ్ డివిజన్ పోలీస్ సిబ్బందితో కలిసి సంయుక్తంగా మాకవరపాలెంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధృవీకరణ పత్రాలు లేని 49 ద్విచక్ర వాహనాలు, 1 కారును స్వాధీనం చేసుకున్నారు. అనకాపల్లి రూరల్ ఇన్‌సెక్టర్ ధనుంజయరావు ఆధ్వర్యంలో ఎస్సై తేజేశ్వరరావు మరియు అనకాపల్లి సబ్ డివిజన్ సిబ్బందితో అనకాపల్లి మండలం, శంకరం గ్రామం, ఎన్.టీ.ఆర్ కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధృవీకరణ పత్రాలు లేని 17 ద్విచక్ర వాహనాలు, స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు సంబంధిత గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగే విధంగా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు, అనుమానస్పద వ్యక్తుల కదలికలు గుర్తించేందుకు, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. రికార్డులు సక్రమంగా లేని వాహనాల పరిశీలించి, పత్రాలు సక్రమంగా ఉన్న వాహనాలను రిలీజ్ చేస్తామని, రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. అనుమానస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసేందుకు ఎస్పీ ఆదేశాలతో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. ప్రజలు ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన రాదని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లలో అనకాపల్లి, నర్సీపట్నం, పరవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి



యలమంచిలి, మే 28, ప్రభాతవార్త

స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. యలమంచిలి పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సోమవారం యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా స్వర్గీయ ఎన్.టి.రామారావు చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం కేకును కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల అభిమానాన్ని గౌరవాన్ని ప్రపంచం మొత్తానికి చాటిన మహనీయుడని కొనియాడారు రాజకీయం గ్రామీణ ప్రాంతంలో కూడా తెలిసే విధంగా మొదటి ప్రస్థానంలోనే రాజకీయాన్ని అందరికీ పరిచయం చేశారు బడుగు బలహీన వర్గాలకు మేలు చేరే విధంగా ఆయన పాలన చేశారు తద్వారా తెలుగుదేశం పార్టీ పేదల పార్టీగా గుర్తింపు పొందింది అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు లాలం భవాని, కొలుకులూరి విజయబాబు, ధూళి రంగనాయకులు తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు గొర్ల నానాజీ కర్ణం రవి భారీ స్థాయిలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో చిన్నారులకు ఆటల పోటీలు

నక్కపల్లి, మే 28, ప్రభాతవార్త



విద్యార్థులు బాల్య దశ నుంచి క్రీడా సాధన చేయడం వల్ల ఉపయోగం ఉంటుందని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు మేడిత వెంకటరమణ అన్నారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖ గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయాధి కారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా చిన్నారులకు మ్యూజికల్ చైర్ ఆటల పోటీలు నిర్వహించారు. రిసోర్సు పర్సన్‌గా ఆంగ్ల ఉపాధ్యాయుడు వెంకటరమణ పర్యవేక్షణలో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ప్రథమ స్థానం కట్టా హేమ ద్వితీయ స్థానం గట్టెం పూజిత, తృతీయ స్థానం గాలి రేష్మాంబిక ఎంపికయ్యారు. విజేతలకు జూన్7న ముగింపు సభలో బహుమతులు అందజేస్తామని గ్రంథాలయాధికారి జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వి.రమణమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## మునగపాక గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

మునగపాక మే 28 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి,చలనచిత్ర విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డా.నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు మునగపాక టిడిపి కార్యాలయంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మంగళ వారం నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, విల్లూరి నూక నర్సింగరావు, అనకాపల్లి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మళ్ల వరహ నరసింహారావు, అనకాపల్లి జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధికారి ప్రతినిధి బీలా స్రవంతి లక్ష్మణరావు, టిడిపి సీనియర్ నాయకులు ఆడారి కన్నారావు, పెంటకోట శ్రీరామమూర్తి, మళ్ల శేషు,ఆడారి లక్ష్మణరావు, శరగడం జగన్, బొడ్డేడ రామనాయుడు, వెలగా మురళి, పూసర్ల సత్యనారాయణ,సూరిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు.

## నూకాంబికా అమ్మవారి ఆలయంలో చోరీ



యలమంచిలి, మే 28, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల నూకాంబికా అమ్మవారి ఆలయంలో మంగళవారం మధ్యాహ్నం హుండీలు చోరీకి గురైనట్టు ఆలయ కమిటీ వారు సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రతినిత్యం మాదిరిగానే ప్రధాన తలుపులు తెరిచే ఉండగా ఆలయంలో గల సీసీ కెమెరాలు నిలుపుదల చేసి హుండీలు చోరీకి పాల్పడినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. పోలీసులు దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ పైడిమాంబ పండుగ మహోత్సవం



గాజువాక, మే 28, ప్రభాతవార్త

గాజువాక పాతకర్నవానిపాలెం గ్రామ దేవత పైడిమాంబ పండుగ గ్రామ యువ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న కూటమి అభ్యర్ది పల్లా శ్రీనువాసరావు అమ్మవారిని దర్శించుకున్నారు. దేవతా మూర్తుల బండ్ల వేషాలు, కాళీమాత నృత్యాల కార్యక్రమాన్ని కరణంరెడ్డి నరసింగరావు సిరసపల్లి అప్పారావు కరణం కనకారావు ప్రారంభించారు. పల్లా మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. నరసింగరావు మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని సంస్కృతి సాంప్రదాయాలను చాటిచెప్పే విధంగా గ్రామ దేవతల పండుగలు ప్రతి ఏటా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా పలువురు. కళాకారులకు బొమ్మలు అమ్మేవారికి పూజా సామగ్రి అమ్మే వారికి ఉపాధి కల్పించినట్లు అవుతుందని అన్నారు. బంధు మిత్రులతో కలిసి జరుపుకోవడంతో దృఢమైన ఆప్యాయతతో కుటుంబ సంబందాలు ఏర్పడతాయని అన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కరణం సురేష్, కరణంరెడ్డి రాము, గొంతిన దేముడు మడగల కన్నయ్య, కరణం శ్రీను సాలాపు నూకరాజు జనపరెడ్డి మణి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులు పెద్దలను గౌరవించాలి

గాజువాక, మే 28, ప్రభాతవార్త




చిన్నారులు పెద్దలను గౌరవించాలని, వారిని ఆదరణతో చూడాలని ప్రముఖ కార్మిక నాయకులు బి.సత్యానందం అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ చిన్నారులు విలువలను పాటించేలా ఉండాలని అన్నారు. జంతువులను ఆదరంగా చూడడం, ప్రకృతిని పరిరక్షించడం, సాటి మనుషుల పట్ల ప్రేమ గౌరవం కలిగి ఉండడం, ఇతరుల కోసం తమ సుఖాన్ని త్యాగం చేయడం మొదలైన విలువలను చిన్నతనం నుండి అలవాటు చేసుకోవాలని ఆయన అన్నారు. మానవతా విలువలకు సంబంధించిన అనేక కథలను ఆయన చిన్నారులకు తెలియజేశారు. వీటిని చిన్నారులు ఎంతో ఆసక్తితో విన్నారు. అనంతరం జాతీయ సేవా పథకం వారంటీర్ హర్షితా రాణి ఆధ్వర్యంలో చిన్నారులకు నృత్యం చేయడంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. శిబిరంలో భాగంగా మంగళవారం చిన్నారులకు అనేక ఆటల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, ప్రముఖ రచయిత కె.సత్తిరాజు, గ్రంథాలయ అధికారి వి.అజయ్ కుమార్ పాల్గొన్నారు. శిబిరంలో చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్రుల ఖ్యాతిని విశ్వవిఖ్యాతం చేసిన మహనీయుడు ఎన్టీఆర్



మునగపాక, మే 28, ప్రభాతవార్త

విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ పద్మశ్రీ డా.నంద మూరి తారకరామారావు 101వ జయంతిని నాగులాపల్లిలో మండల టీడీపీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, మునగపాకలో నారా లోకేష్ యువసేన మండల అధ్యక్షులు దాడి అప్పల నాయుడు, గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా యలమంచిలి టీడీపీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ హాజరయ్యారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. అనకాపల్లి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి దాడి ముసిలి నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మళ్ల వరహా నర్సింగరావు, టీడీపీ నాయకులు మళ్ల శేషు, వెలగ మురళి తదితరులు పాల్గొన్నారు.

## యుగపురుషుడు ఎన్.టి.ఆర్ జయంతి

### మండలంలో పలు గ్రామాల్లో జయంతి వేడుకలు

గొలుగొండ, మే 28, ప్రభాతవార్త



యుగ పురుషుడు ఆంధ్రులందరూ అన్న అని పిలుచుకునే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి మండలంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు వాడి ఖ్యాతిని దేశం నలుమూలల ఇముడింపజేసిన మహా నటుడు పేదల పెన్నిధి అన్న ఎన్టీఆర్ స్ఫూర్తి నేడు తెలుగుదేశం పార్టీకి మార్గదర్శమని మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. జయంతి వేడుకలను ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి పార్టీ నాయకులకు నాయకులతో కలిసి నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి రాష్ట్ర రాజకీయాలను సామాన్యుడు కూడా అర్థమయ్యేలా, ప్రజా సేవలో ఎవరైనా అవకాశం పొందవచ్చని నిరూపించిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. నేడు ఇంతటి ప్రజాదరణ ఉన్న నాయకులు పార్టీ ఒక తెలుగుదేశమేనని కొనియాడారు. పేదలకు తీసుకొచ్చిన సంస్కరణలు, బడుగు బలహీన వర్గాలకు కల్పించిన అవకాశాలు, మహిళలకు ఆస్తి హక్కు రిజర్వేషన్ తీసుకొచ్చి చరిత్ర సృష్టించారన్నారు. కార్యకర్త కూడా ఉన్నది పదవుల అనుభవించే ప్రజల్లో తమ ఉనికిని చాటేలా అవకాశం కల్పించింది తెలుగుదేశం పార్టీ ఒక్కటేనని ఆయన అన్నారు. కొత్త జోగుంపేట తోపాటు పలు గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు ఎన్టీఆర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, గడ్డం సత్యనారాయణ, గొర్లి సత్యనారాయణ గెద్దం ఆనంద్, గడ్డం నానాజీ, గండేపల్లి రాము, రమేష్‌తో పాటు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లల అభిరుచులకు అనుగుణంగా షాపీ్స

విశాఖపట్నం,మే 28 ప్రభాతవార్త

పిల్లల అభిరుచులకు అనుగుణంగా షాప్సీ అందుబాటులోకి తీసుకొచ్చింది. వినియోగదారులు ఇప్పుడు ఆట వస్తువులు ప్యాషన్, స్కూలుకి అవసరమైన వస్తువులు తదితర వస్తువులు మొదలైన వివిధ వార్గాలతోపాటు 0-2 ఏళ్ళు వయస్సు నుండి 12 ఏళ్ళు దాటినవరకూ ఉన్న పిల్లల దుస్తులు ఎంపిక చేసుకోవచ్చును ఈ కామర్స్ ప్లాట్‌ఫారమ్ అయిన ఫ్లిప్‌టాప్, షాపీ రాబోయే వేసవి విరామం యొక్క ఉత్సాహాన్ని జోడిస్తూ, పిల్లలు కోసం ఉత్తేజకరమైన సేకరణను ఆవిష్కరించింది. ఈ షాప్‌లో 100కు పైగ అవసరాతో పాటు అన్నిటిని అందిస్తోంది. అందరికీ సరసమైన ధరలను నిర్ధారిస్తూ విక్రేతలు అందించే జాబితా చేయబడిన ఆకర్షణీయమైన ధరలు 25రూపాల నుండి ప్రారంభంకానున్నాయి. టాప్ కేటగిరి 49రూ నుంచి నేర్పించే ఆట బోమ్మలు రూ150 నుండి పిల్లలు దుస్తులు ఉంటాయని తెలిపారు.

# ఎరువులు పురుగుమందులపై జిల్లా స్థాయి సదస్సు



బొబ్బిలి, మే 28, ప్రభాతవార్త

జిల్లా వ్యవసాయాధి కారివిఎల్‌టి రామారావు జిల్లాలో పురుగు మందులు, ఎరువులుడీలర్లు లైసెన్స్‌లు సక్రమంగా ఉంచాలని అన్నారు. ఎక్కడ ఏవిధమైన జాగ్రత్తలు పాటించని డీలర్లపై విజిలెన్స్ అధికారి వెంటనే లైసెన్స్ రద్దచేసే అవకాశం ఉందని అన్నారు. బొబ్బిలి డివిజన్ పరిదిలో డివిజనల్ అధికారి మజ్జి శ్యామ్‌సుందర్ అద్యర్యంలో సమావేశం నాలుగు మండలాకు చెందిన డీలర్లుతో సమావేశం ఏర్పాటు చేసారు. జాగ్రత్తలు పాటించకపోతే మీయొక్క వ్యపారం కొనసాగించలేరని అన్నారు. రైతులు పచ్చిరోట్టిఎరువులు, వరివిత్తనాలు ఎరువులు పంపిణీకి సంబందించి శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. అ కార్యక్రమంలో నాలుగు మండలాకు చెందిన వ్యవసాయాదికార్యులు జిల్లావ్యవసాయాది అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో బూకబ్జాలపై చర్యలు తీసుకోండి

బొబ్బిలి, మే 28, ప్రభాతవార్త



ఇందిర్మకాలనీలో భూకబ్జా లుపైచర్యలు తీసుకొవాలని సిపిఐ పార్టీ ఉన్నతాది కార్లుకు డిమాండ్ చేసారు. కొంతమంది భూకబ్జాదారులు ఆగడాలు అడ్డుఅదుపు లేకుండా ఉన్నాయి నివీటిపై ప్రభుత్వ అధికార్లు వెంటనే చర్యలు తీసుకొని నిజమైన లబ్ధిదారులకు చెందేవిదంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నిలకల పనిలో ప్రభుత్వఅదికార్లు ఉంటే కబ్జాదారులు అదే అదునుగా అక్రమ నిర్మాణాలు చేపడతున్నారని అన్నారు. వీటిపై రెవిన్యూ మున్సిపల్ అధికార్లు దృష్టిసారించాలని అన్నారు. ఈకార్యక్రమంలో పి కృష్ణ,వై బాబ్జి కోటఅప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో రాజకీయ చైతన్యం నింపిన మహానుభావుడు ఎన్టీఆర్

## టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు

నెల్లిమర్ల, మే 28, ప్రభాతవార్త



ప్రజల్లో రాజకీయ చైతన్యం నింపిన మహానుబావుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్లలోని టిడిపి కార్యాలయంలో పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం స్వర్గీయ ఎన్‌టిఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు



ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి బంగార్రాజు, ఆనంద్‌కుమార్, సువ్వాడ రవిశేఖర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే పార్టీ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో బంగా రాజు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశ రాజధాని ఢిల్లీలో నిలబెట్టిన ఘనత స్వర్గీయ ఎన్‌టిఆర్‌దేనని అన్నారు. సంక్షేమ పాలకుడుగా పేరొందిన ఎన్‌టిఆర్‌ను తెలుగు రాష్ట్రాల ప్రజలు మరిచిపోలేరని అన్నారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్‌టిఆర్ అని బంగార్రాజు గుర్తు చేశారు. సమావేశం అనంతరం పట్టణంలోని కన్యకాపరమేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్దులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, విశాఖ నార్త్ నియోజక వర్గ పరిశీలకుడు, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, పార్టీ నాయకులు వెంపడాపు సూర్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్, అవనాపు సత్యనారాయణ, రెడ్డి వేణు, తాడ్డి సత్యనారాయణ, బొంతు వెంకటరమణ, దంతులూరి అజయ్‌బాబు, పోతల రాజప్పన్న, నల్లం శ్రీనివాసరావు, దన్నాన రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం రుచిగా వండేందుకు శ్రద్ధ తీసుకోవాలి

## జిల్లా ఉప విద్యాశాఖాధికారి రమణ

నెల్లిమర్ల, మే 28, ప్రభాతవార్త



మద్యాహ్న భోజన పథకం ఆహార పదారా ్థలను రుచి కరంగా వండేందుకు ఎండిఎం మహిళలు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని జిల్లా ఉప విద్యాశాఖాధికారి కె.వి.రమణ అన్నారు. ఎండిఎం మహిళలకు సా ్థనిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప విద్యాశాఖాధికారి రమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎండిఎం మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రతి రోజు వంట చేసి విదార్దుల కడుపు నింపే ఎండిఎం మహిళలను నిజంగా అన్నపూర్ణకు ప్రతిరూపమని వర్ణించారు. విద్యార్దులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాల్లో మద్యాహ్న భోజన పథకం కీలకమని అన్నారు. విద్యార్దులకు భోజన సదుపాయం అందించడంలో మహిళలు ఎంతో కష్టపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్దులకు పౌష్టికాహారం మరింత రుచిగా అందించేందుకు ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నారని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రత్యేక వీడియోల ద్వారా ఆహార పదార్థాలను రుచి కరంగా వండే విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎండిఎం కోఆర్డినేటర్ కె.సత్యం, నెల్లిమర్ల ఎంఇఓ 1 ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, విజయనగరం ఎంఇఓ సిహెచ్ ఆనందమూర్తి, గుర్ల ఎంఇఓ 2 మజ్జి శ్రీనివాసరావు, రీసోర్స్ పర్సన్‌లు కిరణ్‌కుమార్, రమా, సిఆర్‌ఎంటి, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

# అలబాన వీధిలో అక్రమణ దారులపై చర్యలు చేపట్టాలి

నెల్లిమర్ల, మే 28, ప్రభాతవార్త



నగరపంచాయితీ పరిధిలోని అలబానవీధిలోని సర్వే నం.312లో ఉన్న ప్రభుత్వ రస్తాను ఆక్రమించిన వ్యక్తులపై చర్యలు చేపట్టాలని నగర పంచాయితీ 7వ వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నెల్లిమర్ల పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు ఆయన తెలిపారు. అదే ప్రాంతానికి చెందిన పి.కిరణ్‌తో పాటు పలువురు ఈ ఆక్రమణలకు సహకరించారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ రస్తాను ఆక్రమించడం వల్ల రస్తా కుచించుకుపోయి ఆ ప్రాంత వాసులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రసాద్ పోలీసుల దృష్టికి తీసుకువెళ్లారు. రస్తా స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా అదే స్థలంలో పూరి పాకను కూడా నిర్మించారని ఆయన ఆరోపించారు. పోలీసు, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి రస్తా ఆక్రమణలను తొలగించాలని ప్రసాద్ డిమాండ్ చేశారు

# గోస్తనీ నదిలో స్నానానికి దిగి ముగ్గురు యువకులు మృతి

## మృతులు విజయనగరం కంటోన్మెంట్ ప్రాంత వాసులు

శృంగవరపుకోట, మే 28, ప్రభాతవార్త



జామి మండలం జాగరం సమీపంలోని గోస్తనీ నదికి సంబంధించిన వాటర్ ఫాల్స్‌లో విషాదం చోటు చేసుకుంది. స్నానానికి దిగిన ముగ్గురు యువకులు నీటిలో మునిగి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం కంటోన్మెంట్ ప్రాంతానికి చెందిన ముస్లిం యువకులు మొత్తం ఆరుగురు మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు వాటర్ ఫాల్స్‌లో స్నానానికి దిగారు. నది



ప్రవాహం ఎక్కువగా ఉండడంతో వారిలో మహ్మద్ రజాక్ (14), మహ్మద్ షాహిద్ ఖాన్(17), మహ్మద్ ఆశ్రీప్(17) తొలుత గల్లంతయారు. పోలీసులు హుటాహుటిన ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను రప్పించి వారితో గాలించడంతో చివరకు ముగ్గురు మృత దేహాలు లభ్యమయ్యాయి.



ఒకే సంఘటనలో ముగ్గురు యువకులు మృతి చెందడంతో ఆ ప్రాంతం అంతా బంధువుల రోదనలతో మునిగిపోయింది. విజయనగరంలో వారి స్వస్థలంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇప్పుడే వస్తామని ఇంటి వద్ద చెప్పి తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారంటూ వారి తల్లిదండ్రులు, బంధువులు రోదిస్తున్నారు. సంఘటనా స్థలానికి శృంగవరపు కోట రూరల్ సిఐ హెచ్.ఉపేంద్రరావు, జామి ఎస్ఐ వీరబాబు చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రేపు సంతబొమ్మాళి మండల పరిషత్ సమావేశం



సంతబొమ్మాళి, మే 28, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఉమాసుందరి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి గౌరవ సభ్యులు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు. అలాగే మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు. గైర్హాజరైన అధికారులపై ఉన్నతాధికారుల చర్యల కోసం సిఫార్సు చేస్తామని అందులో పేర్కొన్నారు.

# పారిశుధ్యం, త్రాగునీరు సమస్యలను పరిశీలించిన కమిషనర్

రాజాం మే 28, ప్రభాతవార్త



రాజాం పురపాలక సంఘ పరిధిలో ఉన్న పలు వార్డుల్లో పర్యటిస్తూ పారిశుధ్య పనులను త్రాగు నీరు సమస్యలను దగ్గరుండి తెలుసుకుని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మున్సిపాలిటీ సిబ్బందికి ఆదేశించారు. అదే విధంగా పురపాలక సంఘ పరిధిలో సరఫరా చేస్తున్న త్రాగునీరును పరిశీలించారు. స్థానిక ఆదర్శనగర్ కాలనీ దగ్గరలో ఉన్న స్క్రాప్ షాపులను, వస్త్రపురికాలనీ దగ్గర్లో ఉన్న జూట్ ఫ్యాక్టరీ యాజమాన్యంతో మాట్లాడి అక్కడ ఉన్న వ్యర్థాలను తొలగించాలని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, జయరాజ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# హెడ్ అండ్ సెండ్ గర్ల్స్ కార్యక్రమం

సంతకవిటి, మే 28, ప్రభాతవార్త



మండలంలో మంగళవారం హెడ్ అండ్ సెండ్ గర్ల్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హెచ్చి ప్రియాంక 15 సంవత్సరాలు నిండిన బాలికలకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రుతుస్రావం జరిగే సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి, అలాగే నెలసరి క్రమంగా రాకపోయినా వాటికి సంబంధించిన జాకెట్ల గురించి, ప్యాడ్స్‌ని ఏ విధంగా ఉపయోగించుకోవాలో చెప్పడం జరిగింది. ఎఎన్‌ఎం గోవిందమ్మ కొన్ని సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఎవరికైనా ఎటువంటి సమస్య ఉన్న మొహమాటం లేకుండా మా దగ్గరికి వచ్చి పరిష్కారాన్ని తీర్చుకోవల్సిందిగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం గోవిందమ్మ, ఎమ్మెల్యే హెచ్‌పి ప్రియాంక, మరో ఎఎన్‌ఎం అనురాధ, జిఎంఆర్ సూపర్‌వైజర్ గోవిందరావు, విద్యా వలంటీర్ అచ్యుతరావు, ఆశా వర్కర్ సుగుణ పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రానికి రూ.40 వేలు విరాళం అందజేత

కంచిలి, మే 28, ప్రభాతవార్త



సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమం ప్రాంగణంలో నిర్మితమవుతున్న దివ్యాంగుల పునరావాస కేంద్రం నిర్మాణంనకు ఇచ్ఛాపురం మండలం బొడ్డకాళి గ్రామానికి చెందిన చల్ల కృష్ణారెడ్డి మరియు కుమారులు కంచిలి ఎంపీడీఓ కార్యాలయంలో డిఎల్‌డిఓ గ్రూప్ 1గా విధులు నిర్వహిస్తున్న చల్ల శ్రీనివాస్‌రెడ్డి, యుఎస్‌ఎలో సాఫ్ట్‌వేర్‌గా విధులు నిర్వహిస్తున్న చల్ల రాజేష్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులు మంగళవారం రూ.40వేలు విరాళాన్ని అందజేశారు. నూతన భవన నిర్మాణానికి విరాళం అందజేసిన చల్ల కృష్ణారెడ్డి, కుమారుల దాతృత్వానికి ఫౌండేషన్ నిర్వాహకులు గుల్ల రమేష్, మోహన్‌లు ధన్యవాదాలు తెలిపారు.

# సమావేశానికి వచ్చినందుకు ధన్యవాదాలు

## పది నిమిషాల్లో ముగిసిన మండల సమావేశం



వీరఘట్టం, మే 28, ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం కేవలం పది నిమిషాల్లో ముగిసింది. ఎంపీపీ వెంకటరమణనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వచ్చిన జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు వారందరికీ ధన్యవాదాలు అంటూ ముగించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎం.వి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ 90 రోజుల్లోపు మండల సమావేశాన్ని నిర్వహించవల్సి ఉందని అయితే ఉన్నతాధికారుల అనుమతితో నేడు ఈ సమావేశాన్ని నిర్వహించవల్సి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈ సమావేశంలో శాఖాపరంగా ఎటువంటి చర్చలు జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జం పు కన్నతల్లి, వైస్ ఎంపీపీలు భార్గవ్, విజయకుమారితో పాటు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల్లో ఆటల పోటీలు



సంతబొమ్మాళి, మే 28, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిధిలోని సంతబొమ్మాళి, నౌపడ శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. సంతబొమ్మాళి గ్రంథాలయ అధికారి కె.రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు గణిత సూత్రాలు బోధించడంతో పాటు పరుగు పందెం పోటీలు నిర్వహించారు. అలాగే నౌపడ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిని బి.రూపావతి ఆధ్వర్యంలో రన్నింగ్ చైర్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఎక్కువ మంది విద్యార్థులు ఆనందంగా పాల్గొన్నారు.

# కౌంటింగ్ కంట్రోల్ రూం ఏర్పాటు

ఇచ్ఛాపురం, మే 28, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ జూన్ 4న జరగనున్న నేపథ్యంలో నియోజకవర్గ శాంతిభద్రల పరిరక్షణకు కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి సుదర్శన దొర చెప్పారు. జూన్2 నుంచి 6వరకు 24 గంటల పాటు కంట్రోల్ రూం పని చేస్తుందని చెప్పారు. 9114115363 నెంబరుకు సమాచారం అందించాలని చెప్పారు. సచివాలయం మహిళ పోలీసులు శాంతిభద్రతల సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత పోలీస్ అధికారుల దృష్టికి తీసుకు రావాలని చెప్పారు. జూన్ 6వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. ఎటువంటి ఊరేగింపులు గుంపులు గుంపులుగా తిరగడం, బాణాసంచా కాల్చడం నిషేదమని చెప్పారు. తప్పుడు సమాచారం, తప్పుడు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నియోజకవర్గ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌లుగా సోంపేట వ్యవసాయాధికారి ఆర్.అప్పారావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ కె.విష్ణుమూర్తిలను నియమించినట్లు చెప్పారు. ఈ మేరకు పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐలు ఇమ్మాన్యుయెల్ రాజు, మల్లేశ్వరరావు, ఎస్సైలు సత్యన్నారాయణ, లక్ష్మణ్, రాము, రాజేష్ పాల్గొన్నారు.

# పరిశుభ్రత పాటించాలి

ఇచ్ఛాపురం, మే 28, ప్రభాతవార్త



కిషోరి బాలికలు రుతుక్రమ సమయంలో పరిశుభ్రత పాటించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి చెప్పారు. ప్రపంచ రుతుక్రమ పరిశుభ్రత వారోత్సవాలు ఈ నెల 21 నుంచి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. ఈ మేరకు ప్రాజెక్టు పరిధిలో ర్యాలీ మరియు అవగాహన సదస్సు నిర్వహించారు.

# ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



రేగిడి, మే 28, ప్రభాతవార్త

మండలంలో ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రజలు వడదెబ్బకు గురి కావద్దని జాగ్రత్త పాటించాలని రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ అసిరి నాయుడు ప్రజలకు సూచించారు. ప్రతిరోజు మంచినీళ్ల, కొబ్బరినీళ్లు, మజ్జిగ ఎక్కువగా తీసుకోవాలని, అలాగే కాటన్ దుస్తులు ధరించాలని ఆయన మండల ప్రజలకు సూచించారు. వేసవిలో నలుపు దుస్తులు ధరించకూడదని సూచించారు. ఆరోగ్యపరమైన సమస్యతో వచ్చిన రోగులకు ఎండల తీవ్రతమై ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తెలుపుతూ అవగాహన కల్పిస్తున్నారు. అలాగే తమ సిబ్బందితో ప్రతి గ్రామంలో ఆరోగ్య భద్రత పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఈయనతో పాటు సిబ్బంది ఉన్నారు.

శ్రీకాకుళం వార్త



# పశువులకు చికిత్స కంటే నివారణే మేలు

## జిల్లా సంయుక్త సంచాలకులు వంగపాటి జయరాజు



కోటబొమ్మాళి, మే 28, ప్రభాతవార్త

పశువులు వ్యాధుల బారిన పడిన తర్వాత చికిత్స అందించే కంటే సకాలంలో సీజనల్‌గా వ్యాప్తి చెందే రోగాలకు ముందుగానే వాటికి సంబంధించిన నివారణ టీకాలు వేస్తే పశువులు వ్యాధి బారిన పడకుండా చేయడం మేలు అని జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ వంగపాటి జయరాజు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక పశువైద్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం సహాయ సంచాలకులు మందా లోకనాథం, పశువైద్యాధికారులు డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్, ఎం.ప్రజ్ఞ చైతన్యలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న జబ్బవాపు (ఆవులు, గేదెలు) మరియు చిటుక వ్యాధి నివారణ టీకాలు ఎంటిరోటాక్సెమియా (గొర్రెలు, మేకలు) పైన సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జబ్బవాపు వ్యాధి టీకాలలో శ్రీకాకుళం డివిజన్ సిబ్బంది 19980 డోసులకు గాను 19929 డోసులు, టెక్కలి డివిజన్ సిబ్బంది 53520 డోసులకు గాను 48976 డోసులు, జిఆల్ల మొత్తం సిబ్బంది 73500 డోసులకు గాను 68905 డోసులు పూర్తి చేయడం జరిగిందన్నారు. చిటుక వ్యాధి టీకాలలో శ్రీకాకుళం డివిజన్ సిబ్బంది 114000 డోసులకు గాను 115143 డోసులు, టెక్కలి డివిజన్ సిబ్బంది 252200 డోసులకు గాను 184046 డోసులు, జిల్లా మొత్తం సిబ్బంది 366200 డోసులకు గాను 299189 డోసులు పూర్తి చేయడం అయ్యిందని ఆయన పేర్కొన్నారు. 2024-25 సంవత్సరంనకు గాను ఆర్‌బికెల వారీగా, నెలవారీగా టార్గెట్స్ నిర్ణయించడమైనది వాటిని అందుకు కలిపి పూర్తి చేయాలని ఆయన పశువైద్యాధికారులను, సహాయకులను సిబ్బంది తెలిపారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

సంతబొమ్మాళి, మే 28, ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు టీడీపీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేద ప్రజల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుని కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న, కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, అల్లు రమేష్, ఆరంగి వసంతరావు, పొన్నాన కామేష్, తంగి సింగులు, లమ్మత చక్రవర్తి, చల్ల జగ్గారావు, పప్పు కృష్ణారావు, బొడ్డేపల్లి సత్యన్నారాయణ, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీతోనే బడుగుల జీవితాల్లో వెలుగులు

## ఆముదాలవలసలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ఆముదాలవలస, మే 28, ప్రభాతవార్త



ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు వచ్చాయని టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. దివంగత మహానేత ఎన్‌టిఆర్ 101వ జయంతిని ఆముదాలవలస టీడీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కూన రవికుమార్ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఘనత ఎన్‌టిఆర్‌దేనన్నారు. ప్రజా సంక్షేమానికి పాటుపడిన వ్యక్తి ఎన్‌టిఆర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు ఎన్‌టిఆర్ చేసిన సేవలను రవికుమార్ వివరించారు. ఎన్‌టిఆర్ అంటే తెలుగు ప్రజల దేవుడని, పేదల పాలిట పెన్నిదని అన్నారు. ఢిల్లీ నాయకత్వాన్ని ఎదిరించి తెలుగుజాతి గౌరవాన్ని ఇనుమడింపజేసిన మహానాయకుడు ఎన్‌టిఆర్ అని అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న విశ్వాసంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజల్లో రాజకీయ చైతన్యం తెచ్చిన మహానేత ఎన్టీఆర్ అని అన్నారు. కూడు, గూడు, గుడ్డ అన్న నినాదంతో పేద ప్రజల సంక్షేమానికి ఎన్టీఆర్ ఆద్యుడని ఆయన ప్రారంభించిన సంక్షేమ పథకాలు ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా ఆచరణలో ఉన్నాయని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగువారి గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచి ఉన్న ఎన్టీఆర్ జయంతి వేడుకలు ప్రతిఏటా మహానాడు పేరుతో ఘనంగా జరుపుకునే ఆనవాయితీ ఉన్నప్పటికీ ఎన్నికల నిబంధన దృష్ట్యా ఈ ఏడాది ఆ స్థాయిలో నిర్వహించలేక పోయిన తెలుగుజాతి యావత్తు 101వ జయంతి మనం జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా చంద్రబాబునాయుడు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, వైస్ చైర్‌పర్సన్ కె.వి.రాజ్యలక్ష్మి, సిమ్మ మాధవి, బోయిన సునీత, తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు, మాజీ ఎమ్మెల్సీ పి.విశ్వప్రసాద్, నూకరాజు, సనపల ఢిల్లేశ్వరరావు, ఎస్.మురళీధర్, అంబల్ల రాంబాబు, బోనెల అప్పారావు, గొండు రమణమూర్తి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మందస బ్రాంచ్ (కోడ్ : 03121), శ్రీకాకుళం జిల్లా, ఆం.ప్ర-532242

స్వాధీనత నోటీసు (రూల్-8(1)) (స్థిరాస్తుల కొరకు)

ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్ (కోడ్ : 03121), శ్రీకాకుళం జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆక్టు 2002 ప్రకారము & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత : 1) మెస్సర్స్ శ్రీ వివేకానంద టెంట్ హౌస్ & లైటింగ్, ప్రొప్రయిటర్ : శ్రీ సార జానకీ రావు, ఎమ్. గంగువాడ పంచాయితీ, బహడపల్లి గ్రామం మరియు పంచాయితీ, శ్రీకాకుళం జిల్లా-532243. 2) శ్రీ సార జానకీ రావు, తండ్రి. వెంకట రావు, ఇంటి నెం. 2-55, బహడపల్లి, ఎమ్. గంగువాడ పోస్ట్, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా-532243. (TL-36730749962, CC-37704675766) వారు తేది.31.12.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.3,65,691/- (అక్షరాల మూడు లక్షల అరవై ఐదు వేల ఆరు వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు తేది.01.01.2024 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ తేది.04.01.2024 న డిమాండ్ నోటీసును జారీ చేసినారు.

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 8తో చదివే సదరు చట్టంలో సెక్షన్ 13(4) ప్రకారము తేది.23.05.2024 న దిగువ పేర్కొన్న ఆస్తులను నిర్మాణాత్మకంగా స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు(ల)కు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ లావాదేవి అయినా తేది.31.12.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.3,65,691/- (అక్షరాల మూడు లక్షల అరవై ఐదు వేల ఆరు వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు తేది.01.01.2024 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్ (కోడ్ : 03121), శ్రీకాకుళం జిల్లా వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

భాగం-1 : బ్యాంకుకు హైపోథికేటెడ్ చేయబడిన అన్ని నిల్వలు మరియు రావలసిన బకాయిలు మరియు మిషనరీ.

షెడ్యూల్-సి భాగం-2
తనఖా ఉంచబడిన స్థిరాస్తి వివరములు

శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, బహడపల్లి గ్రామం మరియు పంచాయితీ, అసెస్‌మెంట్ నెం.310/2016-17, సర్వే నెం.139/8బి వద్ద గల 90 చ॥గ॥లు విస్తీర్ణంలోని నిర్మించబడిన ప్లింత్ ఏరియా 720 చ॥అ॥లుతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని నివాసయోగ్యమైన భవనం రిజిష్టర్ దస్తావేజు నెం.3162/2016, తేది.11.08.2016 ప్రకారం శ్రీ సార జానకీ రావు గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : రోడ్డు, పడమర : వి. కృష్ణా రావు మరియు తిరుపతి గార్ల ఆస్తి, ఉత్తరం : వి. కృష్ణా రావు మరియు తిరుపతి గార్ల ఆస్తి, దక్షిణం : కర్రి మోహన రావు గారి ఆస్తి.

తేది : 23.05.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : మందస స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్

29-5pg10.qxd OK:29-5pg10.qxd 1/1/02 6:08 AM Page 1





## టి 20 వరల్డ్ కప్‌కు కౌంట్‌డౌన్

### జూన్ 2 నుండి ప్రారంభం

### 20 జట్లు 55 మ్యాచ్‌లు

**ఢిల్లీ:** ప్రపంచంలోని అత్యంత ఖరీదైన టోర్నీలో ఒకటైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17 ముగిసింది. దాదాపు రెండు నెలల పాటు ఉర్రూతలూగించిన ఐపీఎల్ చరిత్రలో లేని రికార్డులను నమోదు చేసింది. ఇక మరోసారి ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులను అలరించేందుకు మరో మూడు రోజుల్లో జూన్ 2 నుండి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 ప్రపంచ కప్ టోర్నీ ప్రారంభమవుతోంది. వీటికి అమెరికా, వెస్టిండీస్ ఆతిథ్య దేశాలుగా ఉన్నాయి. ఈ ఈవెంట్‌లో 20 జట్లు, 55 మ్యాచ్‌లు జరగనున్నాయి. రోజుకు రెండు చొప్పున ఉదయం 5 గంటలు, 6 గంటలకు, రాత్రి 8 గంటలు, 10.30 గంటలు ఇలా భిన్న సమయాల్లో మ్యాచ్‌లు జంగనున్నాయి. టీమిండియా మ్యాచ్‌లు మాత్రం రాత్రి 8 గంటలకు స్టార్ట్ అవుతాయి. ఈ టోర్నీలో ఆడే 20 జట్లను 4 గ్రూపులుగా విభజించారు. ఈ గ్రూపులోని ప్రతీ జట్టు ఇంకో జట్టుతో ఆడాల్సిందే. అలా ఆడి టాప్ 2లో నిలిచిన 4 గ్రూపుల్లోని జట్లన్నీ కలిపి సూపర్ 8గా మారతాయి. మళ్లీ వాటిని 2 గ్రూపులుగా విడగొట్టి మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అక్కడ కూడా టాప్2 సాధించిన ఇరు జట్లలోని 4 టీంలు కిపి సెమీ ఫైనల్స్‌లో పాల్గొంటాయి. ఇక గ్రూప్ ఏలోభారత్, ఐర్లాండ్, కెనడా, పాకిస్థాన్, అమెరికా, గ్రూబ్ బీలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్,నమీబియా, ఒమన్, స్కాట్లాండ్, గ్రూప్ సీలోఆఫ్ఘనిస్థాన్, న్యూజిలాండ్, పవువా న్యూ గినియా, ఉగాండా, వెస్టిండీస్, గ్రూప్ డీలో బంగ్లాదేశ్, నేపాల్, నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, శ్రీలంక ఉన్నాయి. తొలిసారి ప్రపంచ కప్‌కు ఆతిథ్యం ఇస్తున్న అమెరికా గడ్డపై 16 మ్యాచ్‌లు నిర్వహిస్తారు.గ్రూప్‌ఏ మ్యాచ్‌లన్నింటినీ అమెరికాలో జరగనుండగా, నాకౌట్ మ్యాచ్‌లు మొత్తం వెస్టిండీస్‌లో జరగుతున్నాయి.

# ఐపిఎల్, డబ్ల్యూపిఎల్ టైటిల్ టార్గెట్ 113





## రెంటిలోనూ 2 వికెట్ల తేడాయే

## భారత్ కెప్టెన్సీలోని జట్లే విజేతలు

## ఫైనల్ మ్యాచ్‌ల్లో ఇంట్రస్టింగ్ సీన్స్

**ఢిల్లీ:** భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నేతృత్వంలోని ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రపంచంలోనే అత్యంత కాస్ట్లీ లీగ్స్‌లో ఒకటిగా గుర్తింపు తెచ్చుకుంది. అటువంటి ఈ ఐపీఎల్ లీగ్-2024తో 17 సీజన్లను దిగ్విజయంగా కొనసాగించింది. ఇదే సమయంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) మరో ప్రతిష్టాత్మక మైన మహిళా ఇండియన్ ప్రీమియర్ లీగ్స్ (డబ్ల్యూఐపీఎల్)ను కూడా స్టార్ట్ చేసింది. ఈ మహిళా ప్రీమియర్ లీగ్ టోర్నీని 2023 నుండే బిసిసిఐ ప్రారంభించింది. ఈ డబ్ల్యూఐపీఎల్ లీగ్-2024, సీజను 2 ఇటీవలే విజయవంతంగా ముగిశాయి. అయితే ఈ ఏడాది జరిగిన ఈ రెండు ఐపీఎల్, డబ్ల్యూఐపీఎల్ టోర్నీ ఫైనల్స్‌లో వివిధ ప్రధాన అంశాల్లో ఒకేటే నమోదు కావడంతో ఇదెలా సాధ్యమనేది క్రికెట్ అభిమానుల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఐపీఎల్-2024, డబ్ల్యూఐపీఎల్-2024 టోర్నీల్లో భారతీయులే కెప్టెన్సీగా వ్యవహరించిన జట్లే విజేతలుగా నిలవడం విశేషం. బిసిసిఐ ఐపీఎల్-2024 టోర్నీ మొత్తం అద్భుత ప్రదర్శనతో ఆద్యాంతం ఉర్రూతలూగించిన కోల్‌కతా నైట్ రైడర్స్ టైటిల్ సాధించిన విజేతగా నిలిచింది. అదే బిసిసిఐ మహిళా ఐపీఎల్-2024 టోర్నీలో ఈ సీజన్ చాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఉమెన్స్ జట్టు నిలిచింది. ఈ మహిళా ఐపీఎల్ టోర్నీ ఫైనల్స్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్ల మధ్య ఉత్కంఠ పోరు కొనసాగింది. ఢిల్లీ జట్టుకు ఆస్ట్రేలియా ప్లేయర్ మెగ్ లానింగ్ కెప్టెన్సీగా, బెంగుళూరు టీమ్‌కు భారత్ స్టార్ ప్లేయర్ స్మృతి మంధాన నాయకత్వం వహించింది. అలాగే ఐపీఎల్ ఫైనల్స్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ పాట్ కమిన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్‌ను భారత్ ప్లేయర్ శ్రేయస్ అయ్యర్ నడిపించాడు. ఇక డబ్ల్యూఐపీఎల్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్, ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు మొదట బ్యాటింగ్ చేశాయి. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ జట్టు 18.3 ఓవర్లలో ఆల్ ఔట్‌తో 113 పరుగులుతోను, హైదరాబాద్ జట్టు కూడా 113 పరుగులతో ఒకే విధంగా లక్ష్యాన్ని ప్రత్యర్థి జట్లు ముందుంచడం గమనార్హం. అలాగే డబ్ల్యూఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్ నిర్దేశించిన లక్ష్యాన్ని రాయల్స్ ఛాలెంజర్స్ బెంగుళూరు కేవలం 2 వికెట్లు కోల్పోయి 113 పరుగుల లక్ష్యాన్ని ఛేదించగా, సరిగ్గా ఇదే తరహాలో ఇప్పుడు ఐపీఎల్‌లోనూ కోల్‌కతా నైట్ రైడర్స్ కూడా 2 వికెట్లు కోల్పోయి ప్రత్యర్థి సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన 113 లక్ష్యాన్ని ఛేదించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఇక ఈ 2024 ఉమెన్స్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్స్‌లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ఆస్ట్రేలియా ప్లేయర్ సోఫీ ఫెలినెక్స్ దక్కించుకోగా, మెన్స్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్స్‌లోనూ ఆస్ట్రేలియా ఆటగాడు మిచే స్టార్క్ ఈ అవార్డును అందుకోవడం ఇవన్నీ అంశాలూ రెండు లీగ్‌ల్లోనూ ఒకే విధంగా ఉంటం యాధ్రాచ్ఛికంగా జరిగిందా లేక కావాలని చేశారనే చర్చ సాగుతోంది.

## టి 20 వరల్డ్ కప్ నుండి విండీస్ స్టార్ ప్లేయర్ ఔట్



**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్17వ సీజను ముగిసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ ముచ్చటగా మూడోసారి ఛాంపియన్‌గా నిలిచింది. దీంతో క్రికెట్ అభిమానుల అందరి దృష్టి మరో మూడు రోజుల్లో ప్రారంభం కాబోయే ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్‌పైనే ఉంది. జూన్ 2 నుండి ఈ మెగా క్రికెట్ టోర్నీ మొదలు కానున్నాయి. ఇందులో మొత్తం 20 జట్లు ప్రపంచ కప్ కోసం పోటీ పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వరల్డ్ కప్ టోర్నీ ఆతిధ్య వెస్టిండీస్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది. టీ 20 ప్రపంచ కప్ ప్రారంభానికి ముందే భారీ షాక్ తగలడం విండీస్ జట్టును డిఫెన్సులో పడేసింది. విండీస్‌కు చెందిన వెటరన్ ఆల్ రౌండర్ జాసన్ హోల్డర్ గాయం కారణంగా టోర్నీకి దూరమయ్యాడు. ఈ మేరకు ఒక పత్రికా ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. జాసన్ హోల్డర స్థానంలో ఒటెడ్ మకోయ్‌ను జట్టులోకి తీసుకుంది. కాగా ప్రపంచ కప్‌లో వెస్టిండీస్ గ్రూప్ సి లో ఉంది. దీంతో పాటు, న్యూజిలాండ్, ఆఫ్గనిస్థాన్, పపువా న్యూ గినియా, ఉగాండా జట్లు కూడా ఈ గ్రూప్‌లోనే ఉన్నాయి. జూన్ 2న పపువా న్యూ గినియాతో విండీస్ తన తొలి మ్యాచ్ ఆడనుంది.

ఆట



## దక్షిణాఫ్రికాను ఊడ్చేసిన వెస్టిండీస్

### జన్సన్ ఛార్లెస్ ఊచకోత

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరిగిన టీ 20 సిరీస్‌ను వెస్టిండీస్ క్వీన్ స్వీప్ చేసింది. వెస్టిండీస్‌లో జరిగిన ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్ ఆఖరి మ్యాచ్‌లో ఆతిధ్య జట్టు 8 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేయగా, వెస్టిండీస్ జట్టు 13.5 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఓపెనర్ జాన్సన్ ఛార్లెస్ 26 బంతు 69 పరుగులు, 9 ఫోర్లు, 5 సిక్స్‌లతో మెరుపు ఇన్నింగ్స్ ఆడి విండీస్‌ను విజయ తీరాల వైపు నడిపించాడు. కెప్టెన్ బ్రాండన్ కింగ్ 28 బంతుల్లో 44 పరుగులు, 2 ఫోర్లు, 4 సిక్సులు, కైల్ మేయర్స్ 23 బంతుల్లో 36 పరుగులతో నాటౌట్‌గా 4 సిక్సర్లు చేసి ఆకట్టుకున్నారు. దక్షిణాఫ్రికా ప్లేయర్లలో కోయెట్జీ, పీటర్‌కు తలో వికెట్ దక్కింది. దీనికి ముందు ఓబెద్ మెక్‌కాయ్ (4-0-39-63), షమార్ జోసఫ్ (4-0-26-2) ధాటికి దక్షిణాఫ్రికా బ్యాటింగ్ లైనప్ అల్లాడిపోయింది. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో కెప్టెన్ డస్సెన్ 51 పరుగులు, వియాన్ ముల్డర్ 36 పరుగులతో మాత్రమే రాణించారు. ఈ సిరీస్‌లో తొలి రెండు టీ 20 మ్యాచ్‌లను వెస్టిండీసే గెలిచింది. తొలి మ్యాచ్‌లో 28 పరుగుల తేడాతోను, రెండో టీ 20లో 16 పరుగులతో వెస్టిండీ జయకేతనం ఎగురవేసింది. చరిత్రలో విండీస్ టీ 20 సిరీస్‌లో దక్షిణాఫ్రికాను క్లీన్ స్వీప్ చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం.

## నేటి నుండి సింగపూర్ బ్యాడ్మింటన్ సూపర్ టోర్నీలో సింధు



**ఢిల్లీ:** బ్యాడ్మింటన్ సూపర్ టోర్నీ టైటిల్ కోసం రెండేళ్లుగా ఎదురు చూస్తున్న డబుల్ ఒలింపియన్ పివీ సింధు తనకు అచ్చొచ్చిన సింగపూర్ ఓపెన్‌లో మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. పారిస్ ఒలింపిక్స్‌కు ముందు సి:ఉకు ఈ టోర్నీ చాలా కీలకం. కొలి రౌండ్‌లో భాగంగా బుధవారం ఆమె డానిష్ షట్లర్ లినెతో పోటీ పడనుంది. మహిళల విభాగంలో సింధుతో పాటు, ఆకర్షి కశ్యప్, డబుల్స్‌లో అశ్విని-తనీషా బరిలో ఉన్నారు. పురుషుల సింగిల్స్ విభాగంలో లక్ష్యసేన్, ప్రణయ్, కీడాంబి శ్రీకాంత్ సత్తా చాటాలని భావిస్తున్నారు. పురుషుల డబుల్స్‌లో స్టార్ షట్లర్లు సాత్విక్-చిరాగ్ స్వల్ప విరామం తర్వాత మళ్లీ కోర్టులోకి అడుగుపెట్టనున్నారు. ఇటీవలే థాయ్‌లాండ్ ఓపెన్ గెలిచి తిరిగి ప్రపంచ నంబర్ వన్ స్థానం దక్కించుకున్న భారత ద్వయం ఇక్కడా మెరిసేందుకు సిద్ధమయ్యారు. విశ్వ క్రీడలకు సన్నద్ధమవుతున్న భారత్ షట్లర్లకు సింగపూర్ ఓపెన్ మంచి సన్నాహకంగా మారనుంది.

## పాన్, ఆధార్ అనుసంధానం..31 లాస్ట్‌డేట్

**న్యూఢిల్లీ, మే 28:** పాన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తీ ఆదాయపుపన్ను చట్టం-1961 ప్రకారం ఆధార్‌తో అనుసంధానం చేయాలి. ఇప్పటికే దీనికి సంబంధించిన గడువు ముగిసింది. చేయని వారి పాన్ ఇప్పటికే నిరుపయోగంగా మారి ఉంటుంది. అలాంటి వారు రూ.1000 అపరాధ రుసుముతో అనుసంధానం పూర్తి చేసుకోవచ్చు. దీన్ని 2024 మే 31లోపు పూర్తి చేయాలని తాజాగా ఆదాయ పన్ను విభాగం పన్ను చెల్లింపుదారులను అప్రమత్తం చేసింది. లేనిపక్షంలో 2024 మార్చి 31కి ముందు చేసిన లావాదేవీలపై అధిక రేటు వద్ద పన్ను కోత/పన్ను చెల్లింపులు ఉంటాయని స్పష్టంచేసింది. టిడిఎస్, టిసిఎస్ చెల్లింపులు ఎగవేసినట్లుగా కొంతమంది పన్ను చెల్లింపుదారులు నోటీసులు అందుకున్నారని గుర్తుచేసింది. దీనికి పాన్ నిరుపయోగంగా మారడమే కారణమని తెలిపింది. అధిక రేటు వద్ద పన్ను కోత, చెల్లింపు చేయకపోవడం వల్ల నోటీసులు అందాయని స్పష్టం చేసింది. అలాంటి వారందరికీ మే 31 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. ఆ లోపు పాన్ యాక్టివేట్ అయినవారిపై ఎలాంటి అదనపు భారం ఉండదని వెల్లడించింది. ఆధారంతో పాన్ అనుసంధానం చేసుకోవాలని సిబిడిటి ఎప్పటి నుంచో చెబుతోంది. దీంతో చాలా మంది ఇప్పటికే ఈ ప్రక్రియను పూర్తి చేశారు. కొందరికి తాము అనుసంధానం చేసిందీ లేనిదీ గుర్తు లేదు. ఒకవేళ ఆ సందేహం ఉంటే ఆదాయపు పన్ను శాఖ వెబ్‌సైట్‌లోకి వెళ్లి తనిఖీ చేసుకోవచ్చు. ఇన్‌కమ్ టాక్స్ వెబ్‌సైట్‌లో 'లింక్ ఆధార్ స్టేటస్'పై క్లిక్ చేసి తెలుసుకోవచ్చు. ఇది వరకు అనుసంధానం చేసి ఉంటే లింక్ అయినట్లు సందేశం కనిపిస్తుంది. లేకుంటే ఫైన్ చెల్లించి ఆధార్-పాన్ అనుసంధానం పూర్తిచేయాలి. ఆదాయపు పన్ను శాఖ వెబ్‌సైట్‌లోకి ఎంటర్ కావాలి. అందులో 'ఈ-పే టాక్స్'పై క్లిక్ చేయాలి. అక్కడ పాన్ నంబర్‌ను రెండు సార్లు ధ్రువీకరించుకోవాలి. దిగువన ఫోన్‌నంబర్ ఎంటర్‌చేయాలి.




తర్వాతి పేజీలో మీ ఫోన్‌కు వచ్చే ఒటిపిని ఎంటర్ చేయాలి. వెరిఫికేషన్ పూర్తయ్యాక మీకు వేర్వేరు పేమెంట్ ఆప్షన్స్ కనిపిస్తాయి. అందులో ఒకటి ఎంచుకోవాలి. తర్వాతి ప్రక్రియలో అసెస్‌మెంట్ ఇయర్‌ను ఎంచుకోవాలి. తర్వాత అదర్ రిసిప్ట్స్ ఎంచుకోవాలి. ఈ ప్రక్రియ పూర్తయ్యాక పేమెంట్ గేట్‌వేకు వెళుతుంది. అక్కడ చెల్లింపు పూర్తిచేయాలి. పేమెంట్ పూర్తయ్యాక సంబంధిత వివరాలను డౌన్‌లోడ్ చేసుకుని పెట్టుకోవాలి. ఈ ప్రక్రియ పూర్తి చేశాక 4-5 రోజుల సమయం పడుతుంది.

## రూ.1,323 కోట్లు కోరుతున్న కళానిధిమారన్

**ముంబై, మే 28:** స్పైస్‌జెట్ సంస్థ నుంచి రూ.1,323 కోట్లు పరిహారం కోరనున్నట్లు ఆ సంస్థ మాజీ ప్రమోటర్ కళానిధి మారన్ తెలిపారు. ఇటీవల మారన్ నుంచి రూ.450 కోట్లు పరిహారం కోరతామని స్పైస్‌జెట్ వెల్లడించిన నేపథ్యంలో మారన్, ఆయన కంపెనీ కెఎఎల్ ఎయిర్‌వేస్ ఈ మేరకు ప్రకటన వెల్లడించారు. స్పైస్‌జెట్‌కు గతంలో ప్రమోటర్‌గా వ్యవహరించిన కళానిధి మారన్ సంస్థలో తన 58.46 శాతం వాటాను ప్రస్తుత ప్రమోటర్ అజయ్‌సింగ్‌కు బదిలీ చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా తనకు రావాల్సిన వారంట్స్, షేర్లు జారీ చేయలేదని మారన్ ఆరోపించారు. ఈ వ్యవహారం కోర్టు కెళ్లింది. దీనిపై మధ్యవర్తిత్వ కోర్టు, ఢిల్లీ సింగిల్ బెంచ్ తీర్పులను అనుసరించిన స్పైస్‌జెట్, మారన్, ఆయనకు చెందిన కెఎఎల్ ఎయిర్‌వేస్‌కు రూ.580 కోట్లు అసలు, రూ.150 కోట్లు వడ్డీ చొప్పున రూ.730 కోట్లు చెల్లించింది. స్పైస్‌జెట్, కంపెనీ ప్రస్తుత ప్రమోటరు అజయ్‌సింగ్ మారన్‌కు రూ.580 కోట్లను వడ్డీతో పాటు చెల్లించాలని గతంలో జారీ చేసిన ఆదేశాలను సమర్థించిన ఏకసభ్య ధర్మాసనం ఉత్తర్వులను హైకోర్టు డివిజన్ బెంచ్ మే 17న ఢిల్లీ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం పక్కనపెట్టింది. దాంతో కళానిధి మారన్, ఆయన సంస్థ కెఎఎల్ ఎయిర్‌వేస్‌కు చెల్లించిన రూ.730 కోట్ల మొత్తం నుంచి రూ.450 కోట్లు రీఫండ్ ఇవ్వాలని కోరనున్నట్లు స్పైస్‌జెట్ తెలిపింది. దాంతో మారన్ ఢిల్లీ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేయనున్నట్లు తెలిపారు. ఎఫ్‌టిఐ కన్సల్టింగ్ ఎల్ఎల్‌పి నిర్ణయించిన రూ.1323కోట్ల నష్టాన్ని సైతం స్పైస్‌జెట్ నుంచి కోరనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు కూడా తమకుఅనుకూలంగా ఉన్నాయని తెలిపారు.



## హెల్త్ ఇన్సూరెన్స్‌లోకి ఎల్ఐసి..

**న్యూఢిల్లీ, మే 28:** జీవిత బీమాలో అగ్రగామి సంస్థగావెలుగొందుతున్న ఎల్ఐసి, ఆరోగ్య బీమా రంగంలోకి అడుగుపెట్టాలని చూస్తోంది. ఇందులో భాగంగా కొనుగోళ్లపై దృష్టిసారించింది. ఎల్ఐసి నాలుగవ త్రైమాసిక ఫలితాల వెల్లడి సందర్భంగా కంపెనీ ఛైర్మన్ సిద్ధార్థ్ మొహంతీ ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని పంచుకున్నారు. పార్లమెంటరీ కమిటీ ప్రతిపాదించిన కాంపోజిట్ లైసెన్స్‌ను అనుసరించి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. కొత్త ప్రభుత్వంలో కాంపోజిట్ లైసెన్స్ లభించే అవకాశం ఉందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ రంగం పట్ల ఆసక్తిగా ఉన్నట్లు చెప్పారు. అయితే సాధారణ బీమాలో తమకు పెద్దగా అనుభవం లేదని, అందుకే ఇన్ ఆర్గానిక్‌గా ఎదగాలని భావిస్తున్నామన్నారు. ఇందుకోసం ఈ రంగంలో ఉన్న కంపెనీలను కొనుగోలు చేయాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం జీవిత బీమా కంపెనీలకు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రయోజనాలను అందించడానికి వీల్లేదు. అయితే ఈ యేడాది ఫిబ్రవరిలో పార్లమెంటరీ కమిటీ కొన్ని కీలక ప్రతిపాదనలు చేసింది. ఇన్సూరెన్స్ ప్రొవైడర్లకు కాంపోజిట్ లైసెన్స్‌ను మంజూరు చేయాలని ప్రభుత్వానికి సూచించింది. దీనివల్ల ఆయా సంస్థలకు ఖర్చులు తగ్గడంతో పాటు ఆయా సంస్థలపై నియంత్రణపరమైన భారాలు తగ్గుతాయని సూచించింది. ఇందుకోసం బీమా చట్టానికి సవరణలు చేయాల్సి ఉంటుంది. అదే జరిగితే బీమా రంగంలోకి ఎల్ఐసి ఎంట్రీ సుగమం అవుతుంది. ఒకవేళ ఎల్ఐసి ఈ సెక్టార్‌లోకి ప్రవేశిస్తే బీమా కవరేజీ విస్తృతి పెరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.




## ఐనాక్స్ విండ్ లోయర్ సర్క్యూట్ ..

**ముంబై, మే 28:** ఐనాక్స్ విండ్ లిమిటెడ్ షేర్లు మంగళవారం భారీగా తగ్గాయి. లోయర్ సర్క్యూట్‌లో లాక్ అయ్యాయి. గత రెండు రోజులు పెరిగిన స్టాక్ మంగళవారం పడిపోయింది. కంపెనీలోని 6.03 కోట్ల షేర్లు లేదా 6శాతం వాటా రెండు ట్రేడ్‌లలో సగటు ధర రూ.150 చొప్పున చేతులు మారాయి. దీంతోనే స్టాక్ పై ప్రెషర్ కనిపించింది. ఐనాక్స్ విండ్ ప్రమోటర్ ఓపెన్ మార్కెట్ కార్యకలాపాల ద్వారా కంపెనీలో 5శాతం వరకు వాటాను అమ్మాలని భావిస్తున్నారు. బిఎస్ఇ డేటా ప్రకారం, ప్రమోటర్ మార్చి 2024 నాటికి హెవీ ఎలక్ట్రికల్ పరికరాల కంపెనీలో 38.43 శాతం వాటాను కలిగి ఉన్నారు. మార్చి 2024 నాటికి అన్ని వాటాదారుల వద్ద ఉన్న కంపెనీ మొత్తం షేర్ల సంఖ్య 32.59 కోట్లు. కానీ కంపెనీ మే 24, 2024న 3:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను జారీ చేసింది. దీంతో మొత్తం షేర్ల సంఖ్య 97.78 కోట్లకు చేరుకుంది. ఐనాక్స్ విండ్ షేర్లు 9.99శాతం పడిపోయి ఎస్ఎస్ఇలో ఒక్కొక్కటి రూ.147.75 దిగువ సర్క్యూట్‌కు చేరాయి. గత 12 నెలల్లో ఈ స్టాక్ 340శాతం పెరగ్గా, జనవరి నుంచి 18శాతం పెరిగింది. కంపెనీని ట్రాక్ చేస్తున్న నలుగురు విశ్లేషకులు స్టాక్‌కు కొనుగోలు రేటింగ్‌ను ఇచ్చారు.




# వాణిజ్యం

## అదానీ కంపెనీల్లో పెరిగిన ఎల్ఐసి పెట్టుబడులు..

**ముంబై, మే 28:** బీమా దిగ్గజం ఎల్ఐసి 2023-24 ఆర్థిక సంవత్సరంలో అదానీ గ్రూప్ కంపెనీలలో తన పెట్టుబడుల విలువలో 59శాతం పెరుగుదలను చూసింది. స్టాక్ ఎక్స్ఛేంజ్ డేటా ప్రకారం ఏడు అదానీ గ్రూప్ కంపెనీలలో ఎల్ఐసి పెట్టుబడి విలువ మార్చి 31, 2023 నాటికి రూ.38,471 కోట్లనుంచి మార్చి 31, 2024 నాటికి రూ.61,210 కోట్లకు పెరిగింది. గత సంవత్సరం హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత అదానీ స్టాక్‌లు భారీగా పడిపోయాయి. అయినప్పటికీ అదానీ గ్రూప్‌లో పెట్టుబడి పెట్టాలనే బీమా దిగ్గజం నిర్ణయంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొంటూ, ఎల్ఐసి వ్యూహాత్మకంగా గ్రూప్‌లోని రెండు ఫ్లాగ్‌షిప్ కంపెనీలైన అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లకు ఎక్స్‌పోజర్‌ను తగ్గించుకుంది. ఆ షేర్లు ఒకటి 83శాతం మరొకటి 68.4శాతం పెరిగాయి. పెట్టుబడులు తగ్గించినప్పటికీ, ఎల్ఐసి పెట్టుబడులు 2024లో 59శాతం పెరిగాయి. దేశీయ ఇన్వెస్టర్ ఒత్తిడిని ఎదుర్కొన్న సమయంలో విదేశీ ఇన్వెస్టర్లు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోకుండా సమయాన్ని వృథా చేయలేదు. ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, అబుదాబికి చెందిన ఐహెచ్‌సి, ఫ్రెంచ్ దిగ్గజం టోటల్ ఎనర్జీస్ యుఎస్ ఆధారిత జిక్యూజి ఇన్వెస్ట్‌మెంట్ వంటి భారీ సంస్థలు అదానీ స్టాక్‌లలోకి దాదాపు రూ.45వేల కోట్లు కుమ్మరించాయి. అదానీ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్‌లో ఎల్ఐసి పెట్టుబడి విలువ మార్చి31, 2023 నాటికి రూ.8,495.31 కోట్ల నుంచి యేడాది తర్వాత రూ.14,305.53 కోట్లకు చేరుకుంది. మార్చి 31, 2024 నాటికి అదానీ పోర్ట్స్, సెజ్‌లలో రూ.12,450.09కోట్లనుంచి రూ.22,776.89 కోట్లకు పెరిగింది. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌లో ఎల్ఐసి పెట్టుబడి ఒక సంవత్సరంలో రెట్టింపు కంటే ఎక్కువగా రూ.3.937.62 కోట్లకు పెరిగింది. బీమా సంస్థ అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్, అంబుజాసిమెంట్స్, ఎసిసిలలో పెట్టుబడులు పెట్టింది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 220పాయింట్లు క్షీణించి 75,170పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 44 పాయింట్లు నష్టపోయి 22,888 పాయింట్ల వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, విప్రో, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందుస్థాన్‌యూనిలీవర్, బజాజ్ ఫిన్ సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎల్అండ్‌టి, టైటాన్, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, టిసిఎస్, ఐసిఐసిఐ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, ఎస్‌బిఐఎన్, యాక్సిస్ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఐటిసి, మారుతి సుజుకి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, భారతీఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎన్ఎస్ఇ నిఫ్టీలో ఏసియన్ పెయింట్స్, ఎస్‌బిఐ లైఫ్, దివీస్ ల్యాబ్స్, గ్రాసియం, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, హీరో మోటోకార్ప్, డాక్టర్ రెడ్డీస్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్, ఎల్అండ్‌టి లాభాల్లో ముగిసాయి. ఎఫ్ఎంసిజి, హెల్త్ కేర్‌రంగాలు లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒకశాతం చొప్పున క్షీణించాయి. క్రితం ముగింపుతోపోలిస్తే మంగళవారం డాలరుతోమారకంలో రూపాయి విలువ స్వల్పంగా పెరిగింది. స్టేనరీ కంపెనీ జనవరి-మార్చి త్రైమాసికం పనితీరును ఉల్లాసంగా నివేదించిన తర్వాత మే 28న డిఒఎం ఎస్ ఇండస్ట్రీస్ షేర్లు 10శాతానికిపైగా పెరిగాయి. మే 28న ఒక్కో షేరుకు రూ.2,035 వద్ద ఆల్-టైమ్ గరిష్టానికి చేరుకున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.